

# భారత శక్తి®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 20 సంచిక:35 హైదరాబాద్, శుక్రవారం, 18 జూలై 2025 పేజీలు: 12 వెల: 1.00





## భారీ వర్షాలు.. అప్రమత్తమైన జలమండలి..

12లో

### ప్రభుత్వ భూమి అయినా

## పర్వాలేదు రిజిస్ట్రేషన్ చేసేస్తాం..

( సర్కార్‌కు సవాల్‌గా మారిన సబ్ రిజిస్ట్రార్ ల వ్యవహారం.)

- ఇంటి నంబర్లు కేటాయించి అమ్మకాలు, కొనుగోళ్ల వ్యవహారం..
- అక్రమార్కులు బరితెగిస్తున్నారు.. పూర్తిగా సహకరిస్తున్నారుఅధికారులు..
- నిషేధిత జాబితాలో ఉన్నా సరే డోంట్ కేర్ అంటూ రిజిస్ట్రేషన్లు..
- ఈ దందాలో చక్రం తిప్పుతున్న రియల్టర్లు, స్థానిక నాయకులు..
- ఇవన్నీ తెలియక ప్లాట్లు కొని మోసపోతున్నారు అమాయక జనాలు..
- వ్యవసాయ భూముల తరహాలో వ్యవస్థ తేవాలని డిమాండ్ చేస్తున్న ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ.. ?

12లో






12లో

## కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోంది: సీఎం



12లో




హైదరాబాద్:జూలై 17, భారత రాష్ట్ర సమితి నేతలు తన దారికి రావాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత (%ఖుజుఙ్షు%) అన్నారు. న్యాయ నిపుణులతో చర్చించిన తర్వాతే బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ నిర్ణయాన్ని సమర్థించినట్టు చెప్పారు. బీసీ రిజర్వేషన్లపై రెండు బిల్లులు పెట్టాలని మొదట డిమాండ్ చేసింది కూడా తానేనని గుర్తుచేశారు. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై భారత రాష్ట్ర సమితి నేతలు స్పందించలేదని, అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని కవిత అన్నారు.

బనకచర్ల ప్రాజెక్టుపై జాగృతి పోరాడుతుంది..

"కేంద్ర జలశక్తిశాఖ మంత్రి .. ఇద్దరు ముఖ్యమంత్రులతో నిర్వహించిన సమావేశంలో పండగ వాతావరణం కనిపించింది. మొదట బనకచర్ల అంశంపైనే చర్చ జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్.. గోదావరి జలాలను అప్పజెప్పి వచ్చారు. జరుగుతున్న నష్టం ఏమిటి? సీఎం అనుసరిస్తున్న వైఖరి ఏమిటి?. టెలీమెట్రీల ఏర్పాటు అంశంలో విషయం లేదు.. కానీ, సీఎం దాన్ని తమ విజయంగా చెబుతున్నారు. బనకచర్ల వల్ల ఏపీకి కూడా లాభం లేదు, కుట్ర పూరితంగా కాంట్రాక్టర్ల కోసం చేపడుతున్న ప్రాజెక్టు అది. కాంగ్రెస్, భాజపా దారుణంగా మోసం చేస్తున్నాయి. బనకచర్లను తక్షణమే ఆపాలి.. లేదంటే జాగృతి న్యాయ పోరాటం చేస్తుంది. బీసీ రిజర్వేషన్లు, బనకచర్లపై అఖిలపక్షాన్ని సీఎం దిల్లీకి తీసుకెళ్లాలి" అని కవిత డిమాండ్ చేశారు.

## రైల్వే కొత్త రూల్స్




భారతీయ రైల్వే ప్రయాణికులకు కీలక అలర్ట్ వచ్చింది మీకు తెలుసా. ఎందుకంటే ఇకపై ఎవరు పడితే వారు టిక్కెట్లు బుక్ చేసుకునేందుకు అవకాశం లేదు. తత్కాల్ టికెట్ల బుకింగ్ సమయంలో ఆధార్ ఆధారిత ఓటీపీ (%యూ%) వెరిఫికేషన్ తప్పనిసరి చేశారు. ఈ కొత్త రూల్ జూలై 15 నుంచి అమలులోకి వచ్చింది. ఈ మార్పు గురించి ఇప్పటికే అధికారులు ప్రకటించారు. ఈ కొత్త రూల్ ప్రకారం తత్కాల్ టికెట్ల దుర్వినియోగాన్ని కట్టడిచేయడానికి, సామాన్య ప్రయాణికులకు అవకాశం కల్పించడానికి ఉద్దేశించబడింది.

ఈ కొత్త రూల్ ఎందుకో తెలుసా..

తత్కాల్ టికెట్లను ఇది వరకు పలువురు ఏజెంట్లు భారీ సంఖ్యలో బుక్ చేస్తూ సామాన్య ప్రయాణికులకు అందుబాటులో లేకుండా చేశారు. అవే టిక్కెట్లను ప్రైవేటు మార్కెట్లో ఎక్కువ ధరకు అమ్ముకుని దోచుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న రైల్వే శాఖ నిబంధనలను కఠినతరం చేసింది. ఆధార్ ఆధారిత ఓటీపీ వెరిఫికేషన్ విధానాన్ని ప్రవేశపెట్టింది.

ఇకపై తత్కాల్ టికెట్ బుక్ చేయాలంటే, ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీని ధృవీకరించాల్సి ఉంటుంది. మొబైల్ ఓటీపీ ధృవీకరణ లేకుండా తత్కాల్ టికెట్లు బుక్ చేయడం సాధ్యం కాదు. ఈ రూల్ ఆన్‌లైన్‌లో %×=జుజ% వెబ్‌సైట్, మొబైల్ యాప్ లేదా రైల్వే %ూ=వా% కౌంటర్లలో టికెట్లు బుక్ చేసినప్పుడు వర్తిస్తుంది.

ఈ విధానం ఎలా పని చేస్తుంది?

తత్కాల్ టికెట్లను బుక్ చేయడానికి కొన్ని సులభమైన దశలను పాటించాలి.

టికెట్ బుకింగ్ సమయంలో మీ ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నంబర్‌ను నమోదు చేయాలి

ఆ తర్వాత రైల్వే రిజర్వేషన్ సిస్టమ్ నుంచి మీ మొబైల్‌కు వచ్చే ఓటీపీని ఎంటర్ చేయాలి

బుకింగ్ సమయంలో ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ మీ వద్ద ఉండాలి

ఈ ధృవీకరణ పూర్తి చేయకపోతే, మీ తత్కాల్ టికెట్ బుకింగ్ విఫలమవుతుంది



## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ

హైదరాబాద్:జూలై 17, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి) కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందించాలని అందులో పేర్కొన్నారు. తెలంగాణలోని అధిక సౌర విద్యుదుత్పత్తి సామర్థ్యం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలన్నారు. గ్రిడ్ స్టెబిలిటీ, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని చెప్పారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేయాలని తెలిపారు. ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం ప్రభుత్వ మద్దతు అవసరమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.



## ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలి: గవర్నర్

హుస్నాబాద్: జూలై 17,ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. ప్రపంచానికి సవాలుగా మారిన ప్లాస్టిక్ వాడకం తగ్గించి.. పర్యావరణహిత ఉత్పత్తులను ఉపయోగించుకోవాలని కోరారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడలో.. ఇందిరా మహిళాశక్తి విజయోత్సవ సంబురాల్లో భాగంగా గవర్నర్ చేతుల మీదుగా స్టీల్ బ్యాంకు ప్రారంభించారు. రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.. తన తండ్రి జ్ఞాపకార్థం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 2.5 కోట్లతో 276 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంకు అందజేశారు.

## నాపై డ్రగ్స్ కేసు నమోదైందా..? దమ్ముంటే ఆధారాలు బయటపెట్టు..

## సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్



12లో

భారత శక్తి

## ప్రతి ఒక్కరిపై 11 లక్షల అప్పు

ప్రపంచంలో ఎంత అప్పు ఉందో తెలుసా..? అది ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ పంచితే దాదాపు రూ.11 లక్షల ఉంటుంది. ఒక నివేదిక ప్రకారం, ప్రపంచం మొత్తం అప్పు 102 ట్రిలియన్ డాలర్లు అంటే రూ. 8,67,53,95,80,00,00,001. ప్రపంచ జనాభా 8.2 బిలియన్లు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన అమెరికా అత్యధిక రుణాన్ని కలిగి ఉంది. కాగా, చైనా, జపాన్, యూరోపియన్ దేశాలు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. ఈ జాబితాలో భారత్ 7వ స్థానంలో ఉంది. దీని మీద 3 ట్రిలియన్ డాలర్ల అప్పు ఉంది. ఇది మొత్తం ఉఆఖ కంటే తక్కువగా ఉండవచ్చు. కానీ భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌కి ఈ రుణం కూడా చాలా ఎక్కువగా ఉంటుంది. ప్రపంచం, దేశాల రుణాలకు సంబంధించి ఈ నివేదికలో ఎలాంటి గణాంకాలు ఉన్నాయో చూద్దాం.

భారతదేశం గత దశాబ్దకాలంలో అనేక ఆర్థిక సంస్కరణలు, సామాజిక పథకాలు, రాజకీయ మార్పులను చవిచూసింది. కేంద్రంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశ ఆర్థికవృద్ధి, ఉపాధి కల్పన, సామాజిక సంక్షేమం వంటి అంశాలపై ఎన్నో వాగ్దానాలు చేసింది. అయితే, ఇటీవలి ఆర్థిక నివేదికలు, సామాజిక వాస్తవాలు సామాన్య పౌరుడి జీవితంలో పెరిగిన అప్పుల భారాన్ని, ఆర్థిక సంక్షోభాన్ని స్పష్టంగా వెల్లడిస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఇటీవల విడుదల చేసిన ఫైనాన్షియల్ స్టెబిలిటీ రిపోర్ట్- 2025 ప్రకారం, దేశంలోని ప్రతి పౌరుడిపై సగటున రూ. 4.8 లక్షల అప్పు ఉంది. ఇది గత రెండేళ్లలో రూ. 90,000 మేర పెరిగింది. ఈ గణాంకాలు సామాన్యుడి జీవన పరిస్థితులు ఎంత దిగజారాయో చాటుతున్నాయి.ఆర్‌బిఐ నివేదిక ప్రకారం, 2023 మార్చిలో ఒక్కో పౌరుడిపై అప్పు రూ. 3.9 లక్షలుగా ఉండగా, 2025 మార్చి నాటికి ఇది రూ. 4.8 లక్షలకు చేరింది. ఈ రూ. 90,000 పెరుగుదల సామాన్యుడి ఆర్థిక ఒత్తిడిని సూచిస్తుంది. దేశ జిడిపిలో అప్పుల వాటా 41.9 శాతంగా ఉంది. ఇందులో గృహ రుణాలు 29 శాతం. క్రెడిట్ కార్డులు, వ్యక్తిగత రుణాలు, మొబైల్ ఇఎంఐలు 54.9 శాతం వాటాను కలిగి ఉన్నాయి. మరో ఆందోళనకర అంశం ఏమిటంటే, లోన్- టు-వాల్యూ (ఎల్‌టివి) రేషియో 70 శాతానికి పైగా ఉండటం. ఇది రుణాల రికవరీని కష్టతరం చేస్తుంది. అంతేకాక, 25 శాతం రిటైల్ రుణాలు సురక్షితం కానివిగా గుర్తించారు. ఇది ఆర్థిక వ్యవస్థలో అస్థిరతను సూచిస్తుంది.ఫోర్బ్ నివేదిక ప్రకారం, దేశంలో సగటు తలసరి ఆదాయం రూ. 2.16 లక్షలు మాత్రమే. అంటే, సామాన్యుడి అప్పు అతని ఆదాయం కంటే రెండింతలకు పైగా ఉంది. ఈ అసమతుల్యత సామాన్య పౌరుడు తన రోజువారీ జీవన అవసరాల కోసం అప్పులపై ఆధారపడుతున్నాడని స్పష్టం చేస్తుంది. ఆర్‌బిఐ గణాంకాలు చెప్పేది ఏమిటంటే 55% అప్పులు, ఆస్తుల సృష్టికి కాకుండా, కేవలం జీవన ఖర్చుల కోసమే తీసుకోబడుతున్నాయి. క్రెడిట్ కార్డుల వాడకం, వ్యక్తిగత రుణాలు, ఇఎంఐలు ఈ ధోరణికి ప్రధాన కారణాలుగా ఉన్నాయి. సామాన్యుడు అప్పుల ఊబిలో కూరుకుపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. మొదటిది, నిత్యావసర వస్తువుల ధరలు గత 11 ఏళ్లలో దాదాపు 300 శాతం పెరిగాయి. ఆహారం, ఇంధనం, గృహ ఖర్చులు, విద్య, వైద్యం వంటి అంశాలు సామాన్యుడికి భారంగా మారాయి.రెండవది, ద్రవ్యోల్బణం పెరిగినా, వేతనాలు దానికి అనుగుణంగా పెరగలేదు. చాలీచాలని జీతాలతో కుటుంబ ఖర్చులను భరించలేక, ప్రజలు అప్పులపై ఆధారపడుతున్నారు. మూడవది, నైపుణ్యానికి తగిన ఉపాధి అవకాశాలు తగ్గాయి. యువతలో నిరుద్యోగం రేటు గత కొన్నేళ్లలో గణనీయంగా పెరిగింది, ఇది ఆర్థిక అస్థిరతకు దారితీస్తోంది. ఈ పరిస్థితుల్లో, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొన్ని పథకాలు- ఉదాహరణకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పిఎంఎవై), ఆయుష్మాన్ భారత్- పేదలకు సహాయం చేసే లక్ష్యంతో రూపొందించబడ్డాయి. అయితే, ఈ పథకాలు అమలులో లోపాలు, అవగాహన లేమి లేదా అర్హత సమస్యల వల్ల సామాన్యుడికి పూర్తి ప్రయోజనం చేకూరడం లేదుపిఎంఎవై కింద గృహ రుణాలపై సబ్సిడీలు అందుతున్నప్పటికీ అర్హత నిబంధనలు, దరఖాస్తు ప్రక్రియలు సంక్లిష్టంగా ఉండటం వల్ల చాలా మంది ఈ ప్రయోజనాలను పొందలేకపోతున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ వంటి విమర్శకులు, మోడీ ప్రభుత్వం గత 11 ఏళ్లలో సామాన్యుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో విఫలమైందని ఆరోపిస్తున్నారు. అచ్చేదిన్ నినాదంతో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వం, వాస్తవానికి ప్రజలను అప్పుల ఊబిలోకి నెట్టిందని వాదిస్తున్నారు. ఒక వైపు సామాన్యులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటే, ప్రభుత్వానికి సన్నిహిత వ్యాపార వేత్తలు మాత్రం అపార సంపదను సృష్టించుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. ఉదాహరణకు, ఉదాహరణకు, ఐటి హార్డ్‌వేర్, బయో టెక్నాలజీ రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు, ప్రోత్సాహకాలు అందిస్తున్నప్పటికీ ఈ ప్రయోజనాలు ప్రధానంగా కార్పొరేట్ రంగానికే చేకూరుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆర్థిక సంక్షోభాన్ని తగ్గించడానికి, ప్రభుత్వం కొన్ని కీలక చర్యలు తీసుకోవాలి. మొదట ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాలి.నిత్యావసర వస్తువుల ధరలను స్థిరీకరించడం అత్యవసరం. రెండవది, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలి. మూడవది, రుణాల విషయంలో పారదర్శకత, సురక్షిత రుణవిధానాలను అమలు చేయాలి. అంతేకాక సామాన్యులకు విద్య, వైద్యం, గృహసౌకర్యాలు అందించే పథకాలు సులభతరం చేయాలి. తద్వారా వారు అప్పులపై ఆధారపడకుండా ఉండగలరు. మోడీ పాలనలో దేశం కొన్ని రంగాల్లో పురోగతి సాధించినప్పటికీ, సామాన్యుడి జీవనపరిస్థితులు మాత్రం ఆశాజనకంగా లేవు. పెరిగిన అప్పుల భారం, ద్రవ్యోల్బణం, ఉపాధి అవకాశాల కొరత వంటివి పేద, మధ్యతరగతి ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి

# బొత్స కుటుంబంలో చీలక...

విజయనగరం, జూలై 17,

బొత్స కుటుంబంలో చీలిక వచ్చిందా? ఆధిపత్య పోరు ప్రారంభం అయ్యిందా? వచ్చే ఎన్నికల్లో తలో దారిన వెళ్ళనున్నారా? విజయనగరం పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ఆ కుటుంబానికి చెందిన ఓ నేత రాజకీయ చిరకాల ప్రత్యర్థిని ప్రశంసించడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల గోవా గవర్నర్గా సీనియర్ నేత పూసపాటి అశోక్ గజపతిరాజు నియమితులైన సంగతి తెలిసిందే. ఆయన నియామకంతో టిడిపి కూటమి శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి. సీనియారిటీతోపాటు సిన్సియారిటీకి సరైన గౌరవం దక్కిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అశోక్ గజపతిరాజుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అయితే అనూహ్యంగా తన చిరకాల ప్రత్యర్థి అయిన బొత్స కుటుంబం నుంచి ఓ మాజీ ఎమ్మెల్యే అశోక్ గజపతి రాజుకు అభినందనలు తెలపడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుందివిజయనగరం జిల్లాలో) బొత్స కుటుంబానిది ఒక హవా. కాంగ్రెస్ హయాంలో పెనుమత్స సాంబశివరాజు ఒక వెలుగు వెలిగారు. ఆయన శిష్యరికంలో పనిచేశారు బొత్స. కానీ తనకున్న సామాజిక, కుటుంబ బలంతో ఒక రాష్ట్రస్థాయి నేతగా ఎదిగారు. ఉత్తరాంధ్రలో తనకంటూ ఒక మార్క్ చూపించారు. విజయనగరం జిల్లాలో అశోక్ గజపతిరాజుకు ధీటుగా రాజకీయాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు మొన్నటి వైసిపి ప్రభుత్వం లో ఒక వెలుగు వెలిగారు. తాను చీపురుపల్లి నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ మంత్రి పదవి చేపట్టేవారు. సోదరుడు అప్పల నరసయ్య గజపతినగరం నియోజకవర్గంలో నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. మరో సమీప బంధువు బడ్డు కొండ అప్పలనాయుడు నెల్లిమర్ల శాసనసభ్యుడిగా ఉండేవారు. స్వయానా మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు జిల్లా పరిషత్ చైర్మన్గా ఇప్పటికీ కొనసాగుతున్నారు. అయితే మొన్నటి ఎన్నికల్లో బొత్స తో పాటు ఆయన కుటుంబ సభ్యులంతా ఓడిపోయారు. ప్రస్తుతం బొత్స విశాఖ జిల్లా నుంచి స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉన్నారు. పైగా శాసనమండలిలో విపక్ష నేతగా కొనసాగుతున్నారు.విజయనగరం జిల్లాలో పూసపాటి అశోక్ గజపతి రాజుతో బొత్స కుటుంబానికి దశాబ్దాలుగా వైరం నడుస్తోంది. అయితే ప్రత్యక్ష రాజకీయాలకు



దూరమయ్యారు అశోక్ గజపతిరాజు. ఈ క్రమంలో అశోక్ ను గోవా గవర్నర్ గా నియమిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఇప్పుడు అశోక్ గజపతి రాజును నెల్లిమర్ల మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఆకాశానికి ఎత్తేశారు. రాజకీయాలకే వన్నెతెచ్చిన నాయకుడు అశోక్ గజపతి రాజు అని కొనియాడారు. అటువంటి నేత జిల్లా వాసి కావడం గర్వకారణంగా చెప్పుకొచ్చారు. అయితే బొత్స కుటుంబ వ్యక్తి ఇప్పుడు రాజకీయ ప్రత్యర్థిని ప్రశంసించడం జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. గత కొద్దిరోజులుగా బడ్డు కొండ అప్పలనాయుడుకు బొత్స కుటుంబంతో విభేదాలు ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే అప్పలనాయుడు అశోక్ గజపతి రాజును ప్రశంసించడం చర్చకు దారితీస్తోంది. రకరకాల రచ్చకు కారణం అవుతోంది.నెల్లిమర్ల ఇన్చార్జిగా బడ్డుకొండ అప్పలనాయుడు ను తప్పిస్తారని ప్రచారం నడుస్తోంది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఆయన టిడిపిలో చేరుతారని కూడా టాక్ నడిచింది. నెల్లిమర్ల నియోజకవర్గంలో బొత్స సోదరుడు వేలు పెట్టడం వెనుక పెద్ద స్కెచ్ ఉందన్నది అప్పలనాయుడు లో ఉన్న అనుమానం. అయితే అప్పలనాయుడు జిల్లా పరిషత్ చైర్మన్, బొత్స మేనల్లుడు అయిన మజ్జి శ్రీనివాసరావుకు స్వయాన బావ. అయితే ఇటీవల కుటుంబంలో తలెత్తిన విభేదాలతో బడ్డుకొండ తీవ్ర మనస్తాపంతో ఉన్నట్లు ప్రచారం జరిగింది. అందుకే బొత్స ప్రత్యర్థిని ఆకాశానికి ఎత్తినట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# కగార్.. సింధూర్... ఇప్పుడు కాలనేమి

తిరువనంతపురం, జూలై 17,

ఆపరేషన్ సిందూర్.. ఇటీవల పాకిస్తాన్ ఉగ్రవాదులను మట్టుపెట్టేందుకు భారత్ చేపట్టిన ఆపరేషన్ ఇది. ఇక ఆపరేషన్ కగార్.. ప్రస్తుతం ఇది దేశంలో కొనసాగుతోంది. 2026 నాటికి మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యంగా కేంద్రం ఈ ఆపరేషన్ కొనసాగిస్తోంది. ఆపరేషన్ కాలనేమి కూడా దేశంలోని ఒక రాష్ట్రంలో జరుగుతోంది.దేవభూమిగా గుర్తింపు పొందిన రాష్ట్రం ఉత్తరాఖండ్. ప్రస్తుతం ఈ రాష్ట్రంలో చార్‌ధామ్, కావడి యాత్రలు జరుగుతున్నాయి. అనేక పుణ్యక్షేత్రాలకు కొలువై ఉన్న ఉత్తరాఖండ్‌లో కొన్నేళ్లుగా నకిలీ బాబాల బెడద పెరిగింది. ఈ నకిలీ సాధువులు భక్తులను మోసం చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారు. కొందరిని బెదిరిస్తున్నారు. కొందరిని దూషిస్తున్నారు. ఈ సాధువుల్లో కొందరు బంగ్లాదేశ్‌కు చెందినవారు ఉన్నారు. వీరు రహస్యంగా ఉగ్రకార్యకలాపాలకు మద్దతు ఇచ్చే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో దేశ భద్రత మరియు ఆధ్యాత్మిక సామరస్యాన్ని కాపాడటానికి పుష్కర్‌సింగ్ ధామి ప్రభుత్వం ఈ ఆపరేషన్ కాలనేమి చేపట్టిందికాలనేమి అనేది రామాయణంలోని ఒక రాక్షసుడి పేరు, రావణుడి ఆదేశంతో సాధువు వేషంలో హనుమంతుడిని మోసం చేయడానికి ప్రయత్నించిన వ్యక్తి. హనుమంతుడు అతని మోసాన్ని గుర్తించి సంహరించాడు. ఈ పురాణ కథ నుంచి ప్రేరణ పొంది, ఉత్తరాఖండ్ ప్రభుత్వం 'ఆపరేషన్ కాలనేమి' అనే పేరును ఎంచుకుంది. ఇది సాధువుల వేషంలో మోసాలు చేసే వ్యక్తులను గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఉద్దేశించబడిందిఉత్తరాఖండ్‌లో, ముఖ్యంగా చార్‌ధామ్ యాత్ర, కావడి యాత్ర సమయంలో, నకిలీ సాధువులు భక్తులను మోసం చేస్తున్నారు. వీరు డబ్బు కోసం భక్తులను బెదిరిస్తూ, తప్పుదారి పట్టిస్తూ, శాపనార్థాలు పెడుతున్నారు. ఈ మోసాలు భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీస్తూ, సనాతన ధర్మం పవిత్రతను కలుషితం చేస్తున్నాయి. ఈ సమస్యను గుర్తించిన ఉత్తరాఖండ్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఆధ్వర్యంలో, ఈ మోసగాళ్లను అరికట్టేందుకు ఆపరేషన్ కాలనేమిని ప్రారంభించిందిఆపరేషన్ కాలనేమి ద్వారా ఒక్క రోజులోనే 127 మంది నకిలీ సాధువులను అరెస్టు చేశారు. వీరిలో ఒక బంగ్లాదేశీయుడు కూడా ఉన్నాడు. ఈ వ్యక్తుల వద్ద నకిలీ ఆధార్ కార్డులు స్వాధీనం చేయబడ్డాయి, ఇది దేశ భద్రతకు సంబంధించిన ఆందోళనలను లేవనెత్తింది. ఈ చర్యలు డెహ్రాడూన్, హరిద్వార్, ఉధమ్ సింగ్ నగర్ జిల్లాలలో నిర్వహించబడ్డాయి. ఈ ఆపరేషన్ గతేడాది నుంచి ఉత్తరప్రదేశ్‌లో కూడా కొనసాగుతోంది.ఈ ఆపరేషన్ కేవలం మతపరమైన మోసాలను అరికట్టడానికి మాత్రమే కాకుండా, దేశ భద్రతను రక్షించడానికి కూడా ఉద్దేశించబడింది. నకిలీ గుర్తింపు కార్డుల ఉనికి, బంగ్లాదేశీ నాగరికుడి అరెస్టు అక్రమ ఇమ్మిగ్రేషన్, ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించిన ఆందోళనలను లేవనెత్తాయి. గతంలో గుజరాత్‌లో 550 మంది బంగ్లాదేశీ అక్రమ ఇమ్మిగ్రెంట్ల అరెస్టు ఈ సమస్య తీవ్రతను సూచిస్తుంది. ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఈ ఆపరేషన్‌ను ఏ మతానికి పరిమితం చేయకుండా, మోసాలు చేసే ఎవరిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# అమరావతికి మైక్రోసాఫ్ట్...

విజయవాడ, జూలై 17,

ఏపీకి గుడ్ న్యూస్. మరో దిగ్గజ పరిశ్రమ ఏపీకి రానుంది. ప్రపంచ ప్రఖ్యాత సంస్థ మైక్రోసాఫ్ట్ అమరావతి క్వాంటం వ్యాలీకి వస్తోంది. ఈ మేరకు ఆ సంస్థ పసరత్తు ప్రారంభించింది. క్వాంటం కంప్యూటర్ తీసుకురానుంది. ఇందుకు సంబంధించి అధికారులతో చర్చలు కూడా జరిగాయి. త్వరలో ఏపీ ప్రభుత్వం, మైక్రోసాఫ్ట్ మధ్య ఎంవోయూ కుదరనుంది. ఇప్పటికే ఐబీఎం 156 క్యూబిట్ల సామర్థ్యంతో క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఇప్పుడు ఐబీఎం బాటలోనే మైక్రోసాఫ్ట్ నడవనుంది. ఐబీఎం సంస్థ క్వాంటం కంప్యూటర్ కు భిన్నంగా మైక్రోసాఫ్ట్ మరో క్వాంటం కంప్యూటర్ ఉండనుంది.సాంకేతికంగా అత్యున్నతంగా క్వాంటం కంప్యూటర్లుసేవలందించునున్నాయి. వీటిలో సూపర్ కండక్టింగ్, ట్రాప్డ అయాన్, పోటానిక్, టోపో లాజికల్, న్యూట్రల్ ఆటమ్ లు ఉన్నాయి. అమరావతిలో క్వాంటం వ్యాలీలో మైక్రోసాఫ్ట్ కొత్త భవనం కట్టనుంది. ఇది నాలుగు వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుంది. అయితే ఈ భవనం మైక్రోసాఫ్ట్ కడుతుందా? ప్రభుత్వం కట్టి ఇస్తుందా అన్నది తెలియడం లేదు. ఎంవోయూ సమయంలో దీనిపై స్పష్టత రానుంది.వాస్తవానికి అమెరికాలోని మైక్రోసాఫ్ట్ ప్రధాన కార్యాలయంలో 50 క్యూ బిట్స్ సామర్థ్యంతో క్వాంటం కంప్యూటర్ ను ఏర్పాటు చేసింది. అయితే క్వాంటం టెక్నాలజీ పై ఏపీ ప్రభుత్వం మొగ్గు చూపుతున్న నేపథ్యంలో అమరావతిలో పరిశోధనా కేంద్రం కోసం ఎంచుకుంది. ఇప్పటికే మైక్రోసాఫ్ట్ హైదరాబాదులో ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేసుకున్న సంగతి తెలిసిందే. అమరావతి క్వాంటం వ్యాలీలో 90 లక్షల చదరపు అడుగుల సదుపాయాలను కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందులో 40 చదరపు అడుగులు ఐబీఎం కోసం, ఐటీ హార్డ్వేర్ తయారీ కంపెనీల కోసం ఒక భవనాన్ని నిర్మించాలని నిర్ణయించింది. అయితే ఇప్పుడు మైక్రోసాఫ్ట్ వస్తుండడంతో ప్రపంచ దిగ్గజ సంస్థల చూపు అమరావతి పై పడే అవకాశం ఉంది.ప్రపంచ ప్రఖ్యాత గూగుల్ అమెజాన్, అయాన్ క్యు వంటి సంస్థలు క్వాంటం కంప్యూటింగ్ రంగంలో అనేక సాంకేతికలపై పరిశోధనలు చేస్తున్నాయి. అమరావతిలో క్వాంటం వ్యాలీకి సంబంధించి అనుకూల వాతావరణం ఏర్పాటు చేయాలన్నది చంద్రబాబు టార్గెట్. తద్వారా ప్రపంచంలో క్వాంటం ద్వారా రాణించాలనుకుంటున్న దిగ్గజ సంస్థలను తన వైపు తిప్పుకోవాలన్నదే చంద్రబాబు లక్ష్యం. మైక్రోసాఫ్ట్ లాంటి దిగ్గజ సంస్థ అమరావతికి వస్తే మాత్రం.. ఒక విధంగా చెప్పాలంటే అనుకూల వాతావరణం ఏర్పాటు అవుతుంది. స్వల్ప కాలంలోనే అమరావతి క్వాంటం వ్యాలీ అంతర్జాతీయ స్థాయికి ఎక్కడం ఖాయం.

# సింగరాయకొండలో కనిపించని పెద్ద భవనాలు

ఒంగోలు, జూలై 17,

భారీగా సంపాదించినా..కోట్ల ఆస్తులున్నా..ఎంత గొప్పోళ్లైనా..ఎవ్వరైనా భగవంతుడి ముందు తగ్గాల్సిందే. భక్తులకు ఈ విషయం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు..కానీ ఏకంగా ఓ ఊరు ఊరంతా తగ్గుతూనే వస్తున్నారు. తరతరాలుగా ఇదే సంప్రదాయం పాటిస్తున్నారు. దేవుడిపై ఉన్న భయమో-భక్తో కానీ పూర్వకాలం నుంచి పెద్దలు అనుసరిస్తున్న కట్టుబాటుని దాటే సహసం ఎవరూ చేయడం లేదు. ఊరి పేరు పాత సింగరాయకొండ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉమ్మడి ప్రకాశం జిల్లా సింగరాయకొండ రైల్వే స్టేషన్ కి 3 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ఊర్లో నివాసం ఉండేవారంతా బాగా స్థిరపడినవారే..అంటే ఆర్థికంగా ఓ అడుగుపైన ఉన్నవారే. కానీ ఈ ఉర్లో ఎక్కడా బహుళ అంతస్తుల భవనాలు కనిపించవు. అంతెందుకు..కనీసం ఇంటికి సెకెండ్ ఫ్లోర్ వేయరు. ఎన్ని కోట్లు మూలుగుతున్నా, ఎంత సంపాదించినా తరతరాలుగా ఇదే కట్టుబాటును అనుసరిస్తున్నారు. పాత సింగరాయకొండలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఉంది. ఈ స్వామివారంటే స్థానికులకు ఎంతో భక్తి. ఎంత అంటే..ఈ ఊర్లో ఉండే ఒక్క నివాసం కూడా స్వామివారి ఆలయాన్ని మించిన ఎత్తులో ఉండకూడదు. తరతరాలుగా ఇదే నియమం పాటిస్తున్నారు. ఒకప్పుడు పూరిపాకలు ఉండేవి, ఆ తర్వాత అవి పెంకుటిల్లుగా మారాయి..ఆ తర్వాత డాబాలొచ్చాయి..అంతే..అక్కడితోనే ఆగిపోయారు. మరో ఫ్లోర్ అదనంగా వేసే సాహసం మాత్రం చేయలేదు. స్వామివారి ఆలయం కన్నా ఏ ఇల్లు కూడా ఎత్తుగా కనిపించకూడదు అనే నియమానికి కట్టుబడి ఉండిపోయారు. ఒకప్పుడు అక్కడో గ్రామం ఉందని దూరంనుంచి వచ్చేవారికి తెలిపే సిగ్నల్ ఆలయం. ఆలయం ధ్వజస్తంభం, గోపురం చూసి ఇక్కడో గుడి ఉందంటే నివాసాలున్నాయని అర్థం చేసుకునేవారు బాటసారులు. పైగా ఎక్కడైనా ఆలయం ఉందంటే..ఆ చుట్టుపక్కల నివాసయోగ్యమైన స్థలంగా భావించేవారు. పండుగలు, వేడుకలు, ఒక్కోసారి పంచాయితీలు కూడా ఆలయం వేదికగానే నడిచేవి. ఇప్పటికీ పాతసింగరాయకొండలో ఇదే పద్ధతి నడుస్తోంది. ఇల్లు ఉన్నవాళ్లు మరో ఇల్లు కట్టుకుంటారు కానీ మరో ఫ్లోర్ మాత్రం వేయరు.తాతముత్తాతల నుంచి ఇదే సంప్రదాయం అనుసరిస్తున్నారు. అందుకే వాళ్లని ఫాలో అయిపోతున్నాం అంటారు స్థానికులు ఇక్కడ మొత్తం 1500 పైగా నివాసాలున్నాయి. రోడ్ దాటిన తర్వాత మరికొన్ని నివాసాలున్నాయి. వాస్తవానికి ఇది సింగరాయకొండ...కానీ ఊరి పరిధి పెరిగిన తర్వాత కొత్త సింగరాయకొండ అనడం మొదలుపెట్టారు. దీంతో ఈ ప్రదేశం పాతసింగరాయకొండగా స్థిరపడింది. ఇళ్ల సంఖ్య పెరుగుతోంది కానీ పైన మరో ఫ్లోర్ మాత్రం వేయరు అని పంచాయతీ ఆఫీసులో పనిచేసే సోము చెప్పారు. డబ్బుల్లేకకాదు.. కానీ స్వామిని మించి ఉండకూడదు అనే నియమం.ఎవరైనా ఆలయ నిర్మాణాన్ని దాటి కడితే ఆ భవనం కూలిపోతుందని అక్కడే పుట్టి అక్కడే పెరిగిన ఓ పెద్దావిడ చెప్పారు . వాస్తవానికి మూడు అంతస్తులు నిర్మించినా కొండంత ఎత్తురాదు కానీ పూర్వకాలం నుంచి ఉండిపోయిన నమ్మకం అది. భక్తో, భయమో కానీ ఈ ఊర్లో ఈ సెంటిమెంట్ బలపడిపోయిందంటారు అక్కడున్న పురోహితులు. దక్షిణ సింహాచలంగా పిలిచే ఆ ఆలయాన్ని పల్లవులు కట్టించారు...విజయనగరం చక్రర్తులు అభివృద్ధి చేశారని అక్కడున్న శాసనాల్లో ఉంది. భక్తులకు ఈ విషయం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు..కానీ ఏకంగా ఓ ఊరు ఊరంతా తగ్గుతూనే వస్తున్నారు. తరతరాలుగా ఇదే సంప్రదాయం పాటిస్తున్నారు. దేవుడిపై ఉన్న భయమో-భక్తో కానీ పూర్వకాలం నుంచి పెద్దలు అనుసరిస్తున్న కట్టుబాటుని దాటే సహసం ఎవరూ చేయడం లేదు. ఊరి పేరు పాత సింగరాయకొండ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉమ్మడి ప్రకాశం జిల్లా సింగరాయకొండ రైల్వే స్టేషన్ కి 3 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ఊర్లో నివాసం ఉండేవారంతా బాగా స్థిరపడినవారే..అంటే ఆర్థికంగా ఓ అడుగుపైన ఉన్నవారే. కానీ ఈ ఉర్లో ఎక్కడా బహుళ అంతస్తుల భవనాలు కనిపించవు. అంతెందుకు..కనీసం ఇంటికి సెకెండ్ ఫ్లోర్ వేయరు. ఎన్ని కోట్లు మూలుగుతున్నా, ఎంత సంపాదించినా తరతరాలుగా ఇదే కట్టుబాటును అనుసరిస్తున్నారు. ఒకప్పుడు అక్కడో గ్రామం ఉందని దూరంనుంచి వచ్చేవారికి తెలిపే సిగ్నల్ ఆలయం. ఆలయం ధ్వజస్తంభం, గోపురం చూసి ఇక్కడో గుడి ఉందంటే నివాసాలున్నాయని అర్థం చేసుకునేవారు బాటసారులు. పైగా ఎక్కడైనా ఆలయం ఉందంటే..ఆ చుట్టుపక్కల నివాసయోగ్యమైన స్థలంగా భావించేవారు. పండుగలు, వేడుకలు, ఒక్కోసారి పంచాయితీలు కూడా ఆలయం వేదికగానే నడిచేవి. ఇప్పటికీ పాతసింగరాయకొండలో ఇదే పద్ధతి నడుస్తోంది. ఇల్లు ఉన్నవాళ్లు మరో ఇల్లు కట్టుకుంటారు కానీ మరో ఫ్లోర్ మాత్రం వేయరు.తాతముత్తాతల నుంచి ఇదే సంప్రదాయం అనుసరిస్తున్నారు. అందుకే వాళ్లని ఫాలో అయిపోతున్నాం అంటారు స్థానికులు పల్లవుల కాలం నుంచి ప్రాముఖ్యత కలిగిన ఈ ఆలయాన్ని విజయనగర రాజులు కూడా సందర్శించారు..దానాలు చేశారని ఇక్కడ శాసనాల్లో ఉంది. ఇక్కడ మొత్తం 1500 పైగా నివాసాలున్నాయి. రోడ్ దాటిన తర్వాత మరికొన్ని నివాసాలున్నాయి. వాస్తవానికి ఇది సింగరాయకొండ...కానీ ఊరి పరిధి పెరిగిన తర్వాత కొత్త సింగరాయకొండ అనడం మొదలుపెట్టారు. దీంతో ఈ ప్రదేశం పాతసింగరాయకొండగా స్థిరపడింది. సంఖ్య పెరుగుతోంది కానీ పైన మరో ఫ్లోర్ మాత్రం వేయరు అని పంచాయతీ ఆఫీసులో పనిచేసే సోము చెప్పారు. మొత్తానికి భక్తో-భయమో పాత సింగరాయకొండవాసులు అనుసరిస్తున్న ఈ నియమం ఇప్పటికి అయితే కొనసాగుతోంది..మరి భవిష్యత్ తరాలు కూడా అనుసరిస్తారా?...

# జాతి వివక్షత పై పోరాడిన నల్ల సూరీడు నెల్సన్ మండేలా

### -భారతరత్న పొందిన విదేశీయుడు
### -జులై 18 “మండేలా డే” నేడు నేల్సన్ మండేలా జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

నెల్సన్ మండేలా..! ఓ స్వాప్నికుడు...శాంతి కాముకుడు...విశ్వ శాంతికి సంకేతం... పీడనకు, దోపిడీకి, భయానికి తావులేని సమాజం కావాలనేది ఆయన కల. దక్షిణాఫ్రికా విమోచనోద్యమానికి జీవం. మనిషిని పశువుగానో, పనిముట్టుగానో చూడటంపై నిప్పులు చెరిగిన పోరాట యోధుడు. జాతి వివక్ష, దోపిడీ, బానిసత్వంపై తిరుగుబాటు బావుటా ఎగరేసిన ధిక్కార పతాకం. దక్షిణాఫ్రికాలో



దశాబ్దాలుగా కొనసాగిన వర్ణ వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించి 27 ఏండ్లు జైల్లో నిర్భంధిచబడిన వాడు. జాత్యహంకార శ్వేత జాతి ప్రభుత్వం పాటిస్తున్న వివక్షను నిరసిస్తూ ఉద్యమించి నల్ల జాతీయులకు విముక్తి కల్పించిన వీరుడు “ నెల్సన్ మండేలా “. అందుకే ప్రపంచంలో ప్రజలను విముక్తి చేయటం కోసం పోరాడిన అతికొద్ది మందిలో ఒకరిగా కీర్తి పొందారు. భౌతికంగా ప్రపంచానికి దూరమైనప్పటికీ, మానవాళి ఉన్నంత కాలం, వివక్ష, అణిచివేత ఉన్నంతకాలం నెల్సన్ మండేలా బతికే ఉంటాడు. సమాజ పరిణామ క్రమంలో బానిసత్వంపై తిరుగుబాటు చేసిన మొదటి తరానికి చెందిన స్పార్టకస్, ఏసుక్రీస్తు పేర్లు ఎలాగైతే అజరామరంగా చలామణిలో ఉంటున్నాయో, విముక్తి ఉద్యమాలు జరిగే చోట, దోపిడి, అణిచివేతలు జరిగే చోట వీరి పేరు ఎలా ప్రతిధ్వనిస్తున్నాయో...అలాగే 21వ శతాబ్దపు విముక్తి ఉద్యమ వీరుడిగా నెల్సన్ మండేలా పేరు కూడా ప్రతి ధ్వనిస్తూనే ఉంటుంది. అణిచివేతలో మగ్గిపోయి మసిబారిన బొమ్మల్లా ఉన్నవారి కోసం జీవితకాలం ఉద్యమాన్ని కొనసాగించటమే కాదు, తరతరాలుగా తలలు వంచుకొని బ్రతికిన వారిని బ్యాలెట్ ( ఓటుహక్కు ) వరకూ తీసుకెళ్లి వారిని జీవమున్న “ మనుషులుగా “ నిటారుగా నిలబెట్టేందుకు నేలను చీల్చుకుంటూ ఎగిసిపడిన స్వేచ్ఛా పతాక నెల్సన్ మండేలా. అనేక దశాబ్దాల పాటు కొనసాగిన ఉద్యమం ఫలితంగా 1994 ఏప్రిల్ 26వ తేదీన ఉదయాన్నే పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో నిలబడిన ఒక ఆఫ్రికన్ యువకుడు తనను పలకరించిన ఓ ఇంగ్లీష్ పత్రిక విలేకరితో ” ఇప్పుడు నేను మనిషి “ అన్న మాట వెనుక వందల వేల మంది ఆత్మార్పణ ఉంది. త్యాగం ఉంది. వారి రక్తం ఉంది. పోరాట యోధుల చిత్రహింసలున్నాయి. అందుకే దక్షిణాఫ్రికాకు నెల్సన్ మండేలా మొదటి నల్లజాతి అధ్యక్షుడిగా అధికారం చేపట్టినప్పుడు “ నేల మీద నడిచే దేవ దూత “ అంటూ కొనియాడారు. దక్షిణాఫ్రికా శాంతియుత పరిణామానికి ఎంతగానో పొగడ్తలు, ప్రసంసలు లభించాయి. దక్షిణాఫ్రికా జాతిపితగా, ప్రజాస్వామ్య వ్యవస్థాపకుడిగా ప్రజల ఆదరణ పొందాడు. ఆఫ్రికా జాతి విముక్తి నేతగా పేరొందాడు. నెల్సన్ మండేలా జ్ఞాపకార్థం వివిధ నగరాల్లో మండేలా విగ్రహాలు ప్రతిష్టితమయ్యాయి. 1993లో నోబెల్ శాంతి బహుమతి అందుకున్నాడు. జాతి వివక్ష నిర్మూలన కోసం మండేలా జరిపిన పోరాటానికి గుర్తుగా ఆయన పుట్టినరోజు జూలై 18 “ మండేలా డే “ గా ఐరాస జనరల్ అసెంబ్లీ 2009 నవంబర్ లో ప్రకటించింది. 1990లో భారత అత్యున్నత పౌరపురస్కారం భారతరత్న ప్రకటించింది. బ్రతికుండగానే ఇలాంటి గౌరవం, పురస్కారాలు అందుకున్న నెల్సన్ మండేలా ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాడు. అయితే ప్రపంచ శాంతి అనేది ఒక నినాదంగానే ఉందనేది గుర్తించాలి. ఈ మధ్యకాలంలో అమెరికాలో చోటుచేసుకున్న జాత్యహంకారం ఘటనలు కావచ్చు, మన దేశంలో ఇలాంటి ఘటనలోనే తండ్రీకొడుకులు హతమైన ఘటన కావచ్చు ఇలాంటి మరెన్నో వివక్ష, అణిచివేత దోరణులకు అద్దం పడుతున్నాయి. ఈ తరుణంలో జాతి విముక్తి కోసం, నల్లజాతీయుల యోధుడు నెల్సన్ మండేలా స్ఫూర్తిని పునికిపుచ్చుకోవాలి. జులై 18 “మండేలా డే” ( నెల్సన్ మండేలా పుట్టిన రోజు ) సందర్భంగా నెల్సన్ మండేలాను స్మరించుకుందాం.

## ఇంటర్ విద్యార్థిని వైష్ణవి హత్య కేసులో ట్విస్ట్

కడప కడప జిల్లా జమ్మలమడుగు మండలం గండికోటలో ఇంటర్ విద్యార్థిని వైష్ణవి హత్య కేసులో ట్విస్ట్ చోటు చేసుకుంది. పోలీసుల దర్యాప్తులో కీలక ఆధారాలు సేకరించారు. వైష్ణవి హత్యలో ప్రియుడు లోకేశ్ పాత్ర లేదని డీఐజీ ప్రవీణ్ తెలిపారు. విద్యార్థినిపై ఎలాంటి లైంగిక దాడి జరగలేదన్నారు. కాగా, ఎర్రగుంట్ల మండలానికి చెందిన వైష్ణవి సోమవారం కాలేజీకి వెళ్లి ఇంటికి తిరిగిరాలేదు. తల్లిదండ్రులు ఫిర్యాదు చేయగా.. గండికోటలో విద్యార్థిని మృతదేహం లభించింది.

# జగన్ ఆ ప్రస్తావన తేకపోవడానికి కారణం ఏమై ఉంటుంది చెప్మా?

విజయవాడ, జూలై 17,

వైసీపీ అధినేత వైఎస్ జగన్ దాదాపు రెండు గంటల పాటు మీడియా సమావేశం పెట్టారు. అందులో అన్ని అంశాలను ప్రస్తావించారు. అన్నివర్గాల ప్రజలకు తాము అండగా ఉంటున్నామని చెప్పారు. కానీ ఒక్క విషయంలో మాత్రం ఆయన స్పందించలేదు. అదే ఇప్పుడు రాజకీయంగానూ, రాజధాని అమరావతిలోనూ హాట్ టాపిక్ గా మారింది. జగన్ మైండ్ సెట్ మారినట్లుందని సోషల్ మీడియాలో సెటైర్లు వినిపిస్తున్నాయి. అనేక అంశాలను ప్రస్తావించిన జగన్ రాజధాని రైతుల విషయాన్ని మాత్రం పూర్తిగా పక్కన పెట్టేశారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మరో ఇరవై వేల ఎకరాల ల్యాండ్ పూలింగ్ ద్వారా భూ సమీకరణకు నిర్ణయించిన నేపథ్యంలో జగన్ ఆ ప్రస్తావన లేకుండా సమావేశాన్ని ముగించారు. మిర్చి, పొగాకు, మామిడి రైతుల సమస్యలను ప్రస్తావించారు. కరేడు లో భూ సేకరణపై కూడా జగన్ మండిపడ్డారు. మూడు పంటలు పండే భూమిని ఎలా సేకరిస్తున్నారని ప్రశ్నించారు. కరేడు రైతులు తనను కలిశారని, వారికి అండగా వైసీపీ నిలబడుతుందని మీడియా సమావేశంలో చెప్పారు. కానీ రాజధాని రైతులు రెండో విడత భూ సమీకరణకు అంగీకరించకపోయినా వారి గురించి మాట్లాడకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాజధాని రైతుల పై ఆగ్రహంతోనే జగన్ వారికి మద్దతుగా మాట్లాడలేదా? లేక జగన్ తన మైండ్ సెట్ ను మార్చుకున్నారా? అన్న చర్చ జరుగుతుంది. అనేక సమస్యలపై పోరాటానికి సిద్ధమని ప్రకటించిన జగన్ రాజధాని భూముల ప్రస్తావన మాత్రం తేలేదు. గతంలో అసెంబ్లీ సమావేశంలోనే రాజధాని నిర్మాణానికి ముప్పయి వేల ఎకరాల భూములు అవసరమా? అని ప్రశ్నించిన జగన్ ఇప్పుడు మరో ఇరవై వేల ఎకరాలు సమీకరించడానికి ప్రభుత్వం సిద్ధమయినా ఎందుకు ప్రశ్నించలేదన్న దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తానే అంతకు ముందు అవసరమైతే మరిన్ని భూములు సేకరించాలని తాను అన్నమాటలు జగన్ కు గుర్తుకు వచ్చి ఉండవచ్చని కొందరు నెట్టింట నిలదీస్తున్నారు. అయితే ప్రభుత్వం రెండో విడత ల్యాండ్ పూలింగ్ ద్వారా భూ సమీకరణ విషయంలో కొంత వెనక్కు తగ్గినట్లు ప్రచారం జరుగుతున్నా అది తాత్కాలికమేనని, ఖచ్చితంగా భూ సమీకరణ మరో ముప్పయి వేల ఎకరాలను సేకరిస్తామని అధికారులు చెబుతున్నారు. . గత ఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్ మూడు రాజధానుల అంశంతో జనం ముందుకు వెళ్లి బోల్తాపడ్డారు. మూడు రాజధానుల ప్రతిపాదనను మూడు ప్రాంతాల్లో జనం అంగీకరించలేదని 2024 ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయి. దీంతో గత కొన్నాళ్ల నుంచి మూడు రాజధానుల అంశం జగన్



నోటి వెంట నుంచి రావడం లేదు. పైగా ఇటీవల ఆయన గుంటూరు - విజయవాడను కలుపుతూ రాజధాని నిర్మాణం చేపడితే బాగుండేదని కూడా అభిప్రాయపడ్డారంటే ఆ ప్రతిపాదనను విరమించుకున్నట్లే కనపడుతుందంటున్నారు. అందుకే జగన్ రాజధాని అమరావతి విషయంలో జరిగే విషయాలను కొంతకాలం పరిశీలించిన తర్వాత మాత్రవే రెస్పాండ్ కావాలని భావిస్తున్నట్లుంది. అందుకే రెండు గంటల పాటు జరిగిన మీడియా సమావేశంలో రాజధాని అమరావతి పేరు కూడా తేకుండా జగన్ జాగ్రత్త పడ్డారంటున్నారు.

వడ్డీతో చెల్లిస్తాం

చంద్రబాబు నాయుడుకు, అధికారులకు వైసీపీ అధినేత వార్నింగ్ ఇచ్చారు. వచ్చేది తమ ప్రభుత్వమేనని, వస్తే వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. జగన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ ప్రభుత్వం బెదిరింపులకు ఎవరూ భయపడే వారు లేరన్నారు. కేసులకు భయపడి ప్రశ్నించడం మానుకుంటామంటే అది మీ అవివేకమే అవుతుందని అన్నారు ఎన్ని కేసులు పెడితే అంత ఖచ్చితంగా ఇంకా పెద్ద గొంతుకతో ప్రశ్నిస్తూనే ఉంటామని జగన్ అన్నారు. ఇప్పుడు వేధించిన అధికారులను ప్రతి ఒక్కరినీ గుర్తుపెట్టుకుంటామని, వారు ఎక్కడ ఉన్నా పట్టి తీసుకు వచ్చి చట్టప్రకారం శిక్షించడం ఖాయమని జగన్ అన్నారు. ఈసారివచ్చేది తమ ప్రభుత్వమేనన్న విషయాన్ని అధికారులు గుర్తుంచుకుని, న్యాయపరంగా వ్యవహరించాలని జగన్ అన్నారు. దెబ్బతిన్న వాళ్లు రేపు తన మాట వినరని, అప్పుడు పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవాలని, అది మీ ఊహాకే వదిలేస్తున్నానని అన్నారు

# చంద్రబాబు సొంత ఇలాకాలోనే ఇబ్బందులా



అమరావతి, జూలై 17,

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ఇప్పుడు అమరావతి రైతుల్లోనే అసంతృప్తి పెరుగుతుంది. ఇచ్చిన భూములను డెవలప్ చేయకుండా ఇంకా భూములు కావాలంటూ సమీకరణకు సిద్ధమవుతుండటాన్ని తప్పుపడుతున్నారు. నిజానికి చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా అమరావతి రైతులు ధర్నాకు దిగాలని నిర్ణయించినా, అది నారా లోకేశ్ జోక్యంతో విరమించుకున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. అంటే రైతులు మరో విడత భూ సమీకరణకు వ్యతిరేకంగా ఉన్నారని స్పష్టంగా అర్థమవుతుంది. ముందు తీసుకున్న భూములను అభివృద్ధి చేసిన తర్వాత మిగిలిన భూములను అవసరమైతే సేకరించడంలో తప్పులేదని, అదే సమయంలో ఒక్కటీ పూర్తి చేయకుండా, రైతులకు మేలుచేయకుండా మరోసారి భూ సమీకరణ చేయడాన్ని అమరావతి రైతులే ప్రశ్నిస్తున్నారంటే చంద్రబాబుకు ఊహించని షాక్ అని చెప్పక తప్పదు. ఇందుకు ఉదాహరణలతో చంద్రబాబు నిర్ణయాన్ని తప్పుపడుతూ సెటైర్లుపడుతున్నాయి. ఒక మెకానిక్ వద్దకు మోటారుబైక్ ను తీసుకెళి రిపేర్ చేయమంటే... దానిని బాగు చేసేలోపు మరొక బైక్ రాగానే దానికి మరమ్మతులుచేయడానికి వెళ్లినట్లుగా ఉందని సెటైర్లు వేస్తున్నారు. అంటే ముందు ఇచ్చిన బైక్ రిపేర్ కాదు. తర్వాత ఇచ్చిన బైకుకు కూడా మోక్షం కలగదు అంటూ ఎద్దేవా చేస్తున్నారు. చంద్రబాబు మరో విడత భూ సమీకరణ కూడా ఇలాగే ఉందని అంటున్నారు. అమరావతి భూ సమీకరణకు సీఆర్డీఏ సమావేశంలో అమోదించారు. దాదాపు రెండో విడత ఇరవై వేల ఎకరాలను సేకరించాలని నిర్ణయించారు. ఇందుకు అధికారులతో పాటు ఎమ్మెల్యేలు కూడా రంగంలోకి దిగి రైతులను ఒప్పించే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగానే పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తీరుపై రైతుల్లో ఆగ్రహం వ్యక్తమవుతుంది.. రాజధాని అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటి పరిశ్రమల ఏర్పాటు కోసం రెండోదశ భూసమీకరణ చేపట్టాలని నిర్ణయించిన ప్రభుత్వం కొంతకాలం వెయిట్ చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. దాదాపు 20, 496 ఎకరాలు సమీకరణ కింద తీసుకోవాలని ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సిఆర్డిఏ అథారిటీ సమావేశంలో నిర్ణయించారు. దానిపై క్యాబినెట్లోనూ చర్చ జరిగింది. ఆమోదించిన సమయంలో ఎప్పుడు నోటిఫికేషన్ ఇవ్వాలనే అంశం నిర్ణయించలేదు. దీంతో పూలింగ్ ప్రక్రియను ప్రారంభించలేదు. ఇప్పటికే. పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అందరి కంటే ముందుగా అమరావతి మండల పరిధిలోని గ్రామాల్లో సమీకరణ ప్రక్రియపై రైతులతో సమావేశాలు నిర్వహించారు. అప్పట్లో రైతుల్లో పెద్దగా అవగాహన లేకపోవడంతో ఎమ్మెల్యే చెప్పారనే పేరుతో తలూపినా, ఈలోపు వారందరూ గత పూలింగు ఏరియాలో ఉన్న పరిస్థితులపై అధ్యయనం చేసిన తర్వాత భూములు ఇవ్వకూడదనే నిర్ణయానికి వచ్చారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి రావడంతో నోటిఫికేషన్ ను నిలిపేశారు. గతంలో సమీకరణకు ఇచ్చిన ప్రాంతంలో ప్లాట్లనే అభివృద్ధి చేయలేదనే అంశంపై రాజధాని రైతులు అసంతృప్తిగా ఉన్నారు. తమకు డెవలెప్ చేసిన ప్లాట్లు ఇస్తే వాటిని విక్రయించి తమ పిల్లల పెళ్లిళ్లు జరపుకుంటామని, పదేళ్లవుతున్నా ఇంకా అక్కడ ఎలాంటి అభివృద్ధి లేదని రైతులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. కానీ రైతులకు త్వరలోనే అభివృద్ధి చేసిన ప్లాట్లను ఇస్తామని ప్రభుత్వం చెబుతున్నా వారికి నమ్మకం కలగడం లేదు. ప్రతి పనికీ డెడ్ లైన్ పెట్టే చంద్రబాబు నాయుడు తమకు ఇచ్చే ప్లాట్ల విషయంలో మాత్రం డెడ్ లైన్ ఎందుకు పెట్టడం లేదని రైతులు నిలదీసేపరిస్థితికి వచ్చింది. రైతులకు ఇవ్వాల్సిన కౌలును చెల్లించేలా ఏర్పాట్లు చేస్తున్నామని గ్రామాల్లో ప్రచారం చేశారు. మొత్తం మీద రెండో దశ భూసమీకరణ నిలిపేశారని అధికారులే ఆఫ్ ది రికార్డుగా చెబుతున్నారు. త్వరలోనే పూలింగ్ కు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల తర్వాతనే ప్రక్రియ మొదలవుతుందని చెబుతున్నారు. మరి రాజధాని రైతులు ఏ మేరకుసహకరిస్తారన్నది చూడాల్సి ?ంది

## అక్రమ సంబంధం అనుమానంతో దారుణం మహిలను స్థంభానికి కట్టిన వైనం

భీమవరం

పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం గుత్తులవారిపాలెంలో దారుణం చోటు చేసుకుంది. తన భర్తతో వివాహేతర సంబంధం పెట్టుకుందన్న కోపంతో భార్య, ఆమె బంధువులు ఒక మహిళను సిమ్మెంటు స్తంభానికి కట్టి చిత్రహింసలు పెట్టారు.

విషయం పోలీసులకు తెలియడంతో పోలీసులు సంఘటన ప్రాంతానికి చేరుకుని మహిళకు వైద్యం నిమిత్తం భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదుచేసి.మహిళపై దాడికి పాల్పడిన మహిళలు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు..

## రోడ్డు ప్రమాదంలో ఒకరి వ్యక్తి మృతి?.. పలువురికి స్వల్ప గాయాలు

కోవూరు

కోవూరు మండలం జాతీయ రహదారిపై తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బెంగళూరు నుండి విజయవాడకు వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు ముందు వెళ్తున్న లారీని అతివేగంతో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రయాణికులను ఎక్కించే నాని అనే వ్యక్తి బస్సు క్యాబిన్లో ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోవూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాద సమయంలో బస్సులో సుమారు 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. డ్రైవర్ కు, ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ప్రయాణికులను మరో బస్సులో విజయవాడకు తరలించారు.

## పెళ్లైన నాలుగు నెలలకే దంపతుల ఆత్మహత్య

హైదరాబాద్

పెళ్లైన నాలుగు నెలలకే దంపతుల ఆత్మహత్య!హైదరాబాద్‌లో అంబర్‌పేట పీఎస్ పరిధిలో విషాద ఘటన చోటు చేసుకుంది. గోల్నాకలోని లక్ష్మీనగర్‌లో పవన్ కుమావత్, ఆసియా హసింఖాన్ 4 నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా గతకొద్ది రోజులుగా వీరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ కారణంగానే బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో వారు సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని చనిపోయినట్లు సమాచారం. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

## పేర్ని నానికి యార్లగడ్డ వెంకట్రావ్ ఓపెన్ ఛాలెంజ్

మచిలీపట్నంమాజీ మంత్రి పేర్ని నానికి ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ సవాలు విసిరారు. వల్లభనేని వంశీపై నేను తప్పుడు కేసులు పెట్టలేదు. తప్పుడు కేసులు పెట్టానని గన్నవరం వచ్చి పేర్ని నాని నాపై చేసిన విమర్శలకు నేను చర్చకు సిద్ధం. పేర్ని నాని చర్చకు వస్తావా..!? వల్లభనేని వంశీయే కాదు గన్నవరంలో ఏ ఒక్క వైసీపీ కార్యకర్తపై కూడా నేను తప్పుడు కేసులు పెట్టలేదు. కావాలంటే అన్ని పోలీస్ స్టేషన్ల నుండి రికార్డులు తెప్పించుకుని చర్చకు రా.. చర్చించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. ప్రజలకు సేవ చేయడం కోసమే నేను రాజకీయాల్లోకి వచ్చా. నకిలీ పట్టాలు పంచినప్పుడు, టీడీపీ ఆఫీస్ దాడి జరిగినప్పుడు నేను ఏ పార్టీలో ఉన్నానో మీకు తెలియదా..? వైసీపీలో ఉండగా నేను ఏ నాడు మీలా చంద్రబాబును గానీ, లోకేష్ ను గానీ, చంద్రబాబు సతీమణిని గానీ వ్యక్తిగతంగా దూషించలేదు, అవమానించలేదు.

# దేశంలో కొత్తగా 200 చమురు బావులు

జైపూర్ జూలై 17,

భారత్.. ప్రపంచంలో ఎక్కువ చమరు దిగుమతి చేసుకునే దేశాల్లో మూడోస్థానంలో ఉంది. దేశ అవసరాల్లో కేవలం 15 శాతం మాత్రమే భారత్‌లో ఉత్పత్తి అవుతోంది. 85 శాతం గల్ఫ్ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. అయితే ఉక్రెయిన్?రష్యా యుద్ధం నేపథ్యంలో రష్యా క్రూడ్ ఆయిల్‌ను భారత్‌కు చౌకగా సరఫరా చేస్తోంది. దీనికి చెక్ పెట్టేందుకు అమెరికా, నాటో, గల్ఫ్ దేశాలు ప్రయత్నిస్తున్నాయి. రష్యా ఆయిల్ కొనుగోలు చేస్తే భారత్‌పై వంద శాతం సుంకాలు విధిస్తామని అమెరికా, నాటో తాజాగా హెచ్చరించారు. ఈ నేపథ్యంలో అమెరికాతోపాటు, గల్ఫ్ దేశాలకు షాక్ ఇచ్చేలా భారత్ ప్రణాళికా రూపొందించింది. రాజస్థాన్‌లోని బాడ్‌మేర్?సాంచోర్ ప్రాంతంలో చమురు నిల్వల ఆవిష్కరణ భారత ఇంధన రంగంలో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది. థార్ ఎడారిలో గుర్తించిన ఈ నిల్వలు దేశ ఇంధన స్వావలంబన లక్ష్యానికి ఊతం ఇవ్వనున్నాయి.రాజస్థాన్‌లోని బాడ్‌మేర్ బేసిన్ భారతదేశంలో అతిపెద్ద ఆన్‌షోర్ చమురు క్షేత్రాలలో ఒకటి. 2004లో గుర్తించిన మంగళ, భాగ్యం, ఐశ్వర్య క్షేత్రాలు 2009 నుంచి ఉత్పత్తిని ప్రారంభించాయి. ఈ క్షేత్రాలు దేశంలోని మొత్తం క్రూడ్ ఆయిల్ ఉత్పత్తిలో సుమారు 29% తీరుస్తున్నాయి. 2022లో రాజస్థాన్ నుంచి 5.9 మిలియన్ మెట్రిక్ టన్నుల క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి అయింది. అయితే 2023 నాటికి ఈ మొత్తం 3.9 మిలియన్ టన్నులకు తగ్గింది. ఈ క్షీణత సహజంగా ఉన్న క్షేత్రాల నీటిపారుదల వల్ల సంభవించింది. 2022లో వేదాంత సంస్థ 2017/1 బ్లాక్‌లో దుర్గా?1 అనే చమురు నిల్వను గుర్తించింది. అయితే, దీని వాణిజ్య సాధ్యత ఇంకా పరీక్షలో ఉంది.తాజాగా బాడ్‌మేర్ బేసిన్‌లో 200 కొత్త చమురు బావుల తవ్వకం చేపట్టాలని కేంద్రం నిర్ణయించింది. ఈమేరకు వేదాంత సంస్థకు చెంది టైర్ సంస్థ ముందుకు వచ్చింది. ఇందుకోసం ప్రణాళిక సిద్ధమైంది. త్వరలోనే బావుల తవ్వకం ప్రారంభించే అవకాశం ఉంది. ఇందుకు అమెరికా, కెనడా, రష్యా, ఆస్ట్రేలియాకు చెందిన సంస్థలు భారీ ఎక్విప్ మెంట్ తో భారత్‌కు రానున్నాయి. రష్యా ఆయిల్ సరఫరాను అడ్డుకునేందుకు అమెరికా, నాటో దేశాలు ఒత్తిడి చేస్తున్న నేపథ్యంలో 200 బావుల్లో క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి జరిగితే మన దేశ అవసరాలకు పోనూ ఇంకా మిగిలే అవకాశం కూడా ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. అప్పుడు భారత్ కూడా గల్ఫ్ దేశాల తరహాలో ఎగుమతి చేసే అవకాశం ఉంది. పెట్రో ధరలు తగ్గి దేశ ఆర్థికవృద్ధి కానుంది. సామాన్యులకు ఇదో గొప్ప ఊరట.. ఆర్థిక స్వావలంబనకు దోహదపడనుంది. అదే జరిగితే గల్ఫ్ దేశాలు నమ్మకమైన అతిపెద్ద దిగుమతిదారును కోల్పోవడంతోపాటు, పోటీదారును ఎదుర్కొనే ప్రమాదం ఉంది. అమెరికా, నాటో సహా పాశ్చాత్య దేశాల బెదిరింపులకు భారత్ భయపడాల్సిన అవసరం అగత్యం ఉండదు.

## ఎన్జీవో సొసైటీ స్థలాలను కబ్జా చేస్తున్నారు

హైదరాబాద్

ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నప్పుడు పైసా పైసా కూడగొట్టికొని, . స్వంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు స్థలం కొనుకుంటే.. ఆ స్థలాన్ని కొంతమంది వ్యక్తులు ఆక్రమించేందుకు కుట్రలు పన్నుతున్నారని... వృద్ధ పెన్షనర్లు ఆవేదన వ్యక్తం చేశారు.

రాయదుర్గం గోపన్ పల్లిలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, ఉద్యోగులకు కేటాయించిన ఇళ్ల స్థలాల భూమిని ఆక్రమించుకునేందుకు.. ఓ సోసైటీ ప్రయత్నిస్తుందని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకం కొమురెల్లి ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆక్రమణ దారులను అడ్డుకుని తమ స్థలాలను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. గోపన్నపల్లి బీటీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీకి చెందిన స్థలాన్ని కొందరు ఆక్ర మిస్తున్నారని... ప్రభుత్వం స్పందించి అడ్డుకోవాలన్నారు. గోపన్నపల్లిలో సొసైటీ సభ్యులు బషీర్ బాగ్ లో సమావేశం నిర్వహించారు. 2010లో రాష్ట్ర ప్రభుత్వం సొసైటీకి గోపన్నపల్లిలో 142.11 ఎకరాల స్థలాన్ని రిజిస్టర్ చేసిందన్నారు. రూ.18 కోట్ల వ్యయంతో లేఅవుట్ ను అభివృద్ధి పరిచారని... అందులో

22 ఎకరాల స్థలాన్ని మరో సొసైటీ పేరుతో కాజేందుకు కొందరు కుట్ర పన్నారని ఆరోపించారు. తమ సొసైటీలో 4వేల మంది ఉద్యోగులు సభ్యులుగా ఉన్నారని... 142.11 ఎకరాల్లో 2600 మందికి ప్లాట్లు కేటాయించామని చెప్పారు

సొసైటీకే పూర్తి స్థలాన్ని కేటాయించాలని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రికి విన్నంచారు. తమ సొసైటీలో 4వేల మంది ఉద్యోగులు సభ్యులుగా ఉన్నారని... 142.11 ఎకరాల్లో 2600 మందికి ప్లాట్లు కేటాయించామని చెప్పారు. 22 ఎకరాల స్థలాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకు నేది లేదని.. న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

## ఏసీబీ వలలో పంచాయతీరాజ్ ఈఎన్సీ

హైదరాబాద్

పంచాయతీరాజ్ శాఖలో ఏసీబీ సోదాలు జరిపింది. ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ కనక రత్నం ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. పెద్ద మొత్తంలో లంచం తీసుకుంటూ ఏసీబీకి కనక రత్నం చిక్కాడు. అయన కొన్ని రోజుల క్రితమే పదవి విరమణ చేసారు. ఏడాది పాటు ఈ ఎం సి పోస్టును లో పోస్టింగ్ ఇస్తూ ప్రభుత్వం పొడిగించింది. 50 వేల రూపాయల లంచం తీసుకుంటూ ఈఎన్సి కనకరత్నం ఏసీబీకి చిక్కాడు.

## ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలు.

పటాన్ చెరుసంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని నియోజకవర్గ పరిధిలోని ఇందిరా క్రాంతి పథం మహిళా స్వయం సహాయక సంఘాలకు 58 కోట్ల 24 లక్షల రూపాయల బ్యాంకు రుణాలు, 11 కోట్ల 8 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కులను జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి పంపిణి చేసారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు, స్వయం సహాయక మహిళా సంఘాల గ్రూపుల సభ్యులు హాజరయ్యారు.

========

## వివాదాలకు కేరాఫ్‌గా కొలికపూడి

విజయవాడ, జూలై 17,

తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఏ ముహూర్తాన ఎమ్మెల్యే అయ్యారో కానీ అప్పటి నుంచి అక్కడ వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. గతంలో ఎన్నడూ ఆ పరిస్థితి లేదు. గతంలో టీడీపీ గెలిచినప్పుడు ఇన్ని వివాదాలు చుట్టుముట్ట లేదు. కానీ 2024 ఎన్నికల్లో తిరువూరు నుంచి కొలికపూడి శ్రీనివాసరావు గెలిచిన నాటి నుంచి ఆ నియోజకవర్గం వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. పార్టీ నాయకత్వానికి కూడా తిరువూరు తలనొప్పిగా తయారయింది. ఎన్ని మార్లు పంచాయతీలు జరిగినా అక్కడ ఫుల్ స్టాప్ పడటం లేదు. చంద్రబాబు నాయుడు పిలిచి వార్నింగ్ ఇచ్చినా పరిస్థితుల్లో మార్పులేదు. అక్కడ కూటమి పార్టీలకు పడటం లేదు. సొంత పార్టీలో శత్రువులు ఒకవైపు, మిత్రపక్షమైన జనసేనలోనూ వ్యతిరేకించే నేతలు తయారవ్వడంతో తిరువూరును ఇక ఆపరేట్ చేయడం ఎవరి వల్లా కాదు. తెలుగుదేశం పార్టీకి తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఇబ్బందికరంగా మారారు. సొంత పార్టీ నేతకు చెందని రమేష్ రెడ్డితో కొలికపూడి శ్రీనివాసరావు కు మధ్య విభేదాలు తలెత్తాయి. రమేష్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని, అందుకు డెడ్ లైన్ కూడా పెట్టారు. కానీ పార్టీ నాయకత్వం మాత్రం అక్కడ పరిస్థితిని తెలుసుకుని ఎటువంటి చర్యలు తీసుకోలేదు. పార్టీ క్రమశిక్షణ సంఘం ఎదుటకు కొలికపూడిని పిలిపించి మందలించారు. అంతే కాదు కొలికపూడికి తాము సహకరించబోమంటూ టీడీపీ తిరువూరు నేతలే తెగేసి చెప్పడంతో అక్కడ పరిస్థితులు ఎలా సద్దుమణిగించాలో తెలియని పరిస్థితుల్లో అధినాయకత్వం దిద్దుబాటు చర్యలు తీసుకుంది. ఇటీవల కొంత వరకూ ఆ పరిస్థితుల్లో మార్పులు వచ్చాయి. కొలికపూడి శ్రీనివాసరావుకు జాగ్రత్తగా వ్యవహరించాలని, అందరినీ కలుపుకుని పోవాలని కూడా చెప్పి పంపింది. . కొలికపూడి శ్రీనివాసరావు రాజధాని అమరావతి ఉద్యమంలో కీలకంగా ఉన్నారని భావించి చంద్రబాబు నాయుడు టిక్కెట్ ఇచ్చారు. కూటమి పార్టీల హవాతో మొన్నటి ఎన్నికల్లో గెలిచారు. తిరువూరు నియోజకవర్గంలో టీడీపీకి బలమైన నేతలున్నప్పటికీ వారిని కాదని, అక్కడ నియమించిన ఇన్ ఛార్జిని కాదని కొలికపూడికి టిక్కెట్ ఇచ్చారు. రాజధాని



అమరావతి ఆందోళన చేసిన వారికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని భావించి చంద్రబాబు కొలికపూడికి ఈ టిక్కెట్ ఇచ్చారని చెప్పాలి. అయితే దొరికిన ఈ అరుదైన అవకాశాన్ని కొలికపూడి శ్రీనివాసరావు నిలుపుకోలేకపోతున్నారు. ప్రతి విషయంలోనూ వివాదమే. తానే మోనార్క్ గా ఉండాలని, చివరకు నియోజకవర్గంలో తన గెలుపునకు కారణమయిన వారిని కూడా పక్కన పెట్టి సొంత క్యాడర్ ను ఏర్పాటుచేసుకుంటూ పార్టీ నేతల నుంచి వ్యతిరేకత ను ఎదుర్కొంటున్నారు. ఇక తాజాగా తిరువూరు నియోజకవర్గంలో టిడిపి, జనసేన మధ్య మట్టి పంచాయతీ నెలకొంది. తెలుగుదేశం పార్టీ మట్టి దోపిడీని ఆధారాలతో సహా జనసేన నాయకులు బహిరంగంగానే నిలదీస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా వారు తిరువూరులో జరుగుతున్న ఇసుక, మట్టి దోపిడీలను జనసేన నేతలు ప్రశ్నిస్తున్నారు. తిరువూరు నియోజకవర్గంలోని చీమలపాడులో మట్టి దోపిడీ పై జనసేన నాయకులు సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. మట్టి తవ్వకాల వీడియోలను సెల్ఫీ వీడియో ద్వారా తిరువూరు జనసేన ఇన్ ఛార్జి మనుబోలు శ్రీనివాసరావు బయపెట్టారు. గత ప్రభుత్వం పై దుమ్మెత్తి పోశామని, ఇప్పుడు మనం చేస్తున్నది ఏంటంటూ మనబోలు శ్రీనివాసరావు ప్రశ్నించడం విశేషం. గతంలో తమ పోరాటాలను మెచ్చుకున్న వారు ఇప్పుడు ప్రశ్నిస్తుంటే బూతులు తిడుతున్నారంటూ మండిపడుతున్నారు. ప్రజాధనం ఎలా లూటీ అవుతుందో చూడండి అంటూ మనుబోలు శ్రీనివాసరావు పోస్టు చేసిన వీడియో వైరల్ గా మారింది

## ఇంకా ఉందంటున్న నారాయణ

గుంటూరు, జూలై 17,

అమరావతి రెండో దశ భూసమీకరణపై మంత్రి నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి భవిష్యత్తు అవసరాల దృష్ట్యా రెండో దశలో సుమారుగా 34 వేల ఎకరాల భూమిని సమీకరించాలని ప్రభుత్వం భావించింది. 13 గ్రామాల పరిధిలో ఈ భూములను సమీకరించాలని ప్రతిపాదించారు. ఇందుకోసం పలు గ్రామాలలో గ్రామసభలు కూడా నిర్వహించారు. అయితే అమరావతి రెండో దశ భూసమీకరణ ఆగిందంటూ సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ వార్తలపై మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ క్లారిటీ ఇచ్చారు.రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని ఏపీ ప్రభుత్వం చెప్తోంది. మూడేళ్లలోగా అమరావతిలో తొలి దశ నిర్మాణాలను పూర్తి చేయాలనే పట్టుదలతో ఉంది. ఇక అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో.. అమరావతిలో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, స్పోర్ట్స్ సిటీ, అమరావతి క్రికెట్ స్టేడియం వంటి నిర్మాణాలను చేపట్టాలని ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. రాజధాని అమరావతి కోసం తొలి దశలో 33 వేల ఎకరాలు సమీకరించగా.. రాజధాని భవిష్యత్తు అవసరాల దృష్ట్యా రెండో విడతలో మరో 34 వేల ఎకరాలు సమీకరించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. అయితే రెండో విడత భూసమీకరణకు రైతుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని.. అమరావతి రెండో దశ భూసమీకరణ ఆగిపోయిందంటూ సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి.ఈ



పరిణామాల నేపథ్యంలో అమరావతి రెండో దశ భూసమీకరణపై మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ క్లారిటీ ఇచ్చారు. అమరావతి కోసం రెండవ విడత భూసమీకరణ ఎక్కడా ఆగలేదని మంత్రి నారాయణ క్లారిటీ ఇచ్చారు. రెండో దశ భూసమీకరణ కోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు మంత్రుల కమిటీని ఏర్పాటుచేశారని.. ఈ మంత్రుల కమిటీ ఈ విషయంపై చర్చిస్తుందని వెల్లడించారు. 2014-19 మధ్య చేపట్టిన భూసేకరణలో కొన్ని సమస్యలు ఉన్నాయని.. వాటిని పరిష్కరించాలని మంత్రుల కమిటీని చంద్రబాబు ఆదేశించినట్లు నారాయణ వివరించారు. వచ్చే రెండు, మూడురోజుల్లో మంత్రుల కమిటీ చర్చంచి వచ్చే ఏపీ కేబినెట్ భేటీ నాటికి నివేదిక అందిస్తుందని వివరించారు

## ప్రణవ టవర్స్ లో ఉద్రిక్తత

హైదరాబాద్

ప్రణవ గ్రూప్స్ ల్యాండ్ షేర్ హోల్డర్స్ తమ ప్రాపర్టీ తీసుకుని కనీసం ప్రవణ టవర్స్ వద్దకు కూడా రానివ్వకుండా అడ్డుకోవడంతో ఆందోళనకరంగా మారింది. భారతదేశంలోనే గుర్తింపు పొందిన హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజ్ లిమిటెడ్ సంస్థకు సోమాజిగూడలో ఐదు ఎకరాల స్థలం ఉన్నది. హెచ్ఎస్ఈఎల్లో 297 మంది షేర్ హోల్డర్స్ నుండి ప్రస్తుతానికి 100 మంది షేర్ హోల్డర్ మిగిలారు. కాలక్రమంలో హెచ్ఎస్ఈఎల్ ను మూసివేయడంతో సంబంధిత స్థలంలో భారీ నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగానే ఫిబ్రవరి 15, 2017లో హెచ్ఎస్ఈఎల్ షేర్ హోల్డర్స్ నిర్మాణ సంస్థ బూర్గుగ్రాఫ్ఘు డెవలపర్స్ తో నాలుగు టవర్స్ నిర్మించేందుకు ఫిఫ్టీ ఫిఫ్టీ షేర్ ఒప్పందంతో ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగింది.

నిర్మాణాలను 2020లోనే పూర్తి చేయాల్సి ఉండగా.. 2025 వరకు నిర్మాణాలు కొనసాగుతూ వచ్చాయి. మొత్తం 17,700 గజాల స్థలంలో నాలుగు టవర్స్ నిర్మించాల్సి ఉంది. ఇందులో ఏ, బీ, సీ బ్లాక్లులు రెసిడెన్షియల్, కమర్షియల్ బ్లాక్ లను మాత్రం 19 అంతస్తుల్లో నిర్మించారు. జూన్ 2024న డీ బ్లాక్కు అనుమతి పొందడం జరిగింది. ల్యాండ్ ఓనర్స్ కు ఇవ్వాల్సిన ఫిఫ్టీ పర్సెంట్ షేర్ ను వారికి ఇవ్వలేదు. దీంతో బాధితులు ప్రణవ టవర్స్ వద్దకు చేరుకున్నారు. వారికి పర్మిషన్ లేదంటూ సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకోవడంతో షేర్ హోల్డర్ల ధర్నా దిగి బైఠాయించారు. అగ్రిమెంట్ ప్రకారం ప్రస్తుతం ఉన్న వందమంది కి 1000 స్క్వేర్ ఫీట్ చొప్పున ఒక లక్ష స్క్వేర్ ఫీట్ స్థలం రావాలని తెలిపారు. తమ షేర్లు తమకు ఇవ్వకుండా మోసం చేసిన ప్రణవ గ్రూప్ కంపెనీలపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకొని, న్యాయం చేయాలని అగర్వాల్ షరాఫ్, విజేందర్, రామ్ స్వరూప్ లు డిమాండ్ చేశారు..

## పీచు మిఠాయిలో కల్తీ కలర్ పోలీసుల అదుపులో నలుగురు

తాండూరు

వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోనీ సాయిపూర్ ప్రాంతంలో ఓ గదిలో తయారు చేస్తున్న పీచు మిఠాయి కేంద్ర పై వికారాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో అక్కడ తయారు చేస్తున్న పిచ్ మిఠాయిలో నకిలీ కలర్స్ లను కలుపుతూ ఉన్నారని పోలీసులు గుర్తించారు. దీంతో అక్కడ ఉన్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారు బీహార్ కు చెందిన వ్యక్తులుగా పోలీసుల గుర్తించారు వీరులో ఇద్దరు మైనర్లు ఇద్దరు మేజర్లు ఉన్నారు. వీరిని తాండూర్ పట్టణ పోలీసులకు టాస్క్ ఫోర్స్ పోలీసులు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## డీసీఎం బోల్తా..డ్రైవర్, క్లీనర్ క్షేమం

రంగారెడ్డి

రాజేంద్రనగర్ డైరీ ఫార్మ్ చౌరస్తాలో డి సి ఎం మితిమిరిన వేగం అదుపు తప్పి బోల్తా పడింది. శంషాబాద్ నుండి గుడిమల్కాపూర్ మార్కెట్ కు తీసుకెళ్తుండగా పివి నరసింహారావు ఎక్స్ప్రెస్ హైవే పిల్లర్ 216 వద్ద ఘటన జరిగింది. .డిసిఎంలో ఉన్న టమాట పెట్టెలు మొత్తం రోడ్డు పడటంతో చెల్లాచెదురై టమాటాలు పడిపోయాయి. ట్రాఫిక్కు భారీగా అంతరాయం ఏర్పడడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. డ్రైవర్, క్లినర్ లు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. రోడ్డుజనాలు టమాటలను చూసి అందిన కడికి సంచులో నింపి తిసుకుపోయారు.

# జనాభా పెంపుపై సర్కార్ దృష్టి

## ఇద్దరిని కంటే ఎక్కువ మందైతే ప్రోత్సాహకాలు

విశాఖపట్టణం, జూలై 17, ల

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ మధ్య ఎక్కువగా ఆందోళన చెందుతున్న విషయం జనాభా తగ్గుదల. ఏపీ జనాభా పెరుగుదల ఆశించిన స్థాయిలో ఉండటం లేదని.. ఇలాగైతే భవిష్యత్తులో ఊర్లు ఉండవంటూ చంద్రబాబు పలు సందర్భాలలో ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగానూ చంద్రబాబు మరోసారి ఇదే విషయాన్ని ప్రస్తావించారు. అయితే చంద్రబాబు ఆందోళన వెనుక అనేక కారణాలు ఉన్నాయి.చంద్రబాబు నాయుడు గతంలో జనాభా నియంత్రణ విధానాన్ని గట్టిగా సమర్థించారు. అధిక జనాభా వల్ల ఇబ్బందులు తప్పవన్న ఆయన.. ఒక్కరు ముద్దు అనే విధానాన్ని పాటించాలని అప్పట్లో పిలుపునిచ్చారు. ఇప్పుడు పరిస్థితులు మారిపోవడంతో చంద్రబాబు స్టాండ్ మారింది. పిల్లల్ని కనండి.. అవసరమైతే ప్రోత్సాహకాలు కూడా ఇస్తామని ప్రకటిస్తున్నారు. ఏపీలో జనాభా పెరుగుదల రేటు తగ్గడం మంచిది కాదని.. సమాజ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని కొత్త జంటలు పిల్లలను కనాలని ఆయన సూచిస్తున్నారు.చంద్రబాబు ఈ మధ్య ఓ అడుగు ముందుకేసి.. ముగ్గురు కంటే ఎక్కువమంది పిల్లలను కన్నవారే నిజమైన దేశభక్తులు అనే వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు జాతీయ సగటు కంటే తక్కువగా ఉందని.. జనాభా స్థిరత్వం కోసం సంతానోత్పత్తి రేటు 2.1గా ఉండాల్సి ఉండగా.. ఏపీలో సంతానోత్పత్తి రేటు 1.7గా ఉందని చంద్రబాబు చెబుతున్నారు.చంద్రబాబు ఎందుకిలా పిల్లలను కనమని చెప్తున్నారో చైనా, జపాన్ దేశాలను చూస్తే అర్థమవుతుందని విశ్లేషకులు చెప్తున్నారు. ఎందుకంటే పిల్లల్ని కనే జంటలకు ఈ దేశాల్లో ప్రోత్సాహకాలు ఇస్తున్నారు. 'ఒక్కరు ముద్దు - ఇద్దర వద్దు' అంటూ గతంలో పిలుపునిచ్చిన కమ్యూనిస్టు దేశం చైనా.. ఇప్పుడు యువ జనాభా తగ్గుదలతో ఇబ్బందులు పడుతోంది. పనిచేసే యువకుల సంఖ్య తగ్గడం, వృద్ధుల సంఖ్య పెరుగుతూ ఉండటంతో చైనా ఆర్థిక రంగం మీద ఆ ప్రభావం పడుతోంది. దీంతో అప్రమత్తమైన బీజింగ్ పాలకులు పిల్లలను కనాలని చైనీయులను కోరుతున్నారు. పిల్లలను కనే వారికి ప్రోత్సాహకాలు కూడా అందిస్తున్నారు. చైనాలోని ఇన్నర్ మంగోలియాలో.. రెండో బిడ్డను కన్న జంటకు 50 వేల యువాన్లు అందిస్తున్నారు. ఇది భారత కరెన్సీలో దాదాపు రూ.6 లక్షలు. ఇక మూడో బిడ్డను కన్న దంపతులకు లక్ష యువాన్లు అందిస్తోంది అక్కడి ప్రభుత్వం.చైనాలోని పలు రాష్ట్రాల ప్రభుత్వాలు.. పిల్లలను కనే జంటల కోసం ఇలాంటి రాయితీలను ఇప్పటికే ప్రకటించాయి. ఇల్లు కట్టుకోవడానికీ రాయితీలు అందిస్తున్నారు. పుట్టే ప్రతి బిడ్డకు ఏడాదికి 3600 యువాన్ల చొప్పున.. మూడేళ్లపాటు ఇవ్వాలనే యోచనలో చైనా ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు సమాచారం. ఆ లెక్కన పుట్టే ప్రతి బిడ్డకు కూడా మన భారతీయ కరెన్సీ ప్రకారం ఏటా రూ.43000 ఇవ్వాలనే ఆలోచన చైనా ప్రభుత్వం చేస్తోంది.ఒక దేశం లేదా రాష్ట్రంలో జనాభా స్థిరంగా పెరగకపోతే అది దాని ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. పెరిగిన మౌలిక వసతులు, వైద్యారోగ్య రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పుల కారణంగా.. సగటు మనిషి ఆయుర్దాయం పెరిగింది. అలాగే మారుతున్న జీవన శైలి, విపరీతంగా పెరుగుతున్న ఖర్చులు, చిన్న కుటుంబాల కారణంగా నేటి యువత పెళ్లి పట్ల, పిల్లలను కనడం పట్ల అంతగా ఆసక్తి చూపడం లేదు. ఫలితంగా ఏటేటా వృద్ధుల సంఖ్య పెరుగుతుండగా.. పనిచేసే యువ జనాభా తగ్గుముఖం పడుతోంది. దీంతో ఉత్పత్తి తగ్గి.. ఆర్థిక వ్యవస్థలో వేగం తగ్గుతుంది. పనిచేసే వారి సంఖ్య తగ్గితే అది ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అలాగే వృద్ధుల సంరక్షణ కోసం చేసే ఖర్చు కూడా ప్రభుత్వాలకు భారంగా మారుతుంది.ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే సంతానోత్పత్తి రేటు తగ్గుతోందనేది చంద్రబాబు ఆందోళన. పరిస్థితి ఇలాగే కొనసాగితే మన రాష్ట్రంలోనూ యువత తగ్గిపోతారని చంద్రబాబు అంటున్నారు. ఇందులో రాజకీయ కోణం కూడా లేకపోలేదు. జనాభా ప్రాతిపదినక లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందనే వార్తలు వస్తున్నాయి. ఇదే జరిగితే అధిక జనాభా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ ఎంపీ సీట్లు వస్తాయని.. ఇన్నాళ్లు కుటుంబ నియంత్రణను పటిష్టంగా అమలు చేసిన తమకు పార్లమెంట్‌లో ప్రాధాన్యత తగ్గుతుందనేది దక్షిణాది రాష్ట్రాల ఆందోళన. దీంతో తమిళనాడు సీఎం స్టాలిన్ సైతం పిల్లలను కనాలని పిలుపునిస్తున్నారు.ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే అవకాశం లేకపోయేది. ఈ చట్టంలో చంద్రబాబు మార్పులు చేశారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగుల మాతృత్వ సెలవులు, పితృత్వ సెలవుల విషయంలోనూ ఏపీ ప్రభుత్వం కొత్త ఆలోచనలు చేస్తోంది. అయితే జనాభా పెరుగుదల కోసం చంద్రబాబు చెప్తున్న కారణాలపైనా భిన్నమైన వాదనలు ఉన్నాయి. ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్న దేశంగా ఉన్న చైనాను ఇండియా వెనక్కి నెట్టింది. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ జనాభాకు అవసరమైన మౌలిక వసతులు.. కూడు, గూడు, గుడ్డ లాంటి కనీస అవసరాలు అందని అభాగ్యులు కూడా మనదేశంలో ఉన్నారు. వీరికి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఉంది.అలాగే ప్రస్తుతం విద్య, వైద్యం మనదేశంలో చాలా ఖరీదైన వ్యవహారంగా మారిపోయింది. జీవన వ్యయం కూడా భారీగా పెరిగింది. దీంతో భార్యాభర్తలిద్దరూ పని చేస్తే గానీ పిల్లలను చదివించలేని పరిస్థితి. ఇప్పటికే ఉపాధి కోసం యువ జంటలు నగరాల్లో నివాసం ఉంటుండగా.. పెద్దలు మాత్రం సొంతూర్లలో ఉంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇద్దరికి మించి పిల్లలను కనడం సాధ్యమేనా అనే ప్రశ్న వినిపిస్తోంది. చిన్న ఊళ్లలోనూ ఖర్చులు బాగా పెరిగిపోయాయి. పిల్లలను కంటూ పోతే.. వారి బాగోగులు ఎవరు చూసుకుంటారు అని ప్రశ్నించే వారూ ఉన్నారు.ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలను కనడానికి యువ జంటలు ముందుకు రావాలంటే.. ప్రభుత్వం నుంచి మరిన్ని ప్రోత్సాహకాలు ప్రకటించాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తల్లికి వందనం వంటి పథకాల ద్వారా చిన్నారుల చదువుకు ఆర్థిక భరోసా అందిస్తున్నప్పటికీ.. అది పిల్లల చదువు కోసమే ఖర్చయ్యే పరిస్థితి. పిల్లలు పుట్టగానే వారి ఖాతాలో కొంత నగదు జమ చేయడంతోపాటు.. పిల్లలకు కనీసం ఐదేళ్లు వచ్చే వరకూ ఏటా కొంత మొత్తం ఆర్థిక సహకారం అందించడం.. విద్య, వైద్య రంగాల్లో సమూల మార్పులు చేయడం ఎంతో అవసరమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇవన్నీ చేయాలంటే భారీ మొత్తంలో నిధులతోపాటు ప్రభుత్వానికి ఓ ప్రణాళిక, సన్నద్ధత అవసరం. ఎక్కువ మంది పిల్లలను కనడం ద్వారా.. తమ దేశభక్తి నిరూపించుకోవడానికి యువ జంటలు సిద్ధపడాలంటే.. అంత కంటే ముందు తగిన కార్యాచరణ రూపొందించడం ద్వారా ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సి ఉంటుంది.

## 30బీసీ రిజర్వేషన్లు చారిత్రాత్మకం నేవూరి వెంకట్రెడ్డి

సిరిసిల్లా

స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పిస్తూ సీఎం రేవంత్రెడ్డి సర్కారు జారీ చేయనున్న ఆర్డినెన్స్ చరిత్రలో నిలిచిపోనుందని సిరిసిల్లా జిల్లా కాంగ్రెస్ నేత నేవూరి వెంకట్రెడ్డి అన్నారు. ఆయన బంజారాహిల్స్ రోడ్ నెం. 12లోని ఎమ్మెల్యే కాలనీలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి ఎంత మంచి పని చేసినా కూడా ప్రతిపక్ష పార్టీల నేతలు ధర్నాలు, నిరసనల పేరుతో చేస్తున్న డ్రామాలు ఇకనైనా ఆపాలని సిరిసిల్లా జిల్లా కాంగ్రెస్ నేత నేవూరి వెంకట్రెడ్డి అన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు మారినప్పటికీ బీసీల జనాభా ఎంతో తేల్చలేదని సీఎం రేవంత్రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్కుమార్ గౌడ్ చొరవతో బీసీ కుల గణన పూర్తి చేశారని రాహుల్ గాంధీ ఆదేశాలతో చేసిన ఈ కుల గణన పూర్తి కావడంతో తెలంగాణ మోడల్ వైపు దేశం మొత్తం చూస్తోందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు చేయడంతో బీసీలు మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని రాజకీయంగా వారికి మంచి అవకాశాలు లభించినట్లు అవుతుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని పదేళ్ళు అధికారలలోకి ఉండి ఏం చేయలేదని బీఆర్ఎస్ పార్టీ నేతలు ఇప్పుడు ధర్నాలు, నిరసనల పేరుతో కొత్త డ్రామాకు తెరతీస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు ఎంతో మంచి పథకాలు అందుతున్నాయని, ఉచిత కరెంటు, రైతు భరోసా, మహాలక్ష్మి పథకం, సబ్సిడీ గ్యాస్, సన్న బియ్యం పథకాలను పేదలు ఎంతో ఆదరిస్తున్నారని అన్నారు.

## తెలంగాణ లో న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

ఎల్బీనగర్ఎల్బీనగర్ లోని రంగారెడ్డి జిల్లా కోర్టు సముదాయంలోనీ కాన్ఫరెన్స్ హాల్ లో నూతనంగా ఎన్నికైన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ను రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ న్యాయవాదులకు అనేక సమస్యలు ఉన్నాయన్నారు.. ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు.

# ఏఐ సాయంతో రైల్వేల్లో సీసీటీవీలు

ముంబై, జూలై 17,

రైలు ప్రయాణం తక్కువ ఖర్చుతోపాటు సుఖవంతమైన ప్రయాణాన్ని కూడా అందిస్తుంది. ఇక దూర ప్రాంతాలకు వెళ్లేవారికి రైలు ప్రయాణం చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. అందుకే కొన్ని రూట్లలో నెలలకు ముందే టికెట్లు బుక్ చేసుకుంటూ ఉంటారు. అయితే రైలు ప్రయాణాల్లో కొన్ని ఇబ్బందులు కూడా ఉన్నాయి. రైలు ప్రయాణాల్లో దొంగతనాలు, దోపిడీలు, హత్యలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరగడం మనం చూస్తూనే ఉన్నాం. అయితే వీటన్నింటికీ చెక్ పెట్టేందుకు.. రైల్వే శాఖ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి రైళ్లలో కెమెరాలు బిగించి.. ఏం జరుగుతుందో తెలుసుకోనుంది. ఇంతకీ ఈ కెమెరాలు ఎక్కడ బిగిస్తారు. వాటి వల్ల ప్రయాణికుల ప్రైవసీకి భంగం కలగకుండా ఎలా చర్యలు తీసుకుంటారుభారతీయ రైల్వేలు రోజురోజుకూ సరికొత్తగా మారిపోతున్నాయి. అత్యాధునిక రైళ్లు, రైలు మార్గాల విస్తరణ, చీనాబ్ లాంటి ప్రపంచంలోనే ఎత్తైన బ్రిడ్జి నిర్మాణం, ప్రయాణికుల సౌకర్యం కోసం ఎన్నో చర్యలను రైల్వే శాఖ చేపడుతూనే ఉంది. అదే సమయంలో రైలు ప్రమాదాలను తగ్గించేందుకు.. కవచ్ లాంటి టెక్నాలజీని ప్రవేశపెట్టింది. రైల్వే ఆధునీకరణ వైపు అడుగులు పెడుతున్నప్పటికీ.. కొన్ని సమస్యలు కూడా ఉన్నాయి. రైళ్లలో దొంగతనాలు, దోపిడీలు, హత్యలు, పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వ్యక్తులు, టికెట్ లేకుండా ప్రయాణించేవారు.. ప్రయాణికులను భయాందోళనకు గురి చేస్తున్నారు. మరీ ముఖ్యంగా ఒంటరిగా ప్రయాణించే మహిళలు, యువతులు.. ఇలాంటి ఘటనలపై ఫిర్యాదులు చేయడం.. ప్రయాణికుల భద్రతకు సవాల్ విసురుతున్నాయి. ఈ నేపథ్యంలోనే రైలు ప్రయాణికుల భద్రతకు రైల్వే శాఖ చర్యలు చేపట్టింది. దేశవ్యాప్తంగా రైళ్లలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి.. భద్రతను పటిష్ఠం చేసి, ప్రయాణికులకు మెరుగైన ప్రయాణాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.10 ఏళ్లలో రైల్వే శాఖ ఎంత అప్‌డేట్ అయిందో, అత్యాధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని ఎలా దూసుకెళ్తుందో మనం చూస్తూనే ఉన్నాం. ఇప్పటికే వందే భారత్ రైళ్లు.. సూపర్ సక్సెస్ కాగా.. త్వరలోనే వందే భారత్ స్లీపర్ రైళ్లు కూడా పరుగులు పెట్టనున్నాయి. మరోవైపు.. బుల్లెట్ రైలు ప్రాజెక్టు కూడా శరవేగంగా పూర్తి చేసుకునేందుకు సిద్ధం అవుతోంది. ఈ నేపథ్యంలోనే రైల్వే వ్యవస్థలోనే మరో విప్లవాత్మక మార్పుకు సిద్ధం అవుతోంది. రైళ్లలో సీసీటీవీ కెమెరాలను అమర్చాలని కీలక నిర్ణయం తీసుకుంది. రైల్వే ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని.. ఈ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు రైల్వే శాఖ సిద్ధమైంది.

3.86 లక్షల కెమెరాలు

రైల్వే ప్రయాణికుల భద్రతను పెంచడంలో భాగంగా.. దేశంలోని అన్ని ప్యాసింజర్ కోచ్‌లు, లోకోమోటివ్‌లలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మొత్తం 74 వేల కోచ్‌లు, 15 వేల లోకోమోటివ్‌లలో ఈ కెమెరాలను అమర్చనున్నట్లు వెల్లడించింది. ఇందుకోసం సుమారు 3.86 లక్షల సీసీ కెమెరాలు అవసరం అవుతాయని తెలిపింది. ఈ ప్రతిపాదనకు కేంద్ర రైల్వే సహాయ మంత్రి రవణీత్ సింగ్ బిట్టు ఆమోదం తెలిపారు.రైల్వే మంత్రిత్వ శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం.. ప్యాసింజర్ కోచ్‌లలో సీసీటీవీ కెమెరాలను పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయగా.. అందులో మంచి ఫలితాలు రావడంతో.. దేశవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రైళ్లలో కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల.. రైలు ప్రయాణికులకు మరింత భద్రతను అందించవచ్చని సంబంధిత అధికారులు వెల్లడించారు. రైళ్లలో దుండగులు, కొన్ని ముఠాలు అమాయక ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడుతున్నాయని.. కెమెరాల ఏర్పాటుతో అలాంటి ఘటనలు తగ్గించవచ్చని రైల్వే మంత్రిత్వ శాఖ ఆశాభావం వ్యక్తం చేసింది.సాధారణంగా రైలు ప్రయాణం అంటేనే.. ఎక్కడి నుంచో ఎక్కడికి వెళ్లేవాళ్లు ఎక్కుతూ ఉంటారు. ఏ స్టేషన్‌లో ఎక్కుతారో ఏ స్టేషన్‌లో దిగుతారో పక్కవారికి అస్సలు తెలియదు. అందులో సాధారణ ప్రయాణికులతోపాటు దొంగలు, కిడ్నాప్ ముఠాలు, దోపిడీదారులు, హంతకులు, డ్రగ్స్ సేవించేవారు, ఆల్కహాల్ సేవించేవారు, పొగ తాగేవారు ఉంటారు. ఇలాంటి వాళ్ల వల్ల మిగిలిన ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయి. రాత్రివేళల్లో ప్రయాణికులు అంతా నిద్రపోతున్న సమయంలో దొంగతనాలు చేస్తారు. మెడలో ఉన్న గొలుసులు లాగేసుకుపోతారు. అడ్డగిస్తే.. హతమార్చేందుకు కూడా వెనుకాడని వారు ఉంటారు. ఇలాంటి ఘటనలను ఎంతో కొంత అడ్డుకోవడానికి ఈ సీసీటీవీల ఏర్పాటు ఉపయోగపడుతుందని రైల్వే వర్గాలు చెబుతున్నాయి.రైళ్లలో కెమెరాలు ఏర్పాటు చేస్తామని రైల్వే శాఖ చేసిన ప్రకటనతో తమ ప్రైవసీకి భంగం కలుగుతుందని కొందరు ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రయాణికుల గోప్యతకు ఎలాంటి భంగం కలగదని తేల్చి చెప్పింది. ప్రయాణికుల ప్రైవసీని దృష్టిలో పెట్టుకుని.. సీసీ కెమెరాలు ఎక్కడ ఏర్పాటు చేయాలి అనేది నిర్ణయించినట్లు తెలిపింది. బోగీ డోర్ల వద్ద ఉన్న ప్రయాణికులు రాకపోకలు సాగించే ప్రాంతంలో మాత్రమే కెమెరాలను ఏర్పాటు చేస్తామని రైల్వే మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.ప్రతి ప్యాసింజర్ కోచ్‌లో మొత్తం 4 డోమ్ టైప్ సీసీ కెమెరాలు అమర్చనున్నారు. బోగికి ఇరువైపుల ఉన్న ఎంట్రీల వద్ద రెండు చొప్పున ఏర్పాటు చేయనున్నారు. ఇక లోకోమోటివ్‌లకు మొత్తం 6 కెమెరాలు బిగించనున్నారు. ముందు, వెనుక, రెండు వైపులా ఒక్కొక్కటి చొప్పున కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. వీటితోపాటు లోకోలోని ప్రతి క్యాబ్ (ముందు,



వెనుక) ఒక డోమ్ సీసీ కెమెరా సహా 2 డెస్క్ మౌంటెడ్ మైక్రోఫోన్‌లతో అమర్చనున్నారు.రైల్వే శాఖ ఏర్పాటు చేయనున్న సీసీటీవీ కెమెరాలు అత్యాధునిక టెక్నాలజీ కలిగి ఉండనున్నాయి. హై క్వాలిటీ గల కెమెరాలు, ఇతర పరికరాలను మాత్రమే వినియోగించాలని.. రైల్వే బోర్డు సీనియర్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో.. కేంద్రమంత్రి రవణీత్ సింగ్ బిట్టు సూచించారు. రాత్రి వేళల్లో స్పష్టంగా కనిపించడమే కాకుండా.. రైలు గంటకు 100 కిలోమీటర్లకు పైగా వేగంతో వెళ్తున్నా.. కెమెరాలు రికార్డ్ అయ్యేలా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఇండియాఏఐ మిషన్‌తో కలిసి సీసీటీవీ కెమెరాల ద్వారా సేకరించిన డేటాలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఉపయోగించాలని కేంద్రమంత్రి సూచించారు. రైళ్లలో అనుమానాస్పద కదలికలను ఆటోమేటిక్‌గా గుర్తించడం, రియల్ టైమ్ హెచ్చరికలు చేయడం, ప్రయాణికుల రద్దీని విశ్లేషించడం వంటి సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఏఐ ఉపయోగపడుతుందని తెలిపారు.రైళ్లలో లక్షలాది సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం భారీ ఖర్చుతో కూడుకున్న పని అని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ మొత్తం ప్రాజెక్టుకు సుమారు రూ.8,300 కోట్ల నుంచి రూ.12,500 కోట్ల మధ్య ఖర్చవుతుందని తెలుస్తోంది. ఈ కెమెరాల ఏర్పాటులో 3.86 లక్షల సీసీటీవీలు మాత్రమే కాకుండా వాటికి సంబంధించిన పూర్తి పరికరాలు, వ్యవస్థను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అయిన డేటాను నిల్వ చేసేందుకు వ్యవస్థలు.. కమాండ్ కంట్రోల్ సెంటర్లు, వీడియో అనలిటిక్స్ సాఫ్ట్‌వేర్, సైబర్ సెక్యూరిటీ టూల్స్, వీటన్నింటి మెయింటెనెన్స్ ఉండాలి.ప్రయాణికుల భద్రత, సౌకర్యవంతమైన ప్రయాణం కోసం రైల్వే శాఖ ఎప్పటికప్పుడు ఏర్పాట్లు చేస్తూనే ఉంది. ఈ నేపథ్యంలోనే దేశవ్యాప్తంగా ఉన్న రైళ్లలో సీసీటీవీలు ఏర్పాటు చేయడం భద్రతపరంగా ప్రయాణికులకు మరింత ధైర్యం కలగనుంది. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించుకుంటూ.. ప్రయాణికుల ప్రైవసీకి భంగం కలగకుండానే రక్షణ కల్పిస్తామని రైల్వే శాఖ హామీ ఇస్తోంది. రైల్వే శాఖ తీసుకున్న ఈ నిర్ణయం.. అభినందించదగిందే కదూ!

# 16 యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ విస్తరణ

నల్గొండ, జూలై 17,

తెలంగాణ రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మరో ముఖ్యమైన అడుగు వేసింది. ఘట్కేసర్ నుంచి యాదాద్రి వరకు 33 కిలోమీటర్ల దూరంలో మల్టీ-మోడల్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ విస్తరణకు కేంద్ర రైల్వే శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టును సాధించేందుకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.100 కోట్ల నిధులను కేంద్రం విడుదల చేసింది.ఈ నిర్ణయంపై భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి రైల్వే మంత్రిత్వ శాఖకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్టు భువనగిరి ప్రజల భవిష్యత్‌కు సరికొత్త బాటలు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎప్పటి నుంచో ఈ ప్రాజెక్టు కోసం డిమాండ్ వినిపిస్తోంది. ఏడాది ఏప్రిల్ నెలలో కూడా పార్లమెంట్‌లో ఈ అంశాన్ని కాంగ్రెస్ ఎంపీలు లేవనెత్తారు. జీరో అవర్‌లో ఈ అంశాన్ని ప్రస్తావించారు. ఈ రూట్ పొడిగిస్తే యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి వెళ్లే భక్తులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వాదించారు. అప్పట్లో కాంగ్రెస్ ఎంపీలు వేసిన ప్రశ్నకు కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వివరణాత్మక సమాధానం ఇచ్చారు. కేంద్రం సహకారం పూర్తిగా ఉంటుందని అప్పుడే తెలిపారు. చెప్పినట్టుగానే ఇప్పుడు ఘట్కేసర్ నుంచి యాదాద్రి వరకు 33 కిలోమీటర్ల విస్తరణ ప్రాజెక్టును ఓకే చెప్పింది. ఈ ప్రాజెక్టుకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.100 కోట్లు మొదటి విడతగా కేటాయించింది. ఈ నిధుల విడుదలతో పాటు, భూసేకరణ, ఇతర ముందస్తు పనులు వేగవంతం చేయడానికి అవకాశం కల్పించింది. విస్తరణ రాష్ట్రంలో రైల్వే నెట్‌వర్క్‌ను బలోపేతం చేసేందుకు ఒక ముఖ్యమైన అడుగుగా పరిగణిస్తున్నారు. ఈ 33 కిలోమీటర్ల ప్రాజెక్టు ద్వారా, ఘట్కేసర్ నుంచి యాదాద్రి వరకు సుస్థిర, వేగవంతమైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. ఈ మార్గం ప్రధానంగా యాదాద్రి దేవాలయానికి వెళ్లే లక్షల మంది భక్తులకు, సమీప ప్రాంతాల నుంచి నగరానికి వచ్చే ప్రజలకు ఎంతో ఉపయోగపడనుంది. ఈ ప్రాజెక్టు పూర్తైన తర్వాత, రోడ్డు రవాణా ఒత్తిడిని తగ్గిస్తుంది. ఈ ప్రాజెక్టు సమీప గ్రామాల్లోని ఆర్థిక వ్యవస్థను పుంజుకునేలా చేసి, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది. ఈ మార్గం నిర్మాణం కేవలం రవాణా సౌకర్యం మాత్రమే కాదు, రాష్ట్రంలో పర్యాటక రంగానికి కూడా కొత్త ఊపిరి పోసే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టును 2016-17 ఆర్థిక సంవత్సరంలో రూ. 330 కోట్లతో ప్రతిపాదించినప్పటికీ.. నిధుల కేటాయింపులో జాప్యం కారణంగా పనులు ఆలస్యమయ్యాయి. ప్రస్తుతం మొత్తం వ్యయం రూ. 464 కోట్లకు చేరగా.. ఈ పనులను కేంద్ర ప్రభుత్వమే పూర్తిస్థాయిలో చేపట్టనుంది. రైల్వే అధికారుల అంచనా ప్రకారం రెండేళ్లలోపు ఈ పనులు పూర్తవుతాయిఎంఎంటీఎస్ అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుంచి యాదాద్రికి ప్రయాణం గణనీయంగా సులభతరం అవుతుంది. కేవలం రూ. 20 టిక్కెట్‌తో సుమారు గంటలోపే యాదాద్రి ఆలయానికి చేరుకునే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. యాదాద్రి, జనగామ జిల్లా ప్రజలు సులువుగా హైదరాబాద్‌కు చేరుకోవచ్చు. కాగా, జనగామ వరకు ఎంఎంటీఎస్ పొడిగింపునకు మరోమారు కేంద్రంతో చర్చిస్తానని ఎంపీ చామల వెల్లడించారు. ప్రస్తుతం మౌలాలి నుంచి ఘట్‌కేసర్ వరకు 21 కిలోమీటర్ల మేర కొత్తగా రెండు ఎంఎంటీఎస్ లైన్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఘట్‌కేసర్ నుంచి మరో 33 కిలోమీటర్ల మేర కొత్త లైను వేస్తే యాదాద్రి కనెక్టివిటీ పూర్తి అవుతుందని చెప్పారు.

# ఫారెస్ట్ కమిటీల ఏర్పాటు...

హైదరాబాద్, జూలై 17

తెలంగాణలో అటవీ విస్తీర్ణం ఏటా తగ్గుతూ వస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 27,688 చ.కి.మీ. అటవీ విస్తీర్ణమే ఉందని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఇది రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో 24.69 శాతం మాత్రమే. ఇటీవల విడుదలైన ఫారెస్ట్ సర్వే రిపోర్ట్‌లో 2021 2023 మధ్య దాదాపు 100.42 చ.కి.మీ. అటవీ భూమి తగ్గినట్టు వెల్లడైంది. దీంతో అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం అటవీ విస్తీర్ణం పెంచాలని నిర్ణయించింది.ఓ వైపు వన మహోత్సవంలో భాగంగా చెట్ల పెంపకం చేపడుతూనే.. వాటి సంరక్షణకు కావాల్సిన చర్యల పై ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ఒక కమిటీని కూడా నియమిందింది. దేశవ్యాప్తంగా అటవీ భూముల పరిరక్షణ కోసం సుప్రీంకోర్టు ఇదివరకే పలు మార్గదర్శకాలను జారీ చేసింది. అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు భూముల గుర్తింపు కోసం కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పీసీసీఎఫ్) డాక్టర్ సీ సువర్ణ చైరపర్సన్‌గా ఆరుగురు సభ్యులతో తాజాగా కమిటీని ఏర్పాటు చేసింది.ఈ కమిటీలో వైల్డ్‌లైఫ్ ఎక్స్‌పర్ట్స్, రిటైర్డ్ డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శంకరన్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ (ఎన్ఆర్ఎస్ఏ) చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ ప్రతినిధి, డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మాధవరావు, ఖమ్మం, రాజన్న జిల్లా అటవీశాఖ అధికారులను సభ్యులుగా నియమించింది. ఈ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అటవీ, అటవియేతర ప్రభుత్వ భూములను గుర్తించనుంది. ఒకవేళ ప్రభుత్వ భూము ల్లో చెట్లు, పొదలు ఉంటే దాన్ని డీమ్డ్ ఫారెస్ట్‌గా పేర్కొనుంది.అటవీ భూములను గుర్తించి, వాటిని డాక్యుమెంట్ చేయనుంది. రెవెన్యూ, అటవీ శాఖల అధికారుల సమన్వయంతో జాయింట్ సర్వేలు చేపట్టనుంది. అటవీ భూముల అక్రమణలను గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకోకున్నారు. అటవీ భూములను రియల్ ఎస్టేట్, మైనింగ్, ఇతర కార్యకలాపాల కోసం దుర్వినియోగం చేయకుండా, పోరంబోకు, రెవెన్యూ, దేవాదాయం, ఇతర ప్రభుత్వ భూములకు రక్షణగా ఈ కమిటీ రిపోర్ట్ నిలుస్తుందని సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు.అటవీ ప్రాంతంగా పరిగణించిన భూములు, అటవీ లక్షణాలు కలిగిన ప్రాంతం, అటవీ బయట ఉన్న భూములను గుర్తించడానికి ప్రభు త్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించింది. ఇలాంటి భూమి ఎవరి ఆధీనంలో ఉన్నా.. వాటిని అటవీ భూముల జాబితాలో చేర్చాలని ప్రభుత్వం భావిస్తోంది.

# టీచర్ల రేషనలైజేషన్ పై గురి...

# నచ్చిన చోటికి సర్దుబాటు చేస్తే నజరానా

మహబూబ్ నగర్ జూలై 17

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పదేపదే చెప్తూ వస్తున్నాయి. కానీ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు మాత్రం విద్యార్థులకు విద్యానందించడం మిన హా మిగతా అన్ని వ్యాపారాలోనూ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని బాహాటంగా విమర్శ లు వ్యక్తం అవుతున్నాయి.రియల్ ఎస్టేట్, చి ట్టీలు, బెట్టింగ్ యాప్స్ ప్రమోట్, షేర్ మార్కెట్లలో పెట్టుబడులు, ఇతర ప్రైవేటు పాఠశా లలు కళాశాల నిర్వహణ వంటి వాటిపై శ్రద్ధ చూపుతూ వ్యాపార సామ్రాజ్యం ఏర్పాటుకు శ్రద్ధ చూపుతున్నారని చర్చ జరుగుతుంది. అందుకు పాఠశాలకు ఇలా వెళ్ళామా అలా వచ్చామా అన్నట్లుగా నివాసగృహానికి అతి చేరువలో పాఠశాల ఉండే విధంగా సర్దుబాటు ప్రక్రియను అనుకూలంగా మలుచుకుంటున్నారని విమర్శలు ఉన్నాయి.

గత ప్రభు త్వంలో ఉపాధ్యాయులు విద్యార్థుల లేని పాఠశాలలను మూసేయడంతో ఆ ప్రాంతంలో విద్యార్థులు పూర్తిగా నష్టపోతారని భావించి ఈ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి మూతబడ్డ పాఠశాలను కూడా తెరిపించింది. కాగా ఆయా పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య కు ఆధారంగా ఉపాధ్యాయులను ఏర్పాటు చేయాల్సి ఉంది. విద్యార్థుల సంఖ్య కనుగొనగా ఉపాధ్యాయుల సంఖ్య తగ్గినచోట ఎ క్కువగా ఉన్న ఉపాధ్యాయులను సర్దుబాటు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది.దీనిని ఆసరాగా చేసుకొని డుమ్మా కొట్టే పంతులు ముందు వరుసలోకొచ్చి త మకు అనుకూలమైన పాఠశాలకు సర్దుబాటు చేయాలని రాజకీయ ఉపాధ్యాయ సం ఘాల నేతల ఇంటి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే అదునుగా భావించిన ఓ డుమ్మా టీచర్ డీఈఓ కార్యాలయాల కేంద్రంగా తప్పుడు సర్దుబాటుకు రాచ మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు విమర్శలు గుప్పుమంటున్నాయి. అందుకు ఒక్కో సర్దుబాటుకు టీచర్ నుండి సుమారు 30 నుండి 50 వేల వరకు వసూళ్లు కూడా చేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.గతంలో సర్దుబాటు చేసిన ఉపాధ్యాయులు సొంత స్థానాలకు రాకముందే మరికొంత మందిని నిబంధనలకు విరుద్ధంగా వారికి అనుకూలమైన పాఠశాలలకు సర్దుబాటు చే స్తూ ఉత్తర్వులివ్వడం చర్చకు దారితేస్తోంది. సర్దుబాటు చేసే ప్రక్రియలో జూనియర్ టీచర్లకు అవకాశం ఇవ్వాల్సి ఉండగా ప్రధానో పాధ్యాయులను పంపడం విశేషం. జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య ఆధారంగా సబ్జెక్టుల వారి గా క్రోడీకరించి సర్దుబాటు చేయాల్సి ఉన్నా రాజకీయ ఒత్తిళ్ల కారణంగా కొంతమందిని ఇప్పటికే సర్దుబాటు చేయడంతో సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయిదీంతో అం తకుముందు పనిచేసిన పాఠశాల విద్యార్థు లు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయా ఉపాధ్యాయ సంఘాల నేతలు విద్యార్థి సంఘాల నేతలు, విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. మరి కొంతమంది ఉపాధ్యా యులు కక్కుర్తి పడి ఆరోగ్యంగా ఉన్నప్పటికీ అనారోగ్యంగా ఉన్నట్లు తప్పుడు ధృవపత్రాలు కూడా సృష్టించి సర్దుబాటుకు లైన్ క్లియర్ చేసుకుంటున్నట్లు విమర్శలు ఉన్నా యి. రియల్ ఎస్టేట్ ఇతర వ్యాపారాలు కొనసాగించడం కోసం అనుకూలమైన స్థానాల కు మార్పిడి కోసం ఈ దుస్సాహసాలకు ఒడిగడుతున్నట్లు విమర్శలు ఉన్నాయి.మరి కొంతమంది టీచర్లు మరీ బద్ధకం ప్రదర్శి స్తూ ఆర్టీసీ బస్సు సౌకర్యం, హైదరాబాద్ వంటి నగరాలకు దగ్గరగా ఉన్న పాఠశాలకే వెళ్తామనే ధోరణిలో ప్రవర్తిస్తున్నారని చర్చ జరుగుతుంది. ఏజెన్సీ ప్రాంతాలు తాండ గ్రామాల్లో ఉన్న పాఠశాలలకు మాత్రం తర చూ ఆయా ఉపాధ్యాయులు డుమ్మా కొడుతూనే ఉన్నారని అయినా సంబంధిత పర్యవే క్షణ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పెద్దకొత్తపల్లి మండలం గోవిందాయ పల్లి ప్రైమరీ స్కూల్ టీచర్ వంగూరు మం డలం ఎల్లమ్మ రంగాపూర్ పాఠశాలకు సర్దుబాటు సాకుతో బదిలీపై వెళ్లారు. పెద్దకొ త్తపల్లి మండలంలో పనిచేసే టీచర్ తెలకపల్లి మండలం లక్నారం గ్రామానికి బదిలీ అయ్యారు.తాడూరు మండలం ఇంద్రకల్ గ్రా మం నుండి వెల్దండ మండలానికి ఒకరు, కోడేరు మండలం పస్పుల గ్రామం నుండి హిందీ టీచర్ నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు, అచ్చంపేట జిల్లా పరిషత్ బాలికల పాఠశాల నుండి ఇంగ్లీష్ టీచర్ నాగర్ కర్నూల్ జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలకు, సాతాపూర్ ప్రాథమిక పాఠశాల నుండి నాగర్ కర్నూల్ సంజయ్ నగర్ ప్రాథమిక పాఠశాలకు, కోడేరు మండలం ఎత్తం పాఠశాల నుండి ఓ పీఈటి వెల్దండ మండలంలోని పాఠశాలకు, బలాన్పల్లి నుండి చర్ల ఇటిక్యాల వంటి అనుకూల పాఠశాలలకు సర్దుబాటు సాకుతో బదిలీ అయ్యారు.వీటితోపాటు అచ్చంపేట మండలం చెన్నారం గ్రామంలోని పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ఎంఈఓ కార్యాలయానికే పరి మితమయ్యాడని ప్రచారంలో ఉంది, కిష్ట తండాలో పనిచేయాల్సిన ఓ టీచర్ రియల్ ఎస్టేట్ వ్యాపారంలోనే శ్రద్ధ చూపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి, చేదురుభాయ్ తండాలోని ఓ టీచర్ గత నాలుగేళ్లుగా రోడ్డు ప్రమాదంలో గాయపడి మంచానికే పరిమితం కాగా ఇప్పటికీ ఆ పాఠశాలలో విధు లు నిర్వర్తిస్తున్నట్లు రికార్డులు నమోదు కావ డం వెనక ఆంతర్యం ఏంటని సర్వత్ర ప్రశ్న లు వ్యక్తమవుతున్నాయి.జటప్రోలు గ్రామ పాఠశాలకు ఫిజికల్ సైన్స్ టీచర్ అప్పుడప్పుడు విధుల్లో చేరుతున్నట్లు రికార్డులు నమోదు చేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పేరుతో డిఈవో కార్యాలయానికే పరిమితమై తెర వెనుక డుమ్మా టీచర్లకు అక్రమ డిప్యూటేషన్లు చేస్తున్నట్లు ఆరోపణలు ఉ న్నాయి.ఇలాంటి బడి దొంగలు నేటికీ బడికి వెళ్లకుండానే నెల నెలా జీతం తీసుకుంటూ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

## పోస్టాఫీసుల వద్ద మహిళలు క్యూ...

వరంగల్, జూలై 17

నేటి సమాజంలో అబద్ధపు ప్రచారాలు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయని, దీనివల్ల అనేక అనర్థాలు జరుగుతున్నాయని ఈ కథనం వివరిస్తుంది. తెలంగాణలోని మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2500 పోస్టాఫీసు ఖాతా ద్వారానే జమ చేస్తారనే తప్పుడు వార్త హనుమకొండ జిల్లాలో కలకలం రేపింది. ప్రభుత్వం నుండి అధికారిక ప్రకటన రాకముందే మహిళలు పోస్టాఫీసుల వద్ద బారులు తీరారు. ఈ ప్రచారం ప్రజలను అయోమయానికి గురిచేసింది. దీనిపై పోస్టాఫీస్ అధికారిని వివరణ కోరగా ఏమన్నారో తెలుసా..నేటి సమాజంలో నిజం కంటే అబద్ధాలు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియా వాడకం ఎక్కువ అవ్వడం వల్ల.. ఆధారాలు లేని వార్తలు, పుకార్లు క్షణాల్లో ప్రజల్లోకి వెళ్లిపోతున్నాయి. దీనివల్ల లాభాల కంటే కూడా అనర్థాలే ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ప్రజలు వాస్తవాలను నిర్ధారించుకోకుండానే నమ్మేసి, తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారు. కొన్నిసార్లు ఈ ప్రచారాలు వ్యక్తుల జీవితాలపై, సామాజిక సామరస్యంపై, చివరకు ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. విశ్వసనీయత కోల్పోవడం, అనవసర భయాందోళనలు, ఆర్థిక నష్టాలు వంటివి అబద్ధ ప్రచారం వల్ల జరిగే కొన్ని ప్రధాన అనర్థాలుగా చెప్పుకోవచ్చు.ఇందుకు తాజా ఉదాహరణగా.. తెలంగాణలోని మహాలక్ష్మి పథకంకు సంబంధించి జరిగిన ఒక ప్రచారం ప్రజలను అయోమయానికి గురిచేసింది. మహాలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన మహిళలకు ప్రతినెలా రూ.2500 ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. అయితే.. పోస్టాఫీస్‌లో ఖాతా ఉంటేనే రూ.2500 జమ చేస్తారని ఒక అవాస్తవ ప్రచారం విస్తృతంగా సాగింది. ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేకపోయినా.. ఈ పుకారు నిజమని నమ్మి, హనుమకొండ జిల్లాలోని మహిళలు గత వారం రోజుల నుంచి పోస్టాఫీసుల వద్ద భారీగా క్యూ కట్టారు.కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారెంటీలలో 'మహాలక్ష్మి పథకం' ఒకటి. దీని కింద ప్రతినెలా అర్హులైన మహిళలకు రూ.2500 ఆర్థిక సహాయం అందించాలని ప్రతిపాదించింది. ఇంకా ఈ పథకానికి సంబంధించి విధివిధానాలు ఇంకా ఖరారు కాలేదు.. రూ.2500 చెల్లింపు ప్రక్రియ ఇంకా ప్రారంభం కానప్పటికీ.. దానిపై వచ్చిన తప్పుడు ప్రచారం మహిళలను పోస్టాఫీసుల వైపు పరుగులు తీయించింది.హనుమకొండలో బాలింతలు, వృద్ధులు సైతం గంటల తరబడి ఎండలో వేచి ఉండి ఖాతాలు తీసుకున్నారు. దీనిపై తపాలా కార్యాలయ అధికారిని వివరణ కోరగా.. ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి అధికారిక సమాచారం రాలేదని స్పష్టం చేశారు. పోస్టాఫీసు ఖాతా సాధారణంగా అందరికీ ప్రయోజనకరమైనదే కాబట్టి.. వచ్చిన వారికి ఖాతాలు తెరుస్తున్నామని తెలిపారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకం ఎంతో ప్రతిష్టాత్మకం అయినది. దీనిలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అందిస్తుంది. ఈ పథకం 2023 డిసెంబర్ 9న ప్రారంభమై, లక్షలాది మంది మహిళలకు ప్రయోజనం చేకూరుస్తోంది. దీంతో పాటు.. అర్హులైన రేషన్ కార్డుదారులు, గృహ జ్యోతి పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారికి రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించే పథకం ఇది. వీటితో పాటు.. ప్రతినెలా రూ.2500 ఆర్థిక సహాయం అందించే పథకం కూడా ఉంది. అయితే ఇది ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో అమలులోకి రాలేదు. దీనిపై ప్రభుత్వం త్వరలోనే స్పష్టమైన మార్గదర్శకాలు, విధివిధానాలను ప్రకటించాల్సి ఉంది.

## అమర్నాథ్ యాత్రకు తాత్కాలిక విరామం

న్యూఢిల్లీ భారీ వర్షాల కారణంగా అమర్నాథ్ యాత్రకు ఇవాళ బ్రేక్ పడింది. ఏడఐలోని పహల్గామ్, బల్తాల్ బేస్ క్యాంప్స్ వద్దే యాత్రికులను అధికారులు నిలిపేశారు. ట్రాక్స్ మెయింటెనెన్స్ వర్క్ చేయాల్సి ఉందన్నారు. అయితే ఇప్పటికే పంచతరణీ క్యాంప్ వద్దకు చేరుకున్న వారిని అనుమతిస్తున్నారు. రేపటి నుంచి యాత్ర యథావిధిగా సాగే అవకాశముందని చెప్పారు. కాగా ఇప్పటివరకు 2.47 లక్షల మంది భక్తులు అమరనాథుడిని దర్శించుకున్నారు.

## రాయుడు హత్యకేసులో ఎలాంటి సంబంధం లేదుబొజ్జల సుధీర్

తిరుమలతిరుమలలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసారు. దేవుని సన్నిధిలో నిజం చెప్తున్నా. రాయుడు హత్య, వినుత విషయంలో నాకు ఎలాంటి సంబంధం లేదు . రాజకీయ కోణంలో నాపై వైసీపీ తీవ్ర అభాండాలు వేస్తోందని అన్నారు. దేవుని సాక్షిగా, కుటుంబం సాక్షిగా రాయుడు హత్య విషయంలో ఎలాంటి సంబంధం లేదని అన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖ సినీ నిర్మాత డివివి దానయ్య

తిరుమలప్రముఖ సినీ నిర్మాత డివివి దానయ్య గురువారం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. దానయ్య మాట్లాడుతూ 24 వ తేదీ హరిహర వీరమల్లు సినిమా విడుదల కానుంది. పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా విజయవంతం కావాలని శ్రీవారిని కోరుకున్న . సెప్టెంబర్ 25 తేదీ మా ఓజీ సినిమా విడుదల కానున్నట్టు తెలిపారు . ఓజీ సినిమా భారీ విజయాన్ని సాధించాలని కోరుకున్నని అన్నారు.

# 17 తెలంగాణలో స్థానిక సంస్థల సంఖ్య ఖరారు

హైదరాబాద్, జూలై 17

రాష్ట్రంలోని జెడ్పీ, ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ స్థానాలపై తెలంగాణ ప్రభుత్వం ప్రకటన చేసింది. జడ్పీలు 31, ఎంపీపీలు 566, జడ్పీటీసీలు 566, ఎంపీటీసీలు 5,773, గ్రామపంచాయతీలు 12,778, వార్డులు లక్షా 12 వేలు ఉన్నట్లు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను బుధవారం ఖరారు చేసింది. రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు, 566 ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు.. 5,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు వెల్లడించింది.రాష్ట్రంలో మొత్తం 12,778 గ్రామ పంచాయతీలు ఉండగా? 1.12 లక్షల వార్డులు ఉన్నట్లు ప్రభుత్వం వివరించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో వీటిపై ప్రకటన చేసింది.మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధం కావాలని పంచాయతీరాజ్ శాఖ సిబ్బందిని తెలంగాణ ప్రభుత్వం ఆదేశించింది. ఎన్నికలకు అవసరమయ్యే సామాగ్రి అందుబాటులో ఉంచుకోవాలని సూచించింది.

ఏర్పాట్లు ముమ్మరం

తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధమవుతోంది. ఓవైపు ప్రభుత్వం వేగంగా అడుగులు ముందుకువేస్తుండగా? మరోవైపు ఏర్పాట్ల ప్రక్రియపై ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘం పర్యవేక్షిస్తోంది. ఇప్పటికే సిబ్బందికి శిక్షణ ప్రక్రియను కూడా పూర్తి చేసింది. ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన వెంటనే? షెడ్యూల్ విడుదల చేసేందుకు సిద్ధమైంది.రాష్ట్ర ఏర్పాటు తర్వాత తొలిసారిగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ? ఈసారి పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకునే పనిలో పడింది. అయితే అధికారంలోకి రాకముందు నుంచే బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తెరపైకి తీసుకొచ్చిన ఆ పార్టీ?. కామారెడ్డిలో డిక్లరేషన్ కూడా చేసింది. కులగణన, బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీల రిజర్వేషన్లను పెంచుతామని ప్రకటించింది. ఇందుకు అనుగుణంగా?. అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ కులగణన చేపట్టింది. డెడికేషన్ కమిషన్ కూడా ఏర్పాటు చేసింది. అసెంబ్లీలో తీర్మానం కూడా చేసింది. ఈ తీర్మానాన్ని కేంద్రానికి కూడా పంపింది.కేబినెట్ భేటీలో కీలక నిర్ణయం తీసుకున్నారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ఆర్డినెన్స్ జారీకి కేబినెట్ నిర్ణయించింది. అయితే శాసనసభ, మండలిలను ప్రొరోగ్ చేయకుండా ఆర్డినెన్స్ తీసుకురావడానికి నిబంధనలు అంగీకరించవు. ఈ నేపథ్యంలో?. శాసనసభ, మండలిలను ప్రొరోగ్ చేస్తూ గవర్నర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో త్వరలోనే ఆర్డినెన్స్ జారీ అయ్యే అవకాశం ఉంటుంది.రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్ ఆధారంగా? స్థానిక ఎన్నికల ప్రక్రియ మరింత వేగవంతమవుతుంది. ఆ వెంటనే రిజర్వేషన్లపై ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశం ఉంటుంది. పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్ లకు సంబంధించిన రిజర్వేషన్లు ఖరారవుతాయి. అయితే గతంలో ఉన్న రిజర్వేషన్లే అమల్లో ఉంటాయా?? లేక ఏమైనా మార్పులు ఉంటాయా?? అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది.

బీసీ రిజర్వేషన్ల పెంపుపై ఇచ్చే ఆర్డినెన్స్ నిలబడుతుందా అన్న చర్చ గట్టిగా తెరపైకి వస్తోంది. సుప్రీంకోర్టు తీర్పు మేరకు 50 శాతం రిజర్వేషన్లు దాటవద్దనే నిబంధనలు స్పష్టంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ సర్కార్ తీసుకువచ్చే ఆర్డినెన్స్ పై అనేక అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కోర్టుల ముందుకు ఈ ఆర్డినెన్స్ నిలబడవనే విశ్లేషణలు తెరపైకి వస్తున్నాయి. బీసీల రిజర్వేషన్ల పెంపు బిల్లులను 9వ షెడ్యూల్ చేర్చి? పార్లమెంటు ఆమోదం పొందే దిశగా ముందుకెళ్తే తప్పు? రిజ్వేషన్ల పెంపు సాధ్యం కాదని పలువురు చెబుతున్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉంది. ఈ నేపథ్యంలో ఇదే బిల్లుకు సంబంధించి ఆర్డినెన్స్ ఇవ్వొచ్చా అన్న చర్చ కూడా తెరపైకి వస్తోంది.ప్రస్తుత గణాంకాల ప్రకారం రాష్ట్రంలో 12,777 గ్రామ పంచాయతీలున్నాయి. 5,982 మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు, 585 జడ్పీటీసీ స్థానాలు ఉండగా? వీటన్నింటికి ఎన్నికలు జరగాల్సి ఉంది. ఆర్డినెన్స్ జారీ తర్వాత? ఎన్నికల ప్రక్రియ వేగవంతమయ్యే అవకాశం ఉంటుంది. మరోవైపు సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఒక వేళ ఆర్డినెన్స్ జారీపై న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తుతే?. ప్రభుత్వం ఎలా ముందుకెళ్తోందనేది కూడా చర్చనీయాంశంగా మారింది?!రాష్ట్ర ఏర్పాటు తర్వాత తొలిసారిగా అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీ? ఈసారి పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోనుంది. క్షేత్రస్థాయిలో ఉన్న నేతలు కూడా?. పార్టీ గెలుపు కోసం కృషి చేసే దిశగా అడుగులు వేసే పనిలో ఉన్నారు. హస్తం జెండా ఎగరవేయటమే లక్ష్యంగా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు పావులు కదిపేస్తున్నారు. షెడ్యూల్ వచ్చే నాటికే గ్రౌండ్ క్లియర్ గా ఉండాలని కాంగ్రెస్ అధినాయకత్వం భావిస్తోంది. ఇక అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకతను అనుకూలంగా మలుచుకోని స్థానిక పోరులో సత్తా చాటాలని బీఆర్ఎస్ తో పాటు బీజేపీ చూస్తున్నాయి.రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని ఆశావాహులు పావులు కదిపేస్తున్నారు. రిజర్వేషన్ల ఖరారుపై స్పష్టత రాగానే? మరింత దూసుకెళ్లాలని భావిస్తున్నారు. చాలా రోజులుగా గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు. గెలుపు కోసం అవసరమైన అన్ని మార్గాలను అన్వేషిస్తున్నారు. ఈసీ నుంచి ప్రకటన వెలువడితే? పల్లెల్లో పొలిటికల్ హీట్ మరింత పెరగనుంది.రాష్రంలోని గ్రామపంచాయతీల్లోని సర్పంచ్ లో పదవీ కాలం గతేడాది జనవరి 31వతో ముగిసింది. ఆ తర్వాత నుంచి గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. 2024 జూన్ మాసంలోనే ఎంపీటీసీలు, జడ్పీటీసీల పదవీ కాలం కూడా ముగిసింది. ఈ స్థానాలకు కూడా ఎన్నికలు జరగాల్సి ఉంది. పదవీకాలం ముగిసిన తర్వాత వెంటనే నిర్వహించే అవకాశం ఉన్నప్పటికీ? ఆ తర్వాత సార్వత్రిక ఎన్నికలు రావడంతో ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఆ తర్వాత కుల గణన కార్యక్రమం చేపట్టడంతో ఆలస్యమైంది.=

## శ్రీధర్ ఆస్తుల చిట్టా... చాంతాడంతా...

హైదరాబాద్, జూలై 16

నీటిపారుదల శాఖలో రిటైర్డ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ మురళీధరరావును అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేశారు. నిన్న ఏసీబీ అధికారులు పదిచోట్ల ఏకకాలంలో సోదాలు జరిపారు. ఆదాయానికి మించిన ఆస్తులున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో హైదరాబాద్, కరీంనగర్, జహీరాబాద్ ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూశాయి. కోట్లాది రూపాయల అక్రమార్జన బయటపడిందని ఏసీబీ అధికారులు చెబుతున్నారు. మురళీధరరావును అరెస్ట్ చేసి న్యాయమూర్తి ఎదుట హాజరు పర్చి జైలుకు పంపారు. ఆయనను కస్టడీలోకి తీసుకుని మరింత విచారించే అవకాశముందని ఏసీబీ అధికారులు చెబుతున్నారు. మురళీధరరావు ఆస్తులు చూస్తే కళ్లు తిరగాల్సిందే. ఆయన ఆస్తుల విలువ నాలుగు వందల కోట్ల రూపాయలకు పైగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు. హైదరాబాద్ లో విలువైన భూములు, ఇంటి స్థలాలలతో పాటు పవర్ ప్రాజెక్టు, ఖరీదైన ఫ్లాట్లు, ఇంటి స్థలాలు, విల్లాతో పాటు బంగారం, వెండి ఆభరణాలను ఉన్నట్లు కనుగొన్నారు. ఇక బ్యాంకు లాకర్లను కూడా తెరవాల్సి ఉంది. అది తెరిస్తే ఇంకా ఎన్ని ఆస్తులు బయటపడతాయోనంటున్నారు. హైదరాబాద్ లోని మోకిలాలో 6,500 చదరపు గజం స్థలం ఉంది. అలాగే హైదరాబాద్ శివార్లలో పదకొండు ఎకరాల సాగు భూమి కూడా ఉంది. జహీరాబాద్ లో టూ కేవీ సోలార్ పవర్ ప్రాజెక్టును కూడా మనోడు నిర్వహిస్తున్నాడు.. దీంతో పాటు బంజారాహిల్స్, యూసఫ్ గూడ, కోకపేట, బేగంపేట్లో నాలుగు ఫ్లాట్లు, నాలుగు ఇళ్లస్థలాలను ఉన్నట్లు సోదాల్లో ఏసీబీ అధికారులు కనుగొన్నారు.వరంగల్, కోదాడా ప్రాంతంలోనూ అపార్ట్ మెంట్లతో పాటు కొండాపూర్ లోని ఖరీదైన విల్లా ఉంది. అయితే లాకర్ ఓపెన్ చేస్తే మరిన్ని ఆస్తులు బయటపడే అవకాశముందని భావిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసిన మురళీధరరావు ఈఎన్సీగా చేసి రిటైర్ అయ్యారు. పదమూడేళ్ల పాటు నీటిపారుదల శాఖలో పనిచేసిన మురళీధరరావు ఆస్తులు మరెన్ని బయటపడతాయన్నది చూడాల్సి ఉంది. ఈ దాడుల్లో కీలక పత్రాలను కూడా ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మురళీధరరావు అన్ని ఆస్తులు అక్రమార్జనతో కొనుగోలు చేసినట్లు ఏసీబీ డీజీ విజయకుమార్ తెలిపారు. అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు.

## బాలికలలో మేధాశక్తిని పెంపొందించడమే లక్ష్యం.

### వాయిస్ ఫోర్ సంస్థ ఫీల్డ్ కో-ఆర్డినేటర్ అనుష్క యాదవ్....

జమ్మికుంట,

బాలికలలో మేధాశక్తిని పెంపొందించడమే వాయిస్-4 సంస్థ లక్ష్యమని ఫీల్డ్ కో-ఆర్డినేటర్ అనుష్క యాదవ్, తెలిపారు. జమ్మికుంట టీ జీ ఎమ్ ఆర్ ఈ ఐ యస్ బాలికల పాఠశాలలో వాయిస్ ఫోర్ సంస్థ ఫౌండర్ అనూష భరద్వాజ్, ఆధ్వర్యంలో హర్ వాయిస్ పరిచేయ్ కార్యక్రమంలో భాగంగా జులై నెల 10 నుండి 19వ తేదీ వరకు 7, 8, 9 తరగతుల 145 మంది బాలికలకు మెలుకువలు, నడవడిక, సమాజంలో ఏ విధంగా ఉండాలి అనే దానిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఫీల్డ్ కో-ఆర్డినేటర్ తెలిపారు. మనల్ని మనం ఎలా రక్షించుకోవాలని, మేధాశక్తిని ఏ విధంగా మెరుగుపరుచుకోవాలి అనే దానిపై విద్యార్థులకు అవగాహన చేయడం జరిగిందని ఎఫ్ సి పేర్కొన్నారు, అన్ని రంగాల్లో బాలికలు ముందంజలో ఉండాలనే ఉద్దేశంతో ఈ వాయిస్-4 సంస్థ అనేక రూపాలలో కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నట్లు ఫీల్డ్ కోఆర్డినేటర్ తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, కౌన్సిల్ సభ్యులు తదితరులు ఉన్నారు..

## శాంతిభద్రతల కు విఘాతం కలిగించాలని జగన్, సైకోల కుట్రలు

విజయవాడకృష్ణా జిల్లాలో ఉన్న సైకోలు పేర్ని నాని, కొడాలి నాని, వల్లభనేని వంశీ, జోగి రమేష్ లతో జగన్ మాట్లాడిస్తున్నాడని టిడిపి నేత బుద్దా వెంకన్న ఆరోపించారు. చంద్రబాబు కృషి వల్ల ఎపి అనేక మంది పెట్టుబడి దారులు వస్తున్నారు. పరిశ్రమలు ఏర్పాటు కోసం చాలా మంది ప్రభుత్వం పై నమ్మకం తో వచ్చారు. ఈ పరిస్థితుల్లో వంశీ నివాసంలో వారంతా కలిసి రాష్ట్రం లో అల్లర్లు చేసేందుకు కుట్రలు చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే పెట్టుబడులు రావని నీచంగా వైసిపి సైకోలు ఆలోచన చేస్తున్నారు. పేర్ని నాని విశ్వాసం లేని కుక్క. రేషన్ బియ్యం బొక్కేసింది నిజం కాదా, స్థలాలను కబ్జా చేసింది వాస్తవం కాదా. నాడు నా భార్య ను అరెస్టు చేయకుండా చంద్రబాబు ఆపారని చెప్పిన నువ్వే. ఇప్పుడు జగన్ డైరెక్షన్ లో నీచంగా మాట్లాడతావా. దసరా ఉత్సవాల సమయంలో పులి వేషగాళ్లు తరహాలో ఇప్పుడు వ్యవహరిస్తున్నారు. జనాల వద్ద మామూళ్లు వసూళ్లు చేసికోట్లాది రూపాయలు దోచుకున్న వ్యక్తులు మీరు. కొడాలి నాని ఇంట్లో సామాన్లు మొత్తం చెడిపోయాయని వాళ్లే చెప్పారు. వంశీ ఇప్పటికే ఆస్పత్రి చుట్టూ తిరుగుతున్నాడు. రాత్రి సైగ చేయాలా... రప్పా రప్పా అంటారా. మీకు సిగ్గు శరం ఏమాత్రం ఉన్నాయా. మా నాయకుడు అరగంట సమయం ఇస్తే మీ సంగతి ఏమిటో తేలుస్తామని అన్నారు. మీ అరాచకాలను అడ్డుకుని ధైర్యం గా నిలబడ్డ వ్యక్తులం మేము. మీలాగా డబ్బులు పుచ్చుకుని నోరు పారేసుకునే వాళ్లం కాదు. మా నాయకుడి కోసం మా ప్రాణాలు అయినా ఇస్తాం. ఏరా పేర్ని నానీ...లోకేష్ బాబును ఏరా అంటావా. ఇంకొక సారి చంద్రబాబు, లోకేష్ లను అవమానంగా మాట్లాడితే సహించేది లేదు. జగన్ ఇప్పుడు బిసిల మీద కపట ప్రేమ చూపుతున్నాడు. మాచర్ల లో నా మీద దాడి జరిగితే అప్పుడు బీసిలు గుర్తు లేదా. నా పై దాడి చేసిన తురకా కిషోర్ కు మున్సిపల్ ఛైర్మన్ ఇచ్చావు. చంద్రయ్య ను దారుణంగా చంపితే హంతకులను అరెస్టు చేయలేదే. ఇప్పుడు నువ్వా బీసీ లకల గురించి మాట్లాడేది. డిజిపి ఆధ్వర్యంలో ఎపి లోలా అండ్ ఆర్డర్ సక్రమంగా నడుస్తుంది. అటువంటి వ్యక్తి ని డాన్ అంటావా. పిఎస్సార్ ఆంజనేయులు అరాచకాలు నీకు కనిపించ లేదా అని ప్రశ్నించారు.ఉండవల్లికి పిఎస్సార్ మంచోడు అంట.. ఎలా మంచోడో చెప్పాలి. చంద్రబాబు ఇంటి మీదకు వచ్చిన జోగి రమేష్ కి మంత్రి పదవి ఇచ్చావు. అడ్డుకున్న మామీద కేసులు పెట్టావు. 175 నావే అంటే...ప్రజలు కేవలం 11 సీట్లు ఇచ్చారు. ఇప్పుడు నీ సభలకు వచ్చేది కేవలం పిల్ల సైకోలు మాత్రమే. ప్రజలు ఎవ్వరూ నీ ముఖం చూడటానికి కూడా ఇష్ట పడటం లేదు. నీ ఇంట్లోకి బిసి, ఎస్సీ, ఎస్టీలను ఎప్పుడైనా రానిచ్చావా . రాష్ట్రం శాంతిభద్రతల కు విఘాతం కలిగించాలని జగన్, సైకోలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

# ఏ క్షణమైనా నోటిఫికేషన్

నిజామాబాద్, జూలై 17,.

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల ఖరారుతో ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతోంది. హైకోర్టు ఆదేశాలతో సెప్టెంబర్ 30లోగా ఎన్నికలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం కోసం ఎదురుచూస్తోంది. ఎంపీటీసీ, జెడ్పీటీసీకి సంబంధించి ఐదు విడతల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం యోచిస్తున్నట్లు సమాచారం. మరి గ్రామీణ రాజకీయాల్లో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయో వేచి చూడాల్సిందే..స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా.. జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేసింది. మొత్తం 566 ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు, అలాగే రాష్ట్రవ్యాప్తంగా 5,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఏ క్షణంలోనైనా జరగవచ్చనే సంకేతాలను వెలువడుతున్నాయి. ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలని తెలంగాణ ప్రభుత్వం పంచాయితీ రాజ్ శాఖను ఆదేశించింది. ఎన్నికలకు అవసరమయ్యే సామాగ్రిని సిద్ధం చేసుకోవాలని కూడా నిర్దేశించింది.సెప్టెంబర్ 30వ తేదీలోగా తెలంగాణలో స్థానిక ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఇటీవల హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ఏర్పాట్లను వేగవంతం చేసింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అవసరమైన ఆర్డినెన్స్‌ను సిద్ధం చేసి ఇప్పటికే గవర్నర్‌కు పంపింది. గవర్నర్ ఆమోదం లభించిన వెంటనే రాష్ట్రంలో స్థానిక ఎన్నికలకు అధికారికంగా తెరలేవనుంది.రాష్ట్రంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను ఐదు విడతల్లో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. వర్షాకాలం, శాంతిభద్రతల పరిస్థితి, గిరిజన ప్రాంతాలకు పోలింగ్ సిబ్బంది రవాణా, పోలింగ్ మెటీరియల్ తరలింపు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 2019లో ఎన్నికలను మూడు దశల్లో నిర్వహించగా, అప్పుడు వేసవి కావడంతో అది సాధ్యమైంది.ఇప్పుడు వర్షకాలం కావడం, దానివల్ల ఎదురయ్యే ఇబ్బందులను అంచనా వేసి ఈసారి ఐదు విడతల్లో నిర్వహించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. ప్రభుత్వం రిజర్వేషన్ల సమాచారాన్ని అందించిన వెంటనే ఎన్నికలకు సిద్ధమయ్యేందుకు కసరత్తు జరుగుతోంది. పోలింగ్ స్టేషన్లు, ఓటరు జాబితాను ఎన్నికల కమిషన్ అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు. ఐదు విడతల్లో ఎన్నికలు నిర్వహించడం వల్ల పోలింగ్ సిబ్బంది, పోలీసుల తరలింపు సులువు అవుతుందని, పర్యవేక్షణలోనూ ఎలాంటి ఇబ్బందులు ఉండవని భావిస్తున్నారు. వర్షాల వల్ల రవాణాకు, ఓటింగ్‌కు ఆటంకం కలగకుండా ఉండేందుకు ఈ నిర్ణయానికి వచ్చారు.

నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి పోలింగ్ వరకు మధ్య ప్రక్రియను పూర్తి చేయడానికి దాదాపు 15 రోజుల సమయం అవసరం. 2019 ఎన్నికల సమయంలో ఒక్కో దశకు నాలుగు రోజుల విరామం ఇవ్వగా, ఈసారి రెండు నుంచి మూడు రోజులు మాత్రమే ఇవ్వాలని అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వం రిజర్వేషన్ల సమాచారం అందించిన తర్వాత, పోలీసు అధికారులతో సమావేశమై తుది నిర్ణయం తీసుకుంటారు. మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ రెండు ఎన్నికలకు ఒకే రోజు పోలింగ్ జరగనుంది. ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ ఎన్నికలు రాష్ట్రంలో గ్రామీణ, మండల స్థాయిలో కొత్త నాయకత్వాన్ని ఎన్నుకోవడానికి మార్గం సుగమం చేయనున్నాయి.

# మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ చేయూత: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### కుల, మత, రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

### అర్హులందరికీ రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం

### సత్తుపల్లి నియోజకవర్గంలోని 4819 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 68 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులు





ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి న్యూస్ ), జూలై 17:మహిళల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో, నిజాయితీతో పనిచేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రివర్యులు, గురువారం సత్తుపల్లి లోని రాణి ఈవెంట్ ఫంక్షన్ హాల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి సత్తుపల్లి నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద భీమా చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చాలా సంతోషంగా ఉందని, కదం తొక్కి, పెద్దఎత్తున మహిళలు సంబరాలకు వచ్చారని, అందరి దీవెనలు, ఆశీస్సులతో ఇందిరమ్మ ప్రభుత్వం 18 నెలలు పూర్తి చేసుకుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఆరా కొరా మంచి పనులను కొనసాగిస్తూ, ప్రజల కోరికలు తీరుస్తూ, ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ ముందుకు వెళుతున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మొదటి దశలో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామని, ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పొందిన ఆడబిడ్డల కళ్ళలో ఆనందం చూస్తుంటే కొందరు ఓర్వలేక పోతున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు నిధులు విడుదల చేస్తుందని, ఎక్కడా కూడా నిధుల సమస్య లేదని అన్నారు. కుల, మత, రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా ఉగాది నుండి 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచామని, మహిళల కోసం రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు. పేదవాడి ఆరోగ్యాన్ని కాపాడాలని, రాజీవ్ ఆరోగ్య శ్రీ లబ్దిని 10 లక్షలకు పెంచామని మంత్రి అన్నారు.

గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్దరించామని అన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఉద్దేశ్యంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల 632 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని అన్నారు.

జూలై 12 నుంచి జూలై 21 వరకు వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ లను ఏర్పాటు చేసి కరెంట్ వ్యాపారం నిర్వహించేలా, రైస్ మిల్లుల నిర్వహణ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆర్టిసి సంస్థకు అద్దె బస్సులు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు మహిళల ద్వారానే చేపడుతున్నట్లు, ప్రభుత్వ పాఠశాలల మరమ్మతులు, నిర్వహణను అమ్మ ఆదర్శ పాఠశాలల మహిళా కమిటీలచే చేపడుతున్నట్లు అన్నారు. ప్రతి వ్యాపారంలో మహిళలను భాగస్వామ్యం కల్పిస్తున్నామని అన్నారు.మహిళా సంఘాల సభ్యులకు 2 లక్షల రూపాయల లోన్ బీమా, 10 లక్షల రూపాయల ప్రమాద బీమా కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. పాఠశాల ఏకరూప దుస్తులు మహిళా సంఘాల ద్వారా కుట్టించి సరఫరా చేస్తున్నామని, మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ ప్రతి మండలంలో అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని, ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి ఉంటుందని మంత్రి అన్నారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ, డ్వాక్రా గ్రూపుల నిర్మాణం గత ఇందిరమ్మ హయాంలోనే జరిగిందన్నారు. ఇప్పుడు మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నారన్నారు. ఒకప్పుడు ఆడవారు ఇంటికే పరిమితమయ్యేవారని, రాను రాను గత అంధకారం నుండి ఇప్పుడు వెలుగు లోకి వచ్చారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల మంది మహిళా సభ్యులు మహిళా గ్రూపుల్లో ఉండగా, కోటి మందికి చేర్చి, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ముందుకు వెళుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి క్రింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సత్తుపల్లి నియోజకవర్గంలో 2200 క్రొత్త రేషన్ కార్డులు, 12 వేలకు పైగా రేషన్ కార్డుల్లో క్రొత్త సభ్యుల చేర్పు, కార్డులో ప్రతి సభ్యునికి 6 కిలోల సన్నబియ్యం, రైతు భరోసా, రైతు భీమా, రైతు రుణమాఫీ, సన్న వడ్లకు కనీస మద్దతు ధర తో పాటు, 500 రూపాయల బోనస్, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు, సత్తుపల్లి కి అదనంగా మరో 1500 ఇందిరమ్మ ఇండ్లు, ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. డ్వాక్రా మహిళలకు సోలార్ యూనిట్, ఆర్.టి.సి. అద్దె బస్సులు, స్త్రీ టీ లు, షీరాక్స్ సెంటర్లు ఇచ్చినట్లు, త్వరలో రైస్ మిల్లులు ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇంకనూ మహిళా సంఘాల్లో నమోదు కాని వారుంటే వెంటనే కావాలన్నారు. ప్రభుత్వం 15-19 సంవత్సరాల వయస్సు, 65 సంవత్సరాలు దాటిన, దివ్యా%శీ%గులకు ప్రత్యేక సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకుందన్నారు. మహిళలు ముందుకు వస్తే ఎక్కని ఎత్తు లేదని, అందుకొని అవకాశం లేదని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, జిల్లాలో ఆర్టీసీ బస్సులు, మహిళా మార్ట్, డెయిరీ షెడ్డులు, చాలా యూనిట్లు ఏర్పాటు చేశామని, ఇదంతా మహిళల పొదుపుతోనే సాధ్యమైందని అన్నారు. ఒక మహిళను చదివిస్తే ఒక కుటుంబం, తరం బాగు పడుతుందని, అదే ఒక పురుషుణ్ణి చదివిస్తే, అతను మాత్రమే బాగుపడతాడని అన్నారు. ఒక మహిళ చేతిలో డబ్బు అందితే, అది అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇప్పుడు మహిళలు ఇన్వెస్టర్ స్థాయికి వెళ్లారని, కుటుంబాలు బాగుపడాలని, పిల్లలు బాగా ఎదగాలని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అశ్విని మాట్లాడుతూ, తాను డబల్ బెడ్ రూమ్ కు అన్ని అర్హతలు కల్గివున్నానని, గత ప్రభుత్వంలో ఎన్నో సార్లు జాబితా లో మొదటగా తన పేరు వచ్చిన, తుది జాబితాలో తన పేరు ఉండేది కాదని అన్నారు. ఎవ్వరిని అడిగిన సమాధానం ఉండేది కాదని, స్వంత ఇల్లు లేక, కిరాయి ఇంట్లో, కొద్దిపాటి సంపాదనతో ఎన్నో ఇబ్బందులు పడ్డానని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రాగానే, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని, బేస్మెంట్ లెవల్ నిర్మాణం పూర్తి కాగానే, మొదటి విడత డబ్బులు పడ్డాయని, చాలా సంతోషంగా ఉందని కృతజ్ఞతలు తెలిపారు.మరో లబ్దిదారు మర్లపాడు గ్రామం నుండి కుమారి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం లో వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘ సభ్యులకు భీమా, ప్రమాద భీమా కల్పించిందని తెలిపారు. ఇంతకుముందు తన దగ్గర ఏమీ లేవని, ఇప్పుడు ఇద్దరమ్మాయిలను బాగా చదివించి, పెళ్లిళ్లు చేసినట్లు, అమ్మాయిని అమెరికా పంపినట్లు సంతోషంగా తెలిపారు. కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని 4819 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 68 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను, లోన్ భీమా క్రింద 45 మంది సభ్యులకు గాను రూ. 46.87 లక్షల చెక్కును సభ్యుల సంఘాలకు, ప్రమాద భీమా క్రింద ఇద్దరు సభ్యుల నామినీ ఖాతాల్లో 10 లక్షల చొప్పున 20 లక్షలు అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డీవో జయశ్రీ, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీలత, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, జిల్లా క్రీడలు, యువజన సంక్షేమ శాఖ అధికారి సునీల్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, సత్తుపల్లి నియోజకవర్గ తహసీల్దార్లు, ఎంపిడివో లు, కల్లూరు, సత్తుపల్లి మునిసిపల్ కమిషనర్లు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సంబేపల్లె మండల వైస్ ఎంపీపీగా శ్రీధర్ రెడ్డి

రాయచోటి ,అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం లోని సంబేపల్లి వైస్ ఎంపిపి స్థానం వైఎస్ఆర్ సిపి కైవసం చేసుకోంది. బుధవారం భారీ బందోబస్తు నడుమ సంబేపల్లి వైఎస్ ఎంపీపీ ఎన్నిక జరిగింది. కట్టుదిట్టంగా ఎన్నికల అధికారులు ఎన్నికలు నిర్వహించారు. గున్నికుంట్ల ఎంపిటిసి కేతంరేడ్డి శ్రీధర్ రెడ్డి ను వైఎస్ ఎంపిపి గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ధృవీకరించారు. ఈ ఎన్నికలకు నారాయణరెడ్డి పల్లి ఎంపిటిసి దేరంగుల రమాదేవి, రౌతుకుంట ఎంపిటిసి వుడేం చిన్న భద్రయ్య, నాగిరెడ్డిగారిపల్లి ఎంపిటిసి గుండ్లూరు రమాదేవి, శేట్టిపల్లి ఎంపిటిసి మూడే సీతమ్మ, గున్నికుంట్ల ఎంపిటిసి కేతంరేడ్డి శ్రీధర్ రెడ్డి .దుద్యాల ఎంపిటిసి మిసాల భాగ్యమ్మ లు హాజరుకాగా దేవపట్ల ఎంపిటిసి ఆవుల నాగశ్రీ లక్ష్మి, ప్రకాష్ నగర్ కాలనీ ఎంపిటిసి కేతంరేడ్డి వరలక్ష్మి, సోమవరం ఎంపిటిసి పోతురి రవీంద్ర నాయుడు, సదిపిరాళ్ళపల్లి ఎంపిటిసి గోర్ల హరిత, అడవికమ్మపల్లి ఎంపిటిసి యాట రామరాజు గైర్హాజరయ్యారు. 6 మంది సభ్యులు హాజరయ్యారు కోరం ఉండటంతో నాగిరెడ్డిగారిపల్లి ఎంపిటిసి గూండ్లూరి ప్రతిపాదన మేరకు గున్నికుంట్ల ఎంపిటిసి శ్రీధర్ రెడ్డి పోటీలో నిలిచారు. దుద్యాల ఎంపిటిసి మిసాల భాగ్యమ్మ, నారాయణరెడ్డిపల్లి ఎంపిటిసి దేరంగుల రాజకుమారి లు బలపరిచారు. మరోకరు పోటి చేసేందుకు ఎవ్వరు ముందుకు రాకపోవడంతో శ్రీధర్ రెడ్డి ను వైస్ ఎంపిపి గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

## ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపనలో పాల్గొన్న పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్



ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి న్యూస్ ), జూలై 17:బోనకల్ మండలంలోని కలకోట గ్రామపంచాయతీలో గురువారం ఇందిరమ్మ ఇళ్లు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన మధిర నియోజకవర్గం పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో క్షేత్ర పర్యటన చేసి యంగల ఆనందరావు, ప్రభాకర్ రావు ల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని లబ్ధిదారులు సక్రమంగా వినియోగించుకొని లబ్ధి పొందాలని ఆయన ఆకాంక్షించారు, అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వము ఇల్లు మంజూరు చేస్తుందని ఎవరూ నిరాశ చెందవద్దని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, తాజా మాజీ సర్పంచ్ యంగల దయామణి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ యంగల రవి, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు యంగల కృష్ణారావు, ఆనందరావు, ప్రభాకర్ రావు, సురేష్, వృద్ధి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరిని రెగ్యులర్ చేయాలి : కామనూరు శ్రీనివాసు లు రెడ్డి



కడప, భారత శక్తి ప్రతినిధి, జూలై 17: గురువారం ఉదయం 10 గంటలకు కడప జిల్లా కమలాపురం పట్టణంలోని కమలాపురం సబ్ స్టేషన్ నందు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం). సమావేశం జరిగింది ఈ రోజు కమలాపురం సెక్షన్ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం సి.రవీంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసులురెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసులు రెడ్డి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షుడు కె శ్రీనివాసులు .మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా కోటి రూపాయలు ఇన్సూరెన్స్ కార్మికులకు ఇవ్వాలి ,2022 పి ఆర్ సి అరియర్స్ ను వెంటనే కార్మికులకు ఇవ్వాలి.గత 20 ,25 సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు అందర్నీ రెగ్యులర్ చేయాలని అలాగే 2022 పిఆర్సి అరియర్స్ ను రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చిన విధంగా కాంట్రాక్టు కార్మికులకు కూడా ఇవ్వాలని అలాగే కొత్త ఆపరేటర్లందరికి పాత ఆపరేటర్లతో సమానంగా జీతాలు ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్లు అందరినీ స్కిల్ చేసి స్కిల్ వేతనం ఇవ్వాలని ప్రతి సబ్ స్టేషన్ లో నైట్ వాచ్ వినియోగించాలని అలాగే కార్మికులకు అనారోగ్యం పాలైన యాక్సిడెంట్ గురైన ఉచితంగా అన్లిమిటెడ్ హెల్త్ కార్డులను కార్మికులకు ఇవ్వాలని అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షల రూపాయలు ఇవ్వాలని అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కానందున ఆగస్టు 7వ తేదీన యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్ సిఐటియు ఆధ్వర్యంలో చలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క కాంట్రాక్టు కార్మికుడు ఈ ఆందోళన పోరాటంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాం.ఈ సమావేశంలో యునైటెడే ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు సి రవి, శివ, మల్లికార్జున రె డ్డి, దిలీప్, రాజా రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీధర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పత్తికొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన చెన్నంపల్లి మహబూబ్ బాషా

పత్తికొండ:తుగ్గలి మండల పరిధిలోని గల చెన్నంపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు కే.మహబూబ్ బాషా బుధవారం రోజున పత్తికొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేశారు.ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మహబూబ్ బాషా మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా తనను ఎంపిక చేసినందుకు పత్తికొండ శాసనసభ్యులు కేఈ శాం బాబుకు,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు కు,తుగ్గలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## నాగిశెట్టిపల్లె రైతులకు ఊరట

### ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చొరవతో దారి సమస్యకు పరిష్కారం



భారత శక్తి ప్రతినిధి, కడప, జూలై 17: బ్రహ్మంగారిమఠం మండలం లోని నాగిశెట్టిపల్లె గ్రామంలో గత కొంతకాలంగా కొనసాగుతున్న దారి సమస్యకు ప్రజా నేత మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ చొరవతో పరిష్కారం లభించింది. నాగిశెట్టిపల్లె దిరశవంచ, గ్రామ సరిహద్దులో నాగిశెట్టిపల్లె రైతులు తమ సాగుభూములకు వెళ్లేందుకు ఉపయోగిస్తున్న దారిని కొంతమంది వ్యక్తులు అక్రమంగా కంచెలు వేసి మూసివేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ విషయాన్ని రైతులు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు వినతిపత్రాల ద్వారా వివరించారు. దీనిపై ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ, సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఇన్‌చార్జ్ తహసీల్దార్ రాజసింహ నరేంద్ర, పోలీసు బలగాలతో కలిసి స్థలాన్ని సందర్శించి, ఆక్రమణ కంచెలను తొలగించారు. తద్వారా రైతులకు మళ్లీ పొలాల దారి అందుబాటు లోకి వచ్చింది.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ"ఇది ప్రభుత్వ భూమి రైతులు వారి పొలాలకు వెళ్లేందుకు దారిగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు, ఈ భూమిలో అక్రమంగా కంచెలు వేసిన వారిపై అవసరమైన చర్యలు తీసుకుంటాం," అని హెచ్చరించారు.ఈ పరిణామంపై నాగిశెట్టిపల్లె రైతులు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు."ఎన్నో ఏళ్లుగా సమస్యతో బాధపడుతున్న మాకు న్యాయం జరిగిందని భావిస్తున్నాం. దారి లేక వ్యవసాయం చేయలేని స్థితి నుంచి మళ్లీ వెలుగులోకి వచ్చాం," అని భావోద్వేగంతో తెలిపారు.

ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ

"రైతన్నల కడుపు నింపే వ్యవసాయ భూమికి మార్గం చూపిన నేత పుట్టా సుధాకర్ యాదవ్, అని ఆయన్ని ఎప్పటికీ మరిచిపోలేం, అంటూ వారి ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## నిందితులను కఠినంగా శిక్షిస్తాం: ఇంటర్ విద్యార్థిని హత్యపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత



అమరావతి/కడప, భారత శక్తి ప్రతినిధి, జూలై 17: కడప జిల్లా గండికోటలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న విద్యార్థిని హత్యకు గురికావడంపై జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. నిందితులు ఎంతటివారైనా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రొద్దుటూరులోని ఓ ప్రైవేటు జూనియర్ కాలేజీలో రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని గండికోటలో దారుణ హత్యకు గురికావడంపై ఆమె విచారం వ్యక్తంచేశారు. విషయం తెలుసుకున్న వెంటనే జిల్లా పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడారు. దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేసి, నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. బాధిత కుటుంబానికి సానుభూతి వ్యక్తంచేశారు. మహిళలు, బాలికలపై హత్యలకు, హత్యాచారాలకు పాల్పడితే సహించేది లేదని, ఉక్కుపాదంతో అణచివేస్తామని స్పష్టంచేశారు. అటువంటి మానవ మృగాళ్లకు అదే చివరి రోజు అని జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత హెచ్చరించారు.

## ఎర్రచందనం స్మగ్లర్ కు జామీను ఇచ్చిన వ్యక్తికి 6 నెలల జైలు శిక్ష

ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో ముద్దాయిలకి జామీను ఇచ్చి, ముద్దాయిలు హాజరు కాక పోవడంతో జామీను ఇచ్చిన వ్యక్తికి 6నెలల జైలు శిక్ష, రూ. 25వేలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి తీర్పునిచ్చారు. ఎర్రచందనం అక్రమ రవాణా కేసు నెంబరు 08/2016లో కర్నాటకకు చెందిన ఆసీఫ్ ఆలీ షేక్ (34) అరెస్ట్ అయ్యాడు. అతనికి రేణిగుంట మండలానికి చెందిన కె. వెంకట రమణ జామీను ఇచ్చాడు. ముద్దాయి వాయిదాలకు హాజరు కాకపోవడంతో జామీను ఇచ్చిన వెంకటరమణ కు ఆరు నెలలు జైలు శిక్ష, రూ. 25 వేలు జరిమాన విధించారు.

## కూలీగా పని చేస్తూ... దొంగతనాల వైపు అడుగులు..

-షట్టర్ లిఫ్టింగ్ దొంగల ముఠా ను అరెస్ట్ చేసిన నిర్మల్ పోలీసులు!

-నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల.



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో జూలై 17: నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ..కేసు యొక్క ముఖ్య విషయం ఏమనగా, మహారాష్ట్రలోని ఉమ్రికి చెందిన ముగ్గురు బంధువులు.. రాజు సింగ్ మోహన్ సింగ్ భవారి,. సేవక్ సింగ్ రఘుబీర్ సింగ్,. సుర్దీప్ సింగ్ జూని వీరు మద్యానికి, జల్సాలకు బానిసలుగా మారి, కూలీగా పనిచేస్తూ వచ్చిన డబ్బులు సరిపోక దొంగతనాలు చేయడం ద్వారా సులభంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ఈ ముగ్గురు కలిసి రూపొందించిన పథకం ప్రకారం, 12.07.2025 రాత్రి 09:00 గంటల సమయంలో, ఎం.హెచ్ 26 బిఆర్ 9554 నంబరు గల మోటార్ సైకిల్ పై ఉమ్రి నుండి భైంసా మీదుగా నిర్మల్ వస్తూ, కొండాపూర్ బ్రిడ్జి నుంచి కనకాపూర్ గ్రామానికి చేరుకున్నారు. అక్కడ పెట్రోల్ బంక్ సమీపంలోని ఇంటి ముందు నిలుపుదల చేయబడిన %యూ%-18-7614 నంబరు గల బైక్‌ను దొంగిలించి, అదే గ్రామంలో ఉన్న బస్‌స్టాండ్ ఏరియాలోని ఓ గోల్డ్ షాప్ కు వెళ్లి, తాళాన్ని ఇనుప రాడ్‌తో పగులగొట్టి, షట్టర్‌ను పైకి లేపి షాప్‌లో ఉన్న బంగారు, వెండి ఆభరణాలు దొంగతనం చేశారు. అదే రాత్రి ఉమ్రికి తిరిగి వెళ్తున్న సమయంలో, మార్గమధ్యలో కుంటాల మండలం, కల్లూరు గ్రామం బస్‌స్టాండ్ సమీపంలో బైక్‌ను ఆపి, అక్కడి రెండు షాపుల తాళాలను ఇనుప రాడ్‌తో పగులగొట్టి, ఒక్క షాప్‌లో రూ.1,000, మరొక షాప్‌లో రూ.1,500 నగదును దొంగతనం చేశారు. అనంతరం ఉమ్రికి తిరిగి వెళ్లిపోయారు. ఈ వరుస దొంగతనాల నేపథ్యంలో, నిందితులను త్వరగా పట్టుకోవాలనే లక్ష్యంతో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆదేశాల మేరకు, సౌన్ సీఐ బి. గోవర్ధన్ రెడ్డి నేతృత్వంలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు.

తేది 17.07.2025 న, నిందితులు నిర్మల్ గాంధీ చౌక్ వద్ద దొంగతనమైన ఆభరణాలను విక్రయించడానికి వచ్చిన సమాచారంతో అప్రమత్తమైన ప్రత్యేక బృందం వారిని అదుపులోకి తీసుకుంది. పారిపోవడానికి ప్రయత్నించినప్పటికీ, పోలీసులు చాలా చాకచక్యంగా,రాజు సింగ్, సేవక్ సింగ్, సుర్దీప్ సింగ్ లను అరెస్ట్ చేశారు.

నిందితుల నుండి స్వాధీన పరుచుకున్న వస్తువులు:

2.7 కిలోలు వెండి, 17 గ్రాముల బంగారం, 2500 నగదు, 1 మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు.

వీటితో పాటు దొంగతనానికి ఉపయోగించిన మరో మోటార్ సైకిల్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు.వారు షట్టర్ లిఫ్ట్ చేయడానికి వాడిన రాడ్డును గుర్తుతెలియని ప్రదేశంలో పడవేసినారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..ఈ దొంగతనం జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసును కేవలం మూడు రోజుల్లో ఛేదించి నిందితులను పట్టుకోవటం జరిగింది. జిల్లా పోలీసులు ప్రజల రక్షణ కోసం కట్టుబడి ఉన్నారు. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలుంటే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు న్యాయం చేస్తూ, నేరాలపై కఠినంగా వ్యవహరిస్తుంది. ప్రజల సహకారం ఎంతో అవసరం. ఏవైనా అనుమానాస్పద చట్టవిరుద్ధ కార్యకలాపాలుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కేసు ఛేదన లో సిసి కామెరాలు ముఖ్య పాత్రను పోషించాయి కనుక అంధరు కూడా సిసి కామెరాలను అమార్చుకోవాలని జిల్లా ఎస్పి సూచించారు . ఈ కేసు చేదనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నూటికి నూరు శాతం రికవరీ చేసిన అధికారులైన సిఐ బి. గోవర్ధన్ రెడ్డి,లక్ష్మణ్ చందా ఎస్సై జి.. శ్రీనివాస్,పి సి ఆర్ ఎస్ ఐ.ప్రదీప్ కుమార్,మామడ ఎస్సై జి.అశోక్, సిబ్బంది సందీప్, ప్రమోద్, జగన్ సింగ్, తిరుపతి, సుబాష్, సతీష్ రెడ్డి, సంతోష్, కిరణ్, గణేష్, వినోద్ లను నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల. ప్రత్యేకంగా అభినందించారు.

## మృతుల కుటుంబాలను పరమార్శించిన కాంగ్రెస్ నాయకులు

నర్సంపేటపట్టణంలోని వివిధ వార్డులకు చెంధిన వార్డు కుక్కల మల్లయ్య,ఎస్బిఐ ఉద్యోగి ఆకుల కుమార్,సుంకరి సాంబయ్య ఆకాల మరణం చెందడంతో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో మృతదేహాలపై పూలమాల వేసి నివాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఓ బి సి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్,మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవి, పంభి వంశీకృష్ణ,ప్రధానకార్యదర్శి బైరి మురళి,ఉపాధ్యక్షులు దేవుండ్ల రాంబాబు మాజీ వార్డు మెంబర్ గాజుల రమేష్, గండి గిరి పేరం బాబురావు, కార్యదర్శులు మోటం రవి,గిరగాని రమేష్,నాడెం నగేష్,రామగోని శ్రీనివాస్, కొప్పు అశోక్,అప్పల శ్రీకాంత్, మేడం కుమార్ నర్సంపేట పట్టణ సోషల్ మీడియా ఇంచార్జి వరంగంటి విక్రమ్ సాయి తధితరులు పాల్గొన్నారు.

## మధ్యవర్తిత్వంపై వన్ కే వాక్






కడప, భారత శక్తి ప్రతినిధి, జూలై 17: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ అమరావతి ఆదేశానుసారంగా డాక్టర్ సి.యామిని, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారు "మధ్యవర్తిత్వంపై వన్ కే వాక్:" కడప న్యాయ సేవా సదన్ నుండి అంబేద్కర్ సర్కిల్ కూడలి వరకు తిరిగి అంబేద్కర్ సర్కిల్ కూడలి నుండి న్యాయ సేవా సదన్ కడప వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యవర్తిత్వము యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. మధ్యవర్తిత్వం అంటే నైపుణ్యంతో కక్షిదారుల సమస్యలను పరిష్కరించుకునే అవకాశాన్ని కల్పించే ప్రత్యేక ప్రక్రియ, మధ్యవర్తి కక్షిదారులకు తమ సమస్యలను తానే పరిష్కరించుకునే అవకాశాన్ని కల్పించే ప్రక్రియ, మధ్యవర్తి అంగీకార పత్రంలో షరతులను కచ్చిదారులకు వివరించి ఖరారు చేసి క్లుప్తంగా స్పష్టంగా సంపూర్ణంగా ఉండే ఒప్పంద పత్రాన్ని తయారుచేస్తారు.

ఇది పూర్తిగా ఆంతరంగికమైన ప్రక్రియ, ఇది పూర్తిగా స్వచ్ఛంద ప్రక్రియ దీనికి సంబంధించి నిర్దిష్టమైన ఆదేశిక నియమాలు అంటూ ఏమీ లేవు, సంవత్సరం పొడవునా చేసుకునే ప్రక్రియ, మొదలగు అంశాలను వివరించారు. మధ్యవర్తిత్వంపై వన్ కే వాక్ లో నాలుగవ అదనపు జిల్లా న్యాయమూర్తి గరికపాటి దీన బాబు, గౌరవ ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీమతి యెన్.శాంతి, గౌరవ ఏడవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.రమేష్ కుమార్, గౌరవ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్,ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి కె.ప్రత్యూష కుమారి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి జి.సి.ఆసిఫా సుల్తానా, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి కే.భార్గవి, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.ఈశ్వర్ వెంకటప్రసాద్, మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి.విజయలక్ష్మి, కడప బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ రాఘవరెడ్డి, బార్ అసోసియేషన్ సెక్రెటరీ చంద్రవదన, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ హరిబాబు, ప్యానల్ న్యాయవాదులు, మధ్యవర్తిత్వ న్యాయవాదులు, పార లీగల్ వాలంటరీలు, ఎన్జీవోలు, బసిరెడ్డి మరియు బసవ రామ తారక లా కళాశాల విద్యార్థిని విద్యార్థులు, ప్రొఫెసర్లు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## డాక్టర్ జల్లిపల్లి శ్రీహరిరావుకు ప్రతిష్టాత్మక (ఐఎంఏ)జాతీయ స్థాయి పురస్కారం



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 17:రామచంద్రరాజు మెమోరియల్ హెల్త్ సెంటర్లో సీఎంవోగా విధులు నిర్వహిస్తున్న ఆర్. ఎం. హెచ్.సీ. నాగార్జున సిమెంట్స్ లిమిటెడ్ డాక్టర్ జల్లిపల్లి శ్రీహరిరావు కు ప్రతిష్టాత్మక (ఐ ఎం ఏ) జాతీయ స్థాయి పురస్కారం వరించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండ్రి ఎలా ఉండాలో తెలియజెప్పిన నాన్నకు ప్రేమతో క్రమశిక్షణలో శిక్షణ నిచ్చిన అమ్మకు.తనలో సేవా భావాలను పెంపొందించి ఆచరించి చూపిన మామయ్య/ బావకు, అక్కయ్యకు అన్నీ తానై బాధ్యతల భారాన్ని పంచుకుంటూ నా అడుగు జాడల్లో నడిచిన అర్ధాంగికి నా ఆకాంక్షలను ఆచరణలో పెట్టి ఉజ్వల భవితకు బాటలు వేసుకుంటూ స్ఫూర్తిగా నిలిచిన కూతుళ్లకు,ప్రేమానురాగాలతో పెంచి మమతల మాధుర్యాన్ని పంచిన అత్తమ్మ, మామయ్యలకు ప్రతి క్షణం నాతో ఉంటూ ఉరుకులు పరుగులతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తున్న వైద్యసిబ్బందికి వైద్య సేవలను ప్రోత్సహిస్తూ పేద ప్రజలకూ కార్పొరేట్ స్థాయి చికిత్సలు అందేలా వితరణ చూపుతున్న ఎన్ సీ ఎల్ యాజమాన్యానికి అనుక్షణం తన శ్రేయస్సును కోరుకునే సోదరుడు, తనపై అధికారి, సీనియర్ ప్రెసిడెంట్ చక్రధర్ కి తన పురోభివృద్ధిని కాంక్షించే హెచ్ ఆర్ డిపార్ట్ మెంట్ అధికారులకు, యూనియన్ ప్రతినిధులకు సహచర ఉద్యోగులకు కార్మికులకు కాలనీ వాసులకు, కాంట్రాక్టర్లు,కాంట్రాక్టు ఉద్యోగులకు పరిసర గ్రామాల ప్రజలకు మేము చేపట్టే ప్రతి సేవాకార్యక్రమాలకు అక్షర రూపమిచ్చిన పాత్రికేయ మిత్రులకుబంధువులకు ఐ.ఏ.ఓ.హెచ్ ప్రముఖులకు సభ్యులకు,రక్త దాతలకు.. రెడ్ క్రాస్ సొసైటీ మిత్రులకు తోటి వైద్యులకు శ్రేయోభిలాషులకు ఈమహాక్రతువులో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. చివరిగా అందరి సహకారంతో తానందుకున్న ఈ అత్యున్నత ఐఎంఏ జాతీయ పురస్కారాన్ని శ్రీమట్టపల్లి లక్ష్మీనృసింహుని పాదపద్మములకు భక్తిపూర్వకంగా సమర్పిస్తూ ఎల్లప్పుడూ ఆదరాభిమనాలను కోరుకుంటున్నానన్నారు.

## కోదాడ దవాఖానాలో గైనకాలజిస్ట్ పద్మావతి లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

### భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని ఇంజినీర్లకు ఆదేశం





సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి )జూలై 17:కోదాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ఆకస్మికంగా గురువారం తనిఖీ చేశారు కోదాడలోని ప్రభుత్వ 30 పడకల దవాఖానాలను పరిశీలించారు. ఓపి రిజిస్టర్ ను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు, గైనకాలజిస్ట్ పద్మావతి లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆసుపత్రిని పరిశీలనకు వచ్చిన ప్రతిసారి గైనకాలజిస్ట్ విధులలో కనిపించడం లేదని ఆసుపత్రి సూపర్డెంట్ డా.దశరథ ను నివేదిక సమర్పించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఔషధాల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు, అన్ని రకాల పేషెంట్లకు మందులు అందుతున్నాయా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రసూతి గదిలో సాధారణ ప్రసవాలు ఎన్ని జరిగాయి డ్యూటీ డాక్టర్ వైష్ణవిని అడిగి తెలుసుకున్నారు. అక్కడ సాధారణ ప్రసవం అయిన రెడ్ల కుంట గ్రామానికి చెందిన ముత్యాల శిరీష తో కలెక్టర్ మాట్లాడారు.డాక్టర్లు వైద్యం సరిగా నిర్వహిస్తున్నారా సకాలంలో మందులు అందజేశారా పుట్టిన బాబుకు వ్యాక్సినేషన్ చేశారా లేదా అని శిరీషను కలెక్టర్ అడిగారు. అక్కడనుండి కొత్తగా ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ రూమును పరిశీలించారు.కొత్త బ్లాక్ కొరకు జరుగుతున్న భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. లేఅవుట్ ను పరిశీలించి వారానికి ఒకసారి జరుగుతున్న పనుల యొక్క నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ ఆలి, డిసిహెచ్ఎస్ యస్. వెంకటేశ్వర్లు డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## నైపుణ్య శిక్షణ కోసం ఎంబీసి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

### - జిల్లా బీసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి

పెద్దపల్లి ఈ నెల 21 లోగా నైపుణ్య శిక్షణ కోసం ఆసక్తి , అర్హత గల ఎంబీసి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసి అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి తెలిపారు. వె నుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎంబీసీ నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ నైపుణ్య శిక్షణ కార్యక్రమం ద్వారా 4 రోజుల పాటు హైదరాబాద్ లో అందించడం జరుగుతుందని అన్నారు. శిక్షణ సమయంలో అభ్యర్థులకు భోజన సదుపాయంతోపాటు, టిఏ, వసతి కల్పించడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులకు 21 నుంచి 30 సంవత్సరాల వయసు లోపు ఉండాలని , ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించాలని , ఎంబిసి 36 కులాల వారికి మాత్రమే ఈ శిక్షణ కార్యక్రమం అందుతుందని, వీరి వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో 1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షలు ఉండాలని అన్నారు. ఆసక్తి అర్హత కల అభ్యర్థులు తమ దరఖాస్తులను బిణనీఎఎఎబ.ఞణణ.ణనీల.తిని వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకొని, ఆధార్ కార్డు కుల, పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం, విద్యార్హత సర్టిఫికెట్లతో దరఖాస్తు జత చేసి పెద్దపల్లి కలెక్టరేట్ లో ఉన్న బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఈ నెల 22న సమర్పించాలని , నిరుద్యోగ ఎంబీసీ యువతీ యువకులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి పేర్కొన్నారు.

## సిపిఐ 25వ జిల్లా మహాసభల బద్వేల్ లో విజయవంతం కోసం విరాళాలు సేకరణ



పోరుమామిళ్ల,భారత శక్తి ప్రతినిధి, జూలై 17: సిపిఐ కడప జిల్లా 25వ మహాసభలకు బద్వేల్ పట్టణంలో ఈనెల 22, 23, 24లో భారీ బహిరంగ సభ, జరుగుతున్నదని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, మండలంలోని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్టణంలోని ప్రతి షాపు యజమానుల వద్దకు సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో విరాళాలు సేకరించడం జరిగినది. మండల పట్టణ ప్రజలు సిపిఐ ఎర్రజెండా బిడ్డలను ఆదరించి పట్టణంలో 8256 రూపాయలు మండల సమితికి ఆదరించిన ప్రతి ఒక్క మండల ప్రజలందరికీ విప్లవ ధన్యవాదాలు, కృతజ్ఞతలు సిపిఐ మండల సమితి తెలియజేయడం జరిగినది. అలాగే బద్వేల్ పట్టణంలో జరుగు కోలాటం, రకరకాల వేషధారణలో, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, అభిమానులు, కళాకారులు, కార్మికులు, అభిమానులు అధిక సంఖ్యలో జిల్లా ప్రజలు, పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలందరూ హాజరు కాబోతున్నారు ఈ మహాసభల విజయవంతానికి ఆదరించిన మండల పట్టణ ప్రజలందరికీ విప్లవ ధన్యవాదాలు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కోడూరు కేశవ, కలసపాడు మండల కార్యదర్శి గుడిమే సునీల్, సనమాల చెన్నయ్య వీరయ్య , శాఖ కార్యదర్శి వెంకటేశ్వర్లు, విశ్వాసమ్మ, బాలమ్మ, షాహిదా, శ్రీనివాసులు, విష్ణు, రామ సుబ్బయ్య, వెంగయ్య, మండల కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అనుమతి లేని నవోదయ కోచింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి.




భారత శక్తి ప్రతినిధి, కడప, జూలై 17: ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుపుతున్న నవోదయ కోచింగ్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలని గురువారం కడప ఎస్.ఎఫ్.ఐ కార్యాలయం లో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లా వ్యాప్తంగా చదువు పేరుతో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా విద్యార్థుల ను, విద్యార్థి తల్లిదండ్రులకు మోసమాటలు చెప్పి వేల రూపాయలు వసూలు చేస్తున్న యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకువాలని వారన్నారు. అలానే ముక్యంగా కడప, బద్వేల్, ప్రొద్దుటూరు పోరుమామిళ్ల ప్రాంతాల్లో వీధి కి ఒకటి కోచింగ్ సెంటర్ లు నడుతున్న ఉన్నత విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం పై పలు అనుమానాలు వస్తున్నాయని అన్నారు.ఇప్పటి కైనా విచారించి అనుమతులు లేని కోచింగ్ సెంటర్ల ని సీజ్ చేసి యాజమాన్యాల పై క్రిమినల్ కేసు లు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ కడప నగర కార్యదర్శి మోహన్, నగర ఉపాధ్యక్షులు శ్రీనువాసులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో ఏ టు జెడ్ అవినీతి హోర్డింగ్లు ప్రత్యక్షం

సికింద్రాబాద్ కంటోన్మెంట్

కాంగ్రెస్ పాలనలో ఏ టు జెడ్ వరకు జరుగుతున్న అవినీతిని ఎండగడుతూ హోర్డింగులు దర్శనమిచ్చాయి.కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన లో అతని కుటుంబానికి,బంధు వర్గానికే కాంట్రాక్ట్ లు కేటాయించారని వాటిపై కమిషన్లు దండుకుంటున్నారని వెలసిన హోర్డింగులు కలకలం సృష్టిస్తున్నాయి. జూబ్లీ బస్ స్టాప్ సమీపంలో ఈ హోర్డింగులను బి అర్ ఎస్ నాయకులు వేశారు. కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న భూ కుంభకోణాలు, అక్రమ దందాలు, రైతులపై దాడులు, నకిలీ పెట్టుబడులు, అక్రమ కూల్చివేతలు తదితర అంశాలను వివరిస్తూ ఈ హోర్డింగులు వెలిశాయి. రాత్రికి రాత్రి హోర్డింగ్ వేయడంతో ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ఉండటంతో వెంటనే కంటోన్మెంట్ సిబ్బంది ఈ హోర్డింగ్ ను తొలగించారు.

==============================

# ధనికులు, పేదలు ఎలా ఏర్పడతారు..?

- శ్రమదోపిడిని అరికడితే.. సమాజంలో సమానత్వం ఏర్పడుతుంది..
- ఈ దిశగా ప్రయత్నాలు జరగడం లేదన్నది యదార్థం..
- శ్రమ విలువ తెలిసిన వారే దోపిడీకి పాల్పడుతున్నారు..
- చట్టాలున్నా అవి కొందరికి మాత్రమే చుట్టాలుగా మారిపోయాయి..
- భారత శక్తి పాఠకులకోసం జస్టిస్ చంద్రకుమార్ అందిస్తున్న కథనం..

**నేడు మనం ఉన్న సమాజంలో కొందరి రోజువారి ఆదాయం రూ. 18 వేల కోట్లు పైన ఉంటే, మరికొందరి ఆదాయం రోజుకు 200 రూపాయలకు మించి లేదు. ఈ పరిస్థితికి కారణమేమిటి ? కొంతమంది ఎలా కోటానుకోట్ల సంపాదిస్తున్నారు? కొంతమంది ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినా పేద వారిగా లేదా కింది మధ్య తరగతి వారిగా ఎందుకు ఉంటున్నారు? కారణమేమిటి ? అంటే మనుషులు శ్రమ చేయడం లేదా? సంపాదించాలని ఆలోచించడం లేదా? మధ్యతరగతి వారు ఇంకా కింది మధ్యతరగతి వారుగా, కింది మధ్యతరగతి వారు కూలీలుగా ఎందుకు మారుతున్నారు.?**

హైదరాబాద్, జులై 17 ( భారత శక్తి )

సమాజంలో నెలకొన్న ఈ దుర్భర పరిస్థితికి ప్రధాన కారణం శ్రమ దోపిడీ. శ్రమ దోపిడీ ఎలా జరుగుతుందో అర్థమైతే కొంతమంది వద్ద అత్యధిక డబ్బు ఎలా చేరుతుందో, కొంతమంది ఎందుకని పేద వారుగా ఉంటారో అర్థమవుతుంది. ఒక ప్రాంతం వ్యవసాయక ప్రాంతంగా ఉండి చేతివృత్తుల మీద ఆధారపడి అత్యధిక వ్యవసాయ ఉత్పత్తులు చేసినప్పుడు, మరో ప్రాంతం వారు ప్రధానంగా వేట మీద జీవించేవారుగా ఉన్నప్పుడు వ్యవసాయ ఉత్పత్తులు దోచుకోవడానికి వేటాడే వారు దాడి చేయడం జరిగింది. ఆయుధాలు ఉన్నందువలన వేటాడే వృత్తి గలవారు గెలవడం జరిగింది. గెలిచినవారు ఓడిన వారి సమస్త భూములను, సమస్త సంపదలను స్వాధీనం చేసుకున్నారు. ఓడిన వారిని తమ బానిసలుగా చేసుకొని వారి చేత వ్యవసాయపనులు ఇతర అన్ని పనులు చేయించడం ప్రారంభించారు. ఈ విధంగా యజమాని బానిస వ్యవస్థ వచ్చింది. ఒక జమీన్ దారుకు లేదా ఒక బడా భూస్వామికి 100 ఎకరాల భూమి ఉంటే ఆ భూమిలో శ్రమ చేసేది ఆ భూస్వామి కింద పనిచేసే రైతులు, కూలీలు .రైతు కూలీలే భూమిని దున్నుతారు .పంట చేతికి వచ్చేంతవరకు అన్ని పనులు వారే చేస్తారు .చివరకు పండిన పంటలు మార్కెట్లో కి తీసుకెళ్లి అమ్మేది కూడా వారే. ఉత్పత్తి రవాణా అన్ని పనులు చేసేది రైతులు, కూలీలు. కానీ ఆ పంట వల్ల వచ్చే లాభంలో దాదాపు 60 శాతం 70 శాతం ఆ జమీందారు లేదా భూస్వామి తీసుకుంటే రైతులకు కూలీలకు 25 శాతం 30 శాతం లభ్యమైతే ఎక్కువే. ఈ విధంగా కూలీల రైతుల శ్రమ వల్ల జరిగిన ఉత్పత్తిలో అత్యధిక భాగం భూస్వాములు తీసుకోవడం వల్ల వారు ధనవంతులుగా తయారయ్యారు. ఎప్పుడైతే పారిశ్రామిక అభివృద్ధి జరిగిందో ఆ ధనవంతులే వ్యాపారస్తులుగా, పెట్టుబడుదారులుగా మారి భారీ దోపిడీ చేయడం ప్రారంభమైంది.


ఉదాహరణకు ఒక డైనింగ్ టేబుల్ లేదా ఒక సోఫా సెట్ తయారీ గురించి చర్చిద్దాం. ఒక డైనింగ్ టేబుల్ తయారు చేయడానికి కర్రలు ఇతర మెటీరియల్ మొత్తం కలిపి 10,000 రూపాయల మెటీరియల్ అవసరం అయిందనుకోండి .అప్పుడు షాప్ యజమాని ఇద్దరు వడ్రంగులను పనిలో పెట్టుకొని రోజుకు 2,000 /రూపాయలు వారికి ఇచ్చి పని చేయించుకొని మూడు రోజులలో ఒక సోఫా సెట్ లేదా ఒక డైనింగ్ టేబుల్ సెట్ తయారు చేయిస్తాడు. షాపు నిర్వాహణకు, విద్యుత్ శక్తి తదితర ఖర్చులకు ఒక మూడు వేల రూపాయలు లెక్క కట్టి చూద్దాం. వడ్రంగులకు ఇచ్చిన డబ్బు 12 వేల రూపాయలు మెటీరియల్ ఖర్చు పదివేల రూపాయలు.. నిర్వహణ ఖర్చు 3000 మొత్తం ఖర్చు 25 వేల రూపాయలు అవుతుంది. కానీ అదే సోఫా సెట్ లేదా డైనింగ్ టేబుల్ సెట్ రూ. 50 వేలకు లేదా రూ. 45 వేలకు అమ్ముతారు. అంటే ఆ షాప్ నిజమా నికి 20,000 నుంచి 25,000 రూపాయలు అదనంగా వచ్చాయి. ఇవి ఎలా వచ్చాయి.? ఆ మెటీరియల్ అలాగే ఉంచితే వాటి విలువ పెరుగుతుందా ? లేదా షాప్ ను అలాగే ఉంచితే విలువ పెరుగుతుందా? అలాగే ఉంచితే షాపు విలువ, మెటీరియల్ విలువ పెరగదు. అయితే పదివేల రూపాయల మెటీరియల్ రు.40,000 సోఫా సెట్ గా ఎలా మారింది అంటే దానిని శ్రమ ద్వారా సోఫా సెట్ గా మార్చడం వలన ఆ విలువ వచ్చింది. అంటే అదనంగా వచ్చిన రు 20,000 లేదా 25000 రూపాయలు కేవలం శ్రమ వల్ల దానికి కల్గిన (నిజమైన ) విలువ. ఈ విధంగా అంటే శ్రమ విలువను అంటే శ్రామికుల కష్టాన్ని యజమాని దోచుకోవడం వల్ల లేదా ఉంచుకోవడం వల్ల ఆయన ఆస్తిపాస్తులు విపరీతంగా పెరుగుతాయి. దీనినే అదనపు విలువ అంటారు. పెట్టుబడిదారులు వ్యాపారాల్లో అనుసరించే ఇతర అక్రమ మార్గాలు, కల్తీ వ్యాపారాలు చేయడం, సరుకులు దాచి ధరలు పెంచడం, ఇలాంటి వాటి వల్ల కూడా విపరీతంగా డబ్బులు సంపాదిస్తారు. మరోవైపు కట్టవలసిన పన్నులు ఎగ్గొట్టిడం. అమ్ముడుపోయిన సరుకు యొక్క సరి అయిన లెక్కలు చూపకుండా పన్నులు ఎగ్గొట్టి డబ్బులు సంపాదిస్తారు. బ్యాంకు నుంచి, ప్రభుత్వం నుంచి తీసుకున్న అప్పులను ఎగ్గొట్టి డబ్బులు సంపాదిస్తారు. ఇక అధికారంలో ఉన్నవారు, ప్రభుత్వ అధికారులు తమ అధికారాన్ని దుర్వినియోగం చేసి విపరీతంగా లంచాలు తీసుకొని కోటాను కోట్లు సంపాదిస్తారు. ఈ విధంగా కొంతమంది వద్ద వందల, వేల, లక్షల కోట్ల రూపాయలు వచ్చి చేరతాయి. ఈ డబ్బుతోనే ఎన్నికల్లో ఖర్చు చేసి తమ వారు ఎన్నికల్లో గెలిచే టట్లు చూస్తారు. మరోవైపు మధ్యతరగతి వారు, పేదవారు అధిక ధరల వల్ల, కల్తీల వలన తమ ఆదాయం ఎంతో కోల్పోతారు. ఏ రకంగా దోచుకునే అవకాశం ఉంటే ఆ రకంగా దోచుకుంటారు. ఈ రకమైన దోపిడీ సమాజంలో విద్యను, వైద్యాన్ని ఇతర అన్ని రకాల సేవలను వ్యాపార దృష్టితో నడపడం వల్ల ప్రైవేట్ విద్యాలయాలు.. కార్పొరేట్ విద్యాసంస్థలు, కార్పొరేట్ యూనివర్సిటీలు వస్తాయి.. ప్రైవేటు వైద్యశాలు, కార్పొరేటర్ హాస్పిటల్స్ వచ్చి ప్రజలను విద్యాపరంగా, వైద్య పరంగా దోచుకోవడం జరుగుతుంది. కళలను అంటే సినిమాలను, టీవీలను కూడా వ్యాపార ప్రయోజనాల కోసమే ఉపయోగించుకోవడం జరుగుతుంది. పత్రికలను కూడా తమ వ్యాపార ప్రయోజనాల కొరకే ఉపయోగిస్తారు. అంటే దేని వలన లాభం వస్తుందో అది చేయడం ఈ సమాజంలో జరుగుతుంది. దీనివల్ల కొంతమంది కోటాను కోట్లు సంపాదించడం, సమస్త ప్రజలు మధ్య తరగతివారుగా, పేదవారుగా ఉండిపోవడం జరుగుతుంది. ఉత్పత్తి సమాజ అవసరాల దృష్ట్యా కాకుండా లాభాల కోసం చేయడం వల్ల రవాణా, సమాజ అవసరాల కోసం కాకుండా లాభాల కోసం చేయడం వల్ల, విద్యను, వైద్యాన్ని కళలను లాభాల కోసం ఉపయోగించడం వల్ల సమాజంలో డబ్బు ఉంటేనే ఏదైనా సాధించవచ్చు అనే భావన ఏర్పడి మానవ విలువలు మంటగలసి పోతాయి.



సమాజంలో జరిగే ఈ దోపిడి గురించి పెట్టుబడిదారీ వ్యవస్థలో ఎంత పైచదువులు చదివినా ఏ కోర్సుల్లో కూడా ఈ విషయాలు చెప్పబడవు. అంటే కార్మికులు, మధ్యతరగతి వారు ఎలా దోచుకోబడుతున్నారో ఆ విషయం ప్రజలకు తెలియకుండా ఉండడానికి పాలకులు, టీవీల వారు, పత్రికలవారు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తారు. కార్మిక వర్గానికి ప్రాతినిధ్య వహించే కొన్ని రాజకీయ పార్టీలు, కొన్ని పత్రికలు ఈ విషయం గురించి కొంత ప్రయత్నం చేసినప్పటికీ ప్రజలకు సవివరంగా వివరించడంలో విజయవంతం కాలేదని చెప్పవచ్చు. అంటే కమ్యూనిస్టులు కార్మిక వర్గం ప్రజలు ఎలా వర్గ దోపిడికి గురవుతున్నారో ప్రజలకు కార్మికులకు తెలిపి వారికి వర్గ చైతన్యం కలిగించడంలో పూర్తి విజయం సాధించలేక పోయారని చెప్పవచ్చు.

## పీపీఎఫ్‌లో పెట్టుబడి పెడుతున్నారా?.. ఈ చిన్న ట్రిక్‌తో అధిక వడ్డీ

అత్యంత ప్రజాదరణ పొందిన చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (%ూాఖీ%) ఒకటి. పెట్టుబడిదారులకు ప్రభుత్వ హామీతో పాటు మంచి రాబడి అందిస్తున్న పథకం ఇది. అయితే పీపీఎఫ్‌లో మీరు ఎంత పెట్టుబడి పెడుతున్నారనే దానికన్నా ఏ రోజున పెడుతున్నారనేది ముఖ్యం. ఈ విషయం చాలా తక్కువమందికి తెలుసు. కానీ ఈ చిన్న ట్రిక్ తెలిస్తే ఎటువంటి అదనపు పెట్టుబడీ లేకుండా అధిక వడ్డీ పొందొచ్చు. ఎలాగంటే?



పీపీఎఫ్ ఖాతాలో ప్రతినెలా ఐదో తేదీ లోపు డిపాజిట్ చేయడం వల్ల అదనంగా నెల వడ్డీ లభిస్తుంది. పీపీఎఫ్‌లో ప్రతినెలా 5వ తేదీ నుంచి నెలాఖరు వరకు ఉన్న కనిష్ఠ బ్యాలెన్స్ పైనే వడ్డీ లెక్కిస్తారు. అంటే మీరు 5వ తేదీకి ముందు డిపాజిట్ చేస్తే ఆ నెల మొత్తం వడ్డీ లభిస్తుంది. ఒకవేళ 5వ తేదీ తర్వాత డిపాజిట్ చేసినట్లయితే ఆ నెలకు వడ్డీ రాదు. మీరు జులై 6న రూ.1.5 లక్షలు డిపాజిట్ చేస్తే ఆగస్టు నుంచి వడ్డీ లెక్కిస్తారు. అదే జులై 4న చేస్తే ఆ నెల వడ్డీ కూడా వస్తుంది. నెలనెలా డిపాజిట్ చేసే వారిపై ఈ ప్రభావం తక్కువే అయినా.. ఏక మొత్తంలో డిపాజిట్ చేసేవారు ఒక నెల వడ్డీ కోల్పోవాల్సి వస్తుంది.

మీ పీపీఎఫ్ ఖాతాలో రూ.1.5 లక్షల మొత్తాన్ని డిపాజిట్ చేయాలనుకుంటే ఏ నెల అయినా ఐదో తేదీలోపు వెయ్యడం ఉత్తమం. దీనివల్ల ఆ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన అన్ని నెలలకూ వడ్డీ పొందొచ్చు. పూర్తి ఆర్థిక సంవత్సరానికి ఏక మొత్తంలో డిపాజిట్ చేయాలనుకుంటే ఏప్రిల్ 5లోపు చేయడం ఉత్తమం. నెలవారీ డిపాజిట్ చేయాలనుకునేవారు ప్రతి నెలా ఐదో తేదీలోపు మీ బ్యాంకు ఖాతా నుంచి ఆటో డెబిట్ అయ్యే విధంగా చూసుకోండి. ఈ చిన్న టైమింగ్ మార్పుతో ఎక్కువ వడ్డీ పొందొచ్చు. 15 ఏళ్ల కాలపరిమితి కలిగిన ఈ స్కీమ్‌లో ప్రస్తుతం 7.1 శాతం వడ్డీ లభిస్తోంది. ఏటా గరిష్ఠ మొత్తం పెట్టుబడి పెడుతూ వెళ్తే అధిక వడ్డీ లభించడంతోపాటు.. 15 ఏళ్ల తర్వాత కూడా 5 ఏళ్ల చొప్పున పొడిగిస్తూ వెళితే పెద్ద మొత్తం సొమ్ము చేతికందుతుంది. (: పీపీఎఫ్ ఖాతాను పొడిగిస్తే మేలేనా? 5 ఏళు వదిలేస్తే ఎంత వడ్డీ వస్తుంది?)


## ఉచితంగా క్రెడిట్ స్కోరు చెక్ చేస్తున్నారా? అయితే, ఇది చూడండి..

ఏ రుణం కావాలన్నా తరచూ వినిపించే మాట క్రెడిట్ స్కోర్. క్రెడిట్ కార్డు, గృహ/వ్యక్తిగత రుణమిచ్చే సంస్థలు మన క్రెడిట్ స్కోరునే ప్రామాణికంగా చూస్తాయి. అయితే క్రెడిట్ స్కోరును కొన్ని సంస్థలు ఉచితంగా అందిస్తుంటాయి. మరి అలా తెలుసుకోవడం మంచిదేనా? రిస్క్ ఏమైనా ఉంటుందా?ఒక వ్యక్తి తాలుకా గత లావాదేవీలు, చెల్లింపులు తదితర వివరాల ఆధారంగా క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరోలు నివేదికలను జారీ చేస్తుంటాయి. వాటిని ఆధారంగా చేసుకుని మీ క్రెడిట్ స్కోర్ నిర్ధరిస్తారు. ఆర్థిక సేవలను అందించే కొన్ని సంస్థలు ఉచితంగా తమ వినియోగదారులకు క్రెడిట్ నివేదికలను అందిస్తుంటాయి.

## ఆ ఐఫోన్లపై అమెరికాలో నిషేధం: క్లారిటీ ఇచ్చిన యాపిల్

చైనాకు చెందిన బో ( డిస్‌ప్లే వాడుతున్న ఐఫోన్లపై అమెరికా నిషేధం విధించనున్నట్లు జోరుగా ప్రచారం జరిగింది. ఇటీవల అమెరికా ఇంటర్నేషనల్ ట్రేడ్ కమిషన్ ప్రాథమిక రూలింగ్‌తో ఈ ప్రచారానికి మరింత బలం పుంజుకొంది. దీంతో చివరికి ఐఫోన్ తయారీదారు యాపిల్ స్వయంగా ఈ అంశంపై క్లారిటీ ఇవ్వాల్సి వచ్చింది.

చైనాకు చెందిన డిస్‌ప్లే తయారీ సంస్థ బో ( 2021 నుంచి ఐఫోన్‌కు ఓఎల్ఈడీ ప్యానెల్స్‌ను సరఫరా చేస్తోంది. ఈ సంస్థ డిస్‌ప్లే తయారీలో తమ వాణిజ్య రహస్యాలను వినియోగిస్తోందని దక్షిణ కొరియా దిగ్గజం శామ్‌సంగ్ ఆరోపించింది. ఈ విషయాన్ని అమెరికా ఇంటర్నేషనల్ ట్రేడ్ కమిషన్ (ఐటీసీ) ముందు ఉంచింది. ఈసందర్భంగా ఐటీసీ, శామ్‌సంగ్ వాదనకు మద్దతు ఇచ్చింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న టెక్నాలజీని వాడకుండా బో సంస్థపై ఆదేశాలు జారీ చేసింది. శామ్‌సంగ్ రహస్య టెక్నాలజీని అక్రమంగా వినియోగించి తయారుచేసిన ఓఎల్ఈడీ స్క్రీన్‌లను బో, దాని అనుబంధ సంస్థలు వాణిజ్య నిబంధనలకు విరుద్ధంగా అమెరికాలో విక్రయించాలని చూశాయని పేర్కొంది. ఈనేపథ్యంలో ఈ ప్యానెల్స్‌ను అమెరికాకు షిప్పింగ్ చేయకుండా నిషేధం విధించింది. దీంతోపాటు.. ఇప్పటికే ఉండిపోయిన స్టాక్‌ను కూడా విక్రయించకూడదని తేల్చిచెప్పింది.



**యాపిల్‌కు ఎల్‌జీ, శామ్‌సంగ్‌తో పాటు బో కూడా ప్యానెల్స్‌ను సరఫరా చేస్తోంది. వీటిని ఐఫోన్ 15, 16లో వాడుతున్నారు.**

యాపిల్‌కు ఎల్‌జీ, శామ్‌సంగ్‌తో పాటు బో కూడా ప్యానెల్స్‌ను సరఫరా చేస్తోంది. వీటిని ఐఫోన్ 15, 16లో వాడుతున్నారు. 17లో కూడా వినియోగించే అవకాశం ఉంది. దీంతో వీటిని వాడిన ఫోన్లపై నిషేధం ఉంటుందనే ప్రచారం జరిగింది. దీనిపై యాపిల్ స్పందించింది. "ఈ కేసులో యాపిల్ భాగం కాదు. మా ఉత్పత్తులపై ఈ తీర్పు ప్రభావం ఏమీ ఉండదు" అని 9టూ5మ్యాక్‌కు యాపిల్ కంపెనీ వెల్లడించింది.

ఇప్పటివరకు ఐటీసీ ఈ కేసులో ఇచ్చింది ప్రాథమిక తీర్పు మాత్రమే. దీనికి సంబంధించి పూర్తి జడ్జిమెంట్ ఈ ఏడాది చివర్లో ఉండొచ్చు. ఇది వెలువడిన తర్వాత అమెరికా అధ్యక్షుడు 60 రోజుల్లోపు ఆ తీర్పును ఆమోదించవచ్చు.. లేదా తిరస్కరించొచ్చు. బో నుంచి ఎల్‌టీఓపీ ఓఎల్ఈడీ ప్యానెల్స్‌ను చైనా వెర్షన్ ఐఫోన్ కోసం సరఫరా చేయాలని యాపిల్ కోరింది. వాస్తవానికి ఇవి ప్రపంచవ్యాప్తంగా యాపిల్ విక్రయించే ఐఫోన్ల డిస్‌ప్లే నాణ్యతతో సరితూగకపోవడం గమనార్హం.

# విరాట్ మనసు మార్చుకుంటాడా? మళ్లీ ఎర్ర బంతితో ఆడతాడా?

భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ () కొన్ని రోజుల క్రితం టెస్టులకు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ పర్యటనలో అత్యంత కీలకమవుతాడని భావించిన తరుణంలో కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించడంతో ఫ్యాన్స్, క్రికెట్ ప్రేమికులు తీవ్ర నిరాశకు గురయ్యారు. 36 ఏళ్ల వయసులోనూ ఫిట్‌గా ఉన్న కోహ్లీ ఎందుకు రిటైర్ అయ్యాడంటే ఇప్పటికీ సరైన సమాధానం దొరకట్లేదు. ఇదిలా ఉండగా.. కోహ్లీ తిరిగి వస్తే బాగుండు అనే మాటలు ఇప్పుడు వినిపిస్తున్నాయి. మరి కోహ్లీ వస్తాడా? తిరిగి టెస్టు క్రికెట్‌కు తనదైన పూర్వపు ఆకర్షణ తీసుకొస్తాడా?



ఇంగ్లాండ్‌లో యువ భారత్ ఘోరంగా ఓడితే కెప్టెన్, సెలక్టర్లు అడిగితే అభిమానుల మద్దతుతో కోహ్లీ పునరాగమనం చేస్తాడని అనుకుంటున్నానని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైకెల్ క్లార్క్ అప్పట్లో పేర్కొన్నాడు. ఇప్పుడు టీమ్ ఇండియా (%ఱఎఎ ×అఎఱఖ%) పరిస్థితి చూస్తుంటే.. అలాంటి పరిస్థితి వచ్చేలా లేదు. ఎందుకంటే మన కుర్రాళ్లు బాగానే ఆడుతున్నారు. అయితే ఎక్కడో సీనియర్ల మార్గదర్శకత్వం అవసరం అని అనిపిస్తోంది. కీలక సమయంలో సీనియర్లు చెప్పే మాటలు కుర్రాళ్లకు ఊతమిస్తాయి. ఇప్పటి 'టీమ్ ఇండియాలో ఆ పరిస్థితి తిరిగి రావాలంటే కోహ్లీ తిరిగి రావాలి' అనే వాదన మొన్నటి లార్డ్స్ టెస్ట్ ఓటమి తర్వాత మొదలైంది.

ఇటు ఆట, అటు మాటలో కోహ్లీ ఫ్లేవర్ టీమ్ ఇండియాకు కలిసి వచ్చే అంశమే. శుభ్‌మన్ గిల్ (%ూష్ట్రబఎఖఱ +ఱశ్రీశ్రీ%) అండ్ కో. లార్డ్స్ టెస్ట్‌లో కాస్త చూపించినా ఆ వాడి సరిపోదు అని ఆఖరి రోజు ఇంగ్లాండ్ స్లెడ్జింగ్ చూస్తే అనిపించింది. ఇక ఆఖరి రోజు ఒత్తిడిని ఎదుర్కొని నిలబడటంలో మన బ్యాటర్లు చిత్తయ్యారు. కోహ్లీ లాంటి సీనియర్ ఉంటే ఆ రోజు ఫలితం మరోలా ఉండేదనే చర్చలూ నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో 'రిటైర్మెంట్‌పై వెనక్కి తగ్గడంలో తప్పు లేదు. ఈ సిరీస్‌లో కాకపోయినా తదుపరి సిరీస్‌లోనైనా కోహ్లీ తిరిగి రావాలి. అతని పునరాగమనం టీమ్‌ఇండియాకు పెద్ద బూస్ట్‌ను ఇస్తుంది' అని మాజీ క్రికెటర్ మదన్ లాల్ లాంటి సీనియర్ మాజీలు అంటున్నారు. ఇక కోహ్లీ, రోహిత్ లేని లోటు ఇంగ్లాండ్ టూర్‌లో కనిపిస్తోందని, కానీ అది వారి వ్యక్తిగత నిర్ణయమని బీసీసీఐ అధ్యక్షుడు రాజీవ్ శుక్లా కూడా అన్నారు.

ఇదే సమయంలో టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్ ప్రస్తావన కూడా వస్తోంది. 38 ఏళ్ల వయసులో జకోవిచ్ తన ఆటను కొనసాగిస్తూ గట్టి పోటీ ఇస్తుంటే.. 36 ఏళ్ల కోహ్లీ ఫిట్‌గా ఉన్నా టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించడం ఏంటని ఓ డిస్కషన్ మొదలైంది. తన కంటే రెండేళ్ల పెద్దవాడైన జకోవిచ్ కోర్టులో ఆడుతుంటే కోహ్లీ గ్యాలరీ కూర్చొని చూడటం అతని ఫ్యాన్స్‌కి కూడా రుచించలేదు. వాళ్ల ధర్మాగ్రహం మీమ్స్ రూపంలో సోషల్ మీడియాలో వెల్లువలా కనిపించింది. కోహ్లీ మాటల్లోనే చెప్పాలంటే.. క్రికెట్ కంటే టెన్నిస్‌లో ఒత్తిడి ఎక్కువ. మరి అంత ఒత్తిడి ఉన్న చోట జకోవిచ్ ఆడగా.. కోహ్లీ ఎందుకు ఆడకూడదు అనే వాదనలూ వినిపించాయి.

ఇలా ఏ కోణంలో చూసినా టీమ్ ఇండియాలోకి కోహ్లీ రావాల్సిన అవసరం, అనుకూల పరిస్థితులు బాగానే కనిపిస్తున్నాయి. ఎప్పుడో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ధోనీ తన ఫ్రాంచైజీ చెన్నై సూపర్ కింగ్స్ కోసం 43 ఏళ్ల వయసులోనూ ఆడుతున్నాడు. మరి 36 ఏళ్ల కోహ్లీ టీమ్ ఇండియా కోసం టెస్టుల్లో అలా ముందుకొస్తే బాగుంటుంది. అయితే ఇక్కడ జరగాల్సిందల్లా కోహ్లీ తన మనసు మార్చుకోవడమే. ఆ పని చేస్తాడా? ప్రిన్స్ (గిల్)తో కలసి కింగ్‌లా జట్టుతో ముందుకు కదులుతాడా?

ఫైనల్‌గా ఓ మాట.. ఒలింపిక్స్ కోసం అవసరమైతే టీ20 రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకుంటా అన్న కోహ్లీ.. దేశం కోసం టెస్టుల్లోకి వస్తానంటే కాదనేదెవరు? ఆనందించనిది ఎవరు?

# అభిమన్యు ఈశ్వరన్‌కు అవకాశమివ్వాలి: టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్

ఇంగ్లాండ్, భారత జట్టు ( మధ్య నాలుగో టెస్ట్ మ్యాచ్ జులై 23 నుంచి మాంచెస్టర్ వేదికగా జరగనుంది. ఈ సిరీస్‌లో భాగంగా ఇప్పటివరకు మూడు టెస్ట్ మ్యాచ్‌లు జరగ్గా లీడ్స్, లార్డ్స్ టెస్ట్‌లో ఇంగ్లాండ్ విజయం సాధించింది. బర్మింగ్‌హామ్ టెస్ట్‌లో టీమ్‌ఇండియా గెలిచింది. ప్రస్తుతం ఇంగ్లాండ్ 2-1తో ముందంజలో ఉంది. దీంతో మాంచెస్టర్‌లో జరగనున్న మ్యాచ్‌లో టీమ్‌ఇండియా కచ్చితంగా గెలవాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో భారత జట్టు కూర్పుపై క్రికెట్ విశ్లేషకులు, అభిమానుల నుంచి పలు విమర్శలు వస్తున్నాయి. అభిమన్యు ఈశ్వరన్‌కు ఇప్పటికైనా తుది జట్టులో అవకాశం ఇవ్వాలని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్, టీమ్‌ఇండియా ఉమెన్స్ మాజీ కోచ్ వూర్కేరి వెంకట్ రామన్ అంటున్నారు.



'అభిమన్యు ఈశ్వరన్‌కు భారత తుదిజట్టులో కచ్చితంగా స్థానం కల్పించాలి. అతడికి వరుసగా కొన్ని అవకాశాలు ఇవ్వాలి. ఈ దిశగా కోచ్ గౌతం గంభీర్ సెలెక్టర్లు ఆలోచించాలి. తుది జట్టులో స్థానం ఇవ్వనప్పుడు అతన్ని స్క్వాడ్‌లో కొనసాగించడంలో అర్థం లేదు. అతడు ఇండియా- ఎ తరఫున చాలా క్రికెట్ మ్యాచ్‌లు ఆడాడు. విచిత్రం ఏంటంటే.. అతన్ని ఇండియా- ఎ జట్టుకు కెప్టెన్‌గా కూడా నియమిస్తున్నారు. కానీ టీమ్‌ఇండియాలో మాత్రం స్థానం ఇవ్వడం లేదు' అని రామన్ వాపోయాడు.



# ఒకప్పుడు బాహుబలి.. ఇప్పుడు జట్టంతా ఖాళీ

ఒకప్పుడు క్రికెట్ బాహుబలి వెస్టిండీస్! పదునైన పేస్‌కు, లోతైన బ్యాటింగ్ లైనప్‌కు పెట్టింది పేరు! కానీ ఇప్పుడు ఓ పసికూనకేం తక్కువ కాదు అన్నట్లు తయారైంది. తాజాగా కింగ్‌స్టన్‌లో జరిగిన మూడో టెస్ట్‌లో ఆస్ట్రేలియా చేతిలో 27 పరుగులకే కుప్పకూలి, చెత్త రికార్డును తన పేరిట లిఖించుకుంది. స్టార్ ఆటగాళ్లు జాతీయజట్టుకు ఒకరి తర్వాత మరొకరు దూరమవుతున్నారు. అప్పుడు పూరన్.. ఇప్పుడు రస్సెల్ !

వెస్టిండీస్ విధ్వంసక ఆటగాడు నికోలస్ పూరన్ గత నెలలో అంతర్జాతీయ క్రికెట్‌కు తన రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం అతడికి కేవలం 29 సంవత్సరాలే. ఈ నిర్ణయంతో అతడు అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాడు. వెస్టిండీస్ క్రికెట్ అభిమానులు ఈ షాక్ నుంచి తేరుకోకముందే.. తాజాగా ఆండ్రీ రస్సెల్ సైతం అంతర్జాతీయ క్రికెట్‌కు తన రిటైర్మెంట్ ప్రకటించాడు.

హోం గ్రౌండ్‌లోనే..

రస్సెల్ తన చివరి మ్యాచ్‌ను జమైకాలోని సబీనా పార్క్‌లో ఆడనున్నాడు. ఇది అతడికి హోం గ్రౌండ్ కావడం విశేషం. ఆస్ట్రేలియాతో జులై 22న జరగనున్న రెండో టీ20 మ్యాచ్ రస్సెల్‌కు కెరీర్‌లో ఆఖరి అంతర్జాతీయ మ్యాచ్ కానుంది. ఇప్పటివరకు వెస్టిండీస్ తరఫున 84 టీ20లు ఆడిన అతడు 163.08 స్ట్రైక్ రేట్‌తో 1,078 పరుగులు చేశాడు. ఇందులో మూడు అర్ధశతకాలున్నాయి. అతడికి ఈ ఫార్మెట్లో వ్యక్తిగత అత్యధిక స్కోరు 71. అలాగే అతడు బౌలింగ్‌లో 61 వికెట్లు తీసుకున్నాడు. 3/19 అతడి వ్యక్తిగత అత్యుత్తమ గణాంకాలు.

వన్డేల్లో ఇలా...

రస్సెల్ ఇప్పటివరకు 56 వన్డేల్లో వెస్టిండీస్‌కు ప్రాతినిథ్యం వహించాడు. 130 స్ట్రైక్ రేట్‌తో 1,034 పరుగులు చేశాడు. ఇందులో 4 అర్ధ శతకాలున్నాయి. ఈ ఫార్మాట్లో అతడి అత్యధిక స్కోర్ 92లి. ఈ ఫార్మాట్లో అతడు 70 వికెట్లు తీసుకున్నాడు. 4/35 అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు. సుదీర్ఘ ఫార్మాట్లో మాత్రం అతడు కేవలం ఒకేఒక్క టెస్ట్ మ్యాచ్ ఆడాడు.

2026లో టీ20 వరల్డ్ కప్ ఉన్న నేపథ్యంలో నికోలస్ పూరన్, ఆండ్రీ రస్సెల్ లేకపోవడం వెస్టిండీస్ జట్టుకు నిజంగా పెద్దలోటే. ఇప్పటికే టెస్టులు, వన్డేల్లో పేలవ ప్రదర్శన చేస్తున్న ఆ టీమ్.. ఇప్పుడిక టీ20ల్లోనూ బలహీనంగా కనిపిస్తోంది!




# సింధు నిష్క్రమణ

టోక్యో: భారత స్టార్ షట్లర్ పి.వి.సింధు వైఫల్యం కొనసాగుతోంది. జపాన్ ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 750 టోర్నీలోనూ సింధు తొలి రౌండ్లోనే నిష్క్రమించింది. బుధవారం మహిళల సింగిల్స్ పోరులో సింధు 15-21, 14-21తో సిమ్ యు జిన్ (కొరియా) చేతిలో పరాజయం చవిచూసింది. ఈ ఏడాది సింధు తొలి రౌండ్లోనే ఓడిన అయిదో టోర్నీ ఇది. మరోవైపు లక్ష్యసేన్, అనుపమ ఉపాధ్యాయ.. డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్- చిరాగ్ శెట్టి ప్రిక్వార్టర్‌ఫైనల్లో అడుగుపెట్టారు. పురుషుల డబుల్స్ తొలి రౌండ్లో సాత్విక్- చిరాగ్ జోడీ 21-18, 21-10తో కాంగ్ మిన్ హ్యూక్- డాంగ్ జు (కొరియా) జంటను చిత్తుచేసింది. మంచి ఫామ్‌లో ఉన్న భారత జంట 42 నిమిషాల్లో ప్రత్యర్థి టీమ్‌ను మట్టికరిపించింది. మొదట్లో రెండు జోడీలు నువ్వానేనా అన్నట్లు తలపడ్డాయి. షటిల్‌పై నియంత్రణకు కొద్దిగా సమయం తీసుకున్న సాత్విక్- చిరాగ్ అనంతరం చెలరేగారు. లయను దొరకబుచ్చుకుని వరుస పాయింట్లతో హోరెత్తించారు. పురుషుల సింగిల్స్ తొలి రౌండ్లో లక్ష్యసేన్ 21-11, 21-18తో వాంగ్ జెంగ్ షింగ్ (చైనా)పై విజయం సాధించాడు. మహిళల సింగిల్స్‌లో అనుపమ 21-15, 18-21, 21-18తో రష్మికశ్రీపై గెలుపొందింది. ఉన్నతి హుడా 8-21, 12-21తో పోర్న్‌పావీ (థాయ్‌లాండ్) చేతిలో ఓడింది. పురుషుల డబుల్స్‌లో హరిహరన్- రుబన్ కుమార్ 15-21, 9-21తో కిమ్ వాన్- సియో సూంగ్ (కొరియా) చేతిలో.. మహిళల డబుల్స్‌లో కవిప్రియ సెల్వం- సిమ్రన్ సింఘి 6-21, 5-21తో ల్యూ లోక్- సాంగ్ యాన్ (హాంకాంగ్) చేతిలో పరాజయం చవిచూశారు.

# అది వెస్టిండీస్ క్రికెట్ బోర్డు వైఫల్యమే: బ్రియాన్ లారా

వెస్టిండీస్ మాజీ క్రికెటర్ బ్రియాన్ లారా ( తమ దేశ క్రికెట్ బోర్డుపై అసంతృప్తి వ్యక్తంచేశాడు. నికోలస్ పూరన్ ( వంటి ఆటగాళ్లు చాలా త్వరగా అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నారు. లీగ్ క్రికెట్‌లో పాల్గొని ఎక్కువ డబ్బులు సంపాదించుకోవాలనుకోవడమే దీనికి కారణమని లారా అన్నాడు. ఈ విషయంలో తప్పంతా వెస్టిండీస్ క్రికెట్ బోర్డుదే అన్నాడు. ప్రతిభ గల ఆటగాళ్లను దేశం కోసం ఆడేలా చేయడంలో బోర్డు విఫలమైందని వాపోయాడు. ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, భారత్ క్రికెట్ బోర్డులను చూసైనా నేర్చుకోవాలని చురకలంటించాడు. 'తమ కెరీర్‌లో తమకు నచ్చినట్లు నిర్ణయాలు తీసుకునే ఆటగాళ్లు చాలా మంది ఉన్నారు. వారిలో నికోలస్‌పూరన్ లాంటి మంచి ప్రతిభగల వాళ్లూ ఉన్నారు. పూరన్ కేవలం 29 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు.

# భారత్ శుభారంభం

## రాణించిన దీప్తి

ఇంగ్లాండ్‌పై తొలి వన్డేలో విజయం

సౌతాంప్టన్: ఇంగ్లాండ్ పర్యటనలో భారత అమ్మాయిల జోరు కొనసాగుతోంది. టీ20 సిరీస్‌ను గెలుచుకున్న టీమ్‌ఇండియా.. మూడు వన్డేల సిరీస్‌లోనూ శుభారంభం చేసింది. బుధవారం ఆసక్తికరంగా సాగిన తొలి మ్యాచ్‌లో హర్మన్‌సేన 4 వికెట్ల తేడాతో ఆతిథ్య జట్టును చిత్తు చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ మొదట 6 వికెట్లకు 258 పరుగులు చేసింది. సోఫియా డంక్లీ (83బీ 92 బంతుల్లో 9ఐ4), అలైస్ రిచర్డ్స్ (53) రాణించడంతో ఆ జట్టు స్కోరు 250 దాటింది. క్రాంతి గౌడ్ (2/55), స్నేహ్ రాణా (2/31) ప్రత్యర్థి జట్టును కట్టడి చేశారు. తెలుగమ్మాయి శ్రీచరణి ఒక వికెట్ తీసింది. అనంతరం భారత్ 48.2 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. అయిదో వికెట్‌కు 90 పరుగులు జోడించిన దీప్తి శర్మ (62 నాటౌట్‌బీ 64 బంతుల్లో 3ఐ4, 1ఐ6), జెమీమా రోడ్రిగ్స్ (48) జట్టును విజయపథంలో నడిపించారు. జెమీమా ఔటైనా దీప్తి ఆఖరి వరకు నిలిచి జట్టును గెలిపించింది. ప్రతీక రావల్ (36), స్మృతి (28) రాణించారు.



## ప్రభుత్వ భూమి అయినా

# పర్వాలేదు రిజిస్ట్రేషన్ చేసేస్తాం..

ప్రభుత్వ భూములు అంటే.. అవి ప్రజల భూములు.. ప్రజా ప్రయోజనాలకోసం ఉపయోగించాల్సిన భూములు.. యువతకు ఉపాధి కల్పించే చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పడానికి ఉపయోగించాల్సిన భూములు.. ఓట్లేసి గెలిపించుకున్న ప్రభుత్వాలు ఆ భూములను కాపాడాల్సిన గురుతర బాధ్యత ఉంది.. కానీ కంచే చేనుమేసిన చందంగా కాపాడాల్సిన వారే కాజేస్తున్నారు.. ప్రభుత్వ భూములను అడ్డగోలుగా మింగేస్తున్నారు.. రాష్ట్రంలో విలువైన ప్రభుత్వ భూములు అక్రమార్కుల చేతుల్లోకి వెళ్తున్నాయి. నకిలీ పత్రాలు సృష్టించి, చట్టవిరుద్ధంగా రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్న ముఠాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ, అసైన్డ్?, సీలింగ్?, వక్ఫ్?భూములను ఆక్రమించి, వాటిని గజాల్లోకి మార్చి, ఇంటి నంబర్లు కేటాయించి మరీ అమ్మేస్తున్నారు. కాగా ఈ అక్రమాలకు రాష్ట్రంలోని సబ్ -రిజిస్ట్రార్ కార్యాలయాలే వేదికగా మారుతున్నాయి. మా పరిశోధనలో వెలుగుచూసిన భయంకర వాస్తవాలు..

హైదరాబాద్, జులై 17 ( భారత శక్తి ) :
ప్రస్తుతం జరుగుతున్న వాస్తవ అక్రమాలు చూస్తే మతిపోక మానదు.. నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సబ్?రిజిస్ట్రార్?లే స్వయంగా దగ్గరుండి మరీ రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారు.. ఇక మున్సిపల్, రెవెన్యూ అధికారులు తమ వంతుగా సహకారం అందిస్తున్నారు.. వ్యవస్థలోని లొసుగులను తమకు అనుకూలంగా చేసుకుని రోజురోజుకూ పెచ్చుమీరుతున్న ఈ దందాలో డాక్యుమెంట్? రైటర్లు, అధికారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, రాజకీయ నాయకులు ప్రధానపాత్ర పోషిస్తున్నారు..






ప్రభుత్వ భూములకు పక్కన ఉన్న ప్రైవేటు భూములనుకొనడం, ఆ తర్వాత సర్కారు జాగాలను ఆక్రమించి, వెంచర్లు చేసి విక్రయిస్తున్న ఘటనలు సైతం ఇటీవలి కాలంలో ఎక్కువయ్యాయి. ఇలా వేసిన వెంచర్లలో ప్లాట్లు కొన్న అమాయక ప్రజలు నిండా మునుగుతున్నారు.

మరీ దారుణం ఏమిటంటే రాష్ట్రవ్యాప్తంగా నిషేధిత జాబితా అంటే ప్రొహిబిటెడ్ లిస్ట్ లో ఉన్న భూముల్లో కూడా యథేచ్ఛగా రిజిస్ట్రేషన్లు జరిగిపోతున్నాయి.. రాష్ట్రంలో ప్రభుత్వ భూములు, వక్ఫ్ భూములు, ఫారెస్ట్?, ఎండోమెంట్ భూములు, పోరంబోకు భూములను రెవెన్యూశాఖ 'నిషేధిత జాబితా'లో ఉంచుతుంది. అంటే, ఈ భూములను అమ్మడానికి లేదా కొనడానికి వీల్లేదు. కానీ..సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ నిషేధ జాబితాలకు సంబంధించిన వివరాలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడం అక్రమార్కులకు వరంగా మారింది. దీంతోపాటు మె-న్నటి వరకు ధరణి, ఇప్పుడు భూ భారతి వంటి వ్యవస్థల్లో ఉన్న లోపాలు కూడా వీరికి కలిసివస్తున్నాయి. దీనివల్ల నిషేధిత జాబితాలో ఉన్న భూములను సైతం చట్టవిరుద్ధంగా రిజిస్ట్రేషన్? చేయిస్తున్నారు. సాధారణంగా వ్యవసాయ భూములు నిషేధిత జాబితాలో ఉంటే.. ఆ సర్వే నెంబర్లలో భూ భారతిలో స్లాట్ బుక్? చేసేందుకు అవకాశం ఉండదు. అంటే, ఆ భూములను అమ్మాలన్నా, కొనాలన్నా రిజిస్ట్రేషన్లు జరగవు. ఆ సర్వే నెంబర్? బ్లాక్?లో ఉండడంతో రిజిస్ట్రేషన్ కు స్లాట్? బుక్? చేసేందుకు ఆప్షన్? కూడా ఉండదు. కానీ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానం పక్కాగా అమలు కావడం లేదు. నిషేధిత జాబితాలో ఉన్న సర్వే నంబర్లలో కూడా కొందరు డాక్యుమెంట్? రైటర్లు, అధికారుల సాయంతో రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వానికి చెందిన కోట్ల రూపాయల విలువైన భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. కొన్నిచోట్ల ప్రభుత్వ సర్వే నెంబర్? పక్కనే ఉన్న సర్వే నెంబర్? ఎంట్రీ చేసి.. ప్రభుత్వ భూమిలోనే ఇంటి నెంబర్? తీసుకుని నిర్మాణాలు చేపట్టి, రిజిస్ట్రేషన్?చేయించుకుంటున్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు లోపాల పుట్టలుగా తయారుకావడమే అక్రమ రిజిస్ట్రేషన్లకు ప్రధాన కారణమని ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ పరిశోధనలో తేలింది.. నిషేధిత జాబితాలోని భూములను ఆటోమేటిక్?గా బ్లాక్ చేసే ఆన్‌లైన్ సిస్టమ్ సక్రమంగా లేకపోవడం, కొన్నిసార్లు కావాలని నిర్లక్ష్యం చేయడం వల్లే ఇలాంటి మోసాలు జరుగుతున్నాయన్నది వెల్లడైంది.. సబ్?రిజిస్ట్రార్? ఆఫీసుల్లో కొందరు అధికారులు, సిబ్బంది కూడా ఈ అక్రమాలకు సహకరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమాలు బయటపడినప్పుడు సబ్? రిజిస్ట్రార్లు, సీనియర్? అసిస్టెంట్లను సస్పెండ్??చేసి చేతులు దులుపుకొంటున్నారు. 2, 3 నెలలకే వారు మళ్లీ డ్యూటీలో చేరి ఎప్పట్లాగే అక్రమాలకు పాల్పడుతున్నారన్నది జీర్ణించుకోలేని వాస్తవం.. నిజానికి అక్రమ రిజిస్ట్రేషన్లను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చట్టం, 1908 కి సవరణలు చేయాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. ప్రస్తుతం ఒకసారి రిజిస్టర్ అయిన ఆస్తిని రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి లేదు. కేవలం కోర్టులు మాత్రమే రద్దు చేయగలవు. కానీ ఇన్?స్పెక్టర్? జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ విభాగానికి ఈ అధికారాన్ని అప్పగిస్తూ ఏపీ, తమిళనాడులాంటి రాష్ట్రాలు ఇప్పటికే సవరణలు చేశాయి. కాగా తెలంగాణ రాష్ట్రంలోనూ సర్వే నెంబర్?ను బ్లాక్? చేయడం తోపాటు వెంటనే రద్దు చేసేలా స్టాంప్స్? అండ్? రిజిస్ట్రేషన్ విభాగానికి అధికారాలు ఇవ్వాలని ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ సూచిస్తోంది..

అటు అక్రమ రిజిస్ట్రేషన్లను అరికట్టడానికి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆధునిక సాంకేతిక వ్యవస్థను అమలు చేయాల్సిన అవసరం కూడా ఉంది.. నిషేధిత జాబితాలో ఉన్న సర్వే నంబర్లు, భూమి స్వభావాన్ని ఆన్‌లైన్‌లో పరిశీలించే సదుపాయం, డిజిటల్ డేటాబేస్‌ను ఏర్పాటు చేయడం మాత్రమే కాకుండా.. ప్రతి ఇంటికి, స్థలానికి కూడా వ్యవసాయ భూముల తరహాలో పట్టా పాస్ బుక్? ఇస్తే ఎంతో బాగుంటుంది.. దీంతోపాటు తప్పుడు పత్రాలు సృష్టించే వారిపై, అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా అడ్డుకట్ట వేయవచ్చు.. కానీ ఆ దిశగా రాష్ట్ర సర్కారు చర్యలు తీసుకోవడం లేదు. నిషేధిత జాబితాలో ఉన్న ప్లాట్లకు, ఇండ్లకు ఎలాంటి చట్టపరమైన హక్కులు లేకపోవడంతో అక్రమార్కుల నుంచి భూములు కొనుగోలు చేసిన అమాయకులు దారుణంగా నష్టపోతున్నారు.

అక్రమార్కులకు అసెస్?మెంట్? నంబర్లే వజ్రాయుధంగా మారుతున్నాయి. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీ లో ఫేక్ అసెస్?మెంట్? నంబర్లు సృష్టించి కోట్ల ప్రాపర్టీని రిజిస్ట్రేషన్ చేసేస్తున్నారనే ఆరోపణలున్నాయి. గతంలో పాత భవనాలు ఉన్నట్లు రికార్డు సృష్టించి.. వాటికి గతంలోనే ఇంటి నంబర్లు ఉన్నట్లు అసెస్?మెంట్? నంబర్ ఇచ్చి దాని ద్వారా లీగల్ గా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్? చేసుకుంటున్నారు. ఆ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ తో మళ్లీ ఇతరులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ అక్రమార్కులు ఎంతకు తెగించారంటే ఏకంగా కోర్టు ఉత్తర్వులను కూడా సృష్టిస్తున్నారు.. అటు న్యాయ వ్యవస్థను, ఇటు రిజిస్ట్రేషన్ విభాగాన్ని తప్పుదోవ పట్టించారు.. ఈ ఘటన శంషాబాద్ లో చోటుచేసుకుంది.. వేలకోట్ల విలువైన దాదాపు వంద ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేయడానికి ప్రయత్నం చేశారు..

ఇలా ఒక్కటి కాదు ఎన్నెన్నో ఉదంతాలు.. ప్రభుత్వ భూముల పరిరక్షణకు నడుం కట్టింది ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ.. మాతో చేతులు కలపండి.. ప్రజల ఆస్థి అయిన ప్రభుత్వ భూములను కాపాడుకుందాం..

## భారీ వర్షాలు.. అప్రమత్తమైన జలమండలి..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: నగరంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జలమండలి అప్రమత్తమైంది. ఈ మేరకు అధికారులను జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అప్రమత్తం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌లు(ఈఆర్టీ), ఎస్పీటీ వాహనాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తరచూ సీవరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్ హోల్స్‌ను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నీరు నిలిచే ప్రాంతాల్లో ఈ బృందాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.

వరద నీటితో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని.. అధికారులు 24 గంటలూ సిబ్బందితో క్షేత్రస్థాయి-ంలో పర్యవేక్షించుకోవాలని అశోక్ రెడ్డి సూచించారు. ముంపునకు గురైన ప్రాంతాల్లో మ్యాన్ హోళ్ల దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, వాటి వద్ద సీవరేజీ సూపర్‌వైజర్లు ఉండేలా చూడాలని ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. జీహెచ్ఎంసీ, హైడ్రా, పోలీస్ శాఖల అధికారులతో కలిసి ఈఆర్టీ, ఎస్పీటీలు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. నగర ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్ మూతలను తెరవకూడదని



జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సూచించారు.

కాగా మియాపూర్, మూసాపేట్, బాలానగర్, సనత్‌నగర్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, నిజాంపేట్, ఎర్రగడ్డ, మాదాపూర్, శేరిలింగంపల్లి, హకీంపేట్, హైటెక్ సిటీ, కొండాపూర్, కంటోన్మెంట్, ఖైరతాబాద్ సహా పలు ప్రాంతాల్లో ఇవాళ(గుర-ువారం) సాయంత్రం నుంచి భారీ వర్షం కురుస్తోంది. దీంతో నగరంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. నగర వాసులు కార్యాలయాల నుంచి ఇంటికి వెళ్లే సమయం కావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు మొత్తం నీరు నిలిచిపోవడంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. దీంతో విపరీతంగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కాగా, తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో మరో రెండ్రోజులపాటు ఇదే విధంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు ప్రజలు

## హైదరాబాద్ మెట్రోలో సాంకేతిక లోపం..

# ఆలస్యంగా నడుస్తున్న రైళ్లు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సాధారణంగా హైదరాబాద్ నగరంలో మెట్రో రైలు సేవలు సాఫీగా కొనసాగుతుంటాయి. కానీ, ఈరోజు మాత్రం నాగోల్- రాయదుర్గం మార్గం మెట్రో రైళ్లో సాంకేతిక లోపం కారణంగా ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. ఈ సమస్య వల్ల మెట్రో రైళ్లు ఆలస్యంగా నడవడంతోపాటు, రాయదుర్గం స్టేషన్‌లో సేవలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. దీనికి తోడు, భారీ వర్షం నేపథ్యంలో ప్రయాణికుల రద్దీ మరింత పెరిగి స్టేషన్‌లో గందరగోళ పరిస్థితి నెలకొంది.

నాగోల్ నుంచి రాయదుర్గం వరకు నడిచే మెట్రో మార్గంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో రైళ్ల షెడ్యూల్‌లో ఆటంకం ఏర్పడింది. సాధారణంగా క్రమం తప్పకుండా నడిచే ఈ రైళ్లు ఇప్పుడు 15 నిమిషాలకు పైగా ఆలస్యమయ్యాయి. రాయదుర్గం స్టేషన్‌లో మెట్రో సేవలు కొంత సమయం పాటు పూర్తిగా స్తంభించాయి. ఈ ఆటంకం వల్ల స్టేషన్‌లో ప్రయాణికులు ఎక్కువ సమయం వేచి ఉండాల్సి వచ్చింది. భారీ వర్షం కారణంగా రోడ్లపై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తడంతో, చాలా మంది మెట్రోనే ఆశ్రయించారు. అయితే, సాంకేతిక లోపం వల్ల వారి ప్రయాణం మరింత కష్టతరమైంది

రద్దీతో అల్లాడిన స్టేషన్‌లు

దీంతో రాయదుర్గం మెట్రో స్టేషన్‌లో పరిస్థితి మరీ ఇబ్బందికరంగా మారింది. టికెటింగ్ కౌంటర్ల వద్ద కిలోమీటర్ మేర ప్రయాణికులు బారులు తీరారు. గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. ఉద్యోగులు, విద్యార్థులు, ఇతర ప్రయాణికులు ఈ ఆలస్యం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షం కారణంగా రోడ్డు రవాణా కూడా నత్తనడకన సాగడంతో, మెట్రోపై ఆధారపడిన వారు ఈ సమస్యతో మరింత ఇబ్బంది పడ్డారు. కొందరు ప్రయాణికులు తమ గమ్య స్థానాలకు చేరుకోవడానికి ఆలస్యం కావడంతో, వారి రోజువారీ షెడ్యూల్‌లో గందరగోళం నెలకొంది.

ప్రయాణికుల నిరాశమాములుగా హైదరాబాద్ మెట్రో వేగవంతమైన, సౌకర్యవంతమైన సేవలకు పేరుగాంచింది. కానీ ఈ సాంకేతిక లోపం వల్ల ప్రయాణికులు నిరాశకు గురయ్యారు. ప్రతిరోజూ మెట్రోలో ప్రయాణిస్తాం, ఇలాంటి సమస్యలు చాలా అరుదు. కానీ ఈ రోజు వర్షం, రైలు ఆలస్యం రెండూ కలిసి మమ్మల్ని ఇబ్బంది పెట్టాయని ఓ ప్రయాణికుడు తన ఆవేదన వ్యక్తం చేశాడు. మరికొందరు సాంకేతిక సమస్యలను త్వరగా పరిష్కరించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఆటంకాలు జరగకుండా చూడాలని మెట్రో అధికారులను కోరారు.



# కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోంది: సీఎం


మొదటి పేజీ తరువాయి

దిల్లీ: కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి (%=వఝుత్ష్ర =వసఎవ%) ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని.. వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. దిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో రేవంత్ మాట్లాడారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చితీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు.

కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు'నదుల అను-సంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధానించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా?అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి?హైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తినివేదిక ఉంది. మద్యంలో కాక్‌టెయిల్ విన్నాం.. డ్రగ్స్‌లో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటున్నాం. అవసరమైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల రిపోర్టును బయటపెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికీ సిద్ధమే. నేను చర్చిస్తానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో మాత్రమే.. కేటీఆర్‌తో కాదు. కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటేహైకోర్టు పర్యవేక్షణలో ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ జరుగుతోంది. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారు. ప్రభాకర్‌రావును రప్పించడంలో కేంద్రం ఏడాదిన్నర ఆలస్యం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించండి. రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులను ఈడీ తీసుకుంది. ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ దిల్లీకి వెళ్లవచ్చు. రాష్ట్రం కోసం ఆయన పనిచేస్తానంటే ఎవరూ అడ్డుకోరు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది నేను కాదు. ఛాలెంజ్ చేయడం.. కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే. శాఖాపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తికావు.

ఆ రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేశాక కిషన్‌రెడ్డి మాట్లాడాలి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మాకు వ్యూహం ఉంది. 50 శాతం రిజర్వేషన్లు వద్దని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో కేసీఆర్ మార్పులు చేశారు. 2014కు ముందు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. దీనిపై అవగాహన లేకుండా చాలా మంది మాట్లాడుతున్నారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచే ఉన్నాయి. భాజపా పాలిత రాష్ట్రాలోనూ వారికి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసిన తర్వాతే కిషన్‌రెడ్డి మాట్లాడాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# నాపై డ్రగ్స్ కేసు నమోదైందా..? దమ్ముంటే ఆధారాలు బయటపెట్టు.. సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్




మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ : చిట్‌చాట్ పేరుతో రేవంత్ రెడ్డి ఢిల్లీలో చేసిన అడ్డగోలు వ్యాఖ్యలు, ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి మీడియా చిట్‌చాట్ పేరుతో నాపైన, ఇతరులపైన విషయం చిమ్మడం ఇదే మొదటిసారి కాదు. కేవలం ముఖ్యమంత్రి కార్యాలయానికి గౌరవం ఇచ్చి ఇప్పటివరకు సంయమనం పాటించాను అని కేటీఆర్ తెలిపారు.డ్రగ్స్ కేసులో నాపై విచారణ జరుగుతుందని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకి ఆధారం ఏమిటో చెప్పాలి. నాపైన ఏమైనా కేసు నమోదైందా? కనీసం అణువంత రుజువైనా ఉన్నదా? ముఖ్యమంత్రికి దమ్ముంటే దొంగ చాటుగా చేసిన వ్యాఖ్యలపై ఆధారాలు బయటపెట్టాలని సవాల్ విసురుతున్నాను. లేకుంటే తాను చేసింది చౌకబారు, చిల్లర వ్యాఖ్యలు అని ఒప్పుకోవాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో నాతో ముఖాముఖి చర్చకు వచ్చే దమ్ములేక ఢిల్లీ వరకు ప్రయాణం చేసి మరీ రేవంత్ రెడ్డి నాపై బురద జల్లుతున్నాడు. కేవలం చట్టం పరిధి నుంచి న్యాయస్థానాల పరిధి నుంచి తప్పించుకోవడానికే ముఖ్యమంత్రి చిట్‌చాట్‌ల పేరుతో దొంగచాటు మాటలు మాట్లాడుతున్నాడు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications,
Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana .Published at Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy